ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
12-7-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 161 పేజీలు: 16 వెల: 6.50

కొత్తపార్టీ పెట్టిన లాలూ కుమారుడు తేజ్ ప్రతాప్ 5లో

రూ.40వేలకు పెరిగిన వీసా ఫీజులు



ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలపై అధికారులతో సమావేశమైన కమిటీ చైర్మన్ కూన రవికుమార్

## ప్రభుత్వ రంగసంస్థల నిర్వహణపై పరిశీలన

### విశాఖ జిల్లాలో పర్యటించిన లెజిస్లేచర్ కమిటీ
### ప్రత్యేక జ్యుడీషియల్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు

**విశాఖపట్నం, జూలై 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణ, వాటి కార్యకలాపాలు, పనితీరు, అకౌంట్ల ఆడిటింగ్ పై పరిశీలనకు ఉభయ సభల సభ్యులతో ఏర్పాటైన లెజిస్లేచర్ కమిటీ జిల్లా పర్యటనను శుక్రవారం ప్రారంభించింది. ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఈ కమిటీ శుక్రవారం ఉదయం జిల్లాకు చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యింది. చైర్మన్ కూన రవికుమార్‌తో పాటు >>2

# మానవ వనరులే అభివృద్ధికి మెట్లు

### నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా.. నేడు జనాభా నిర్వహణ అవసరమంటున్నా
### దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
### ప్రపంచజనాభా దినోత్సవ సదస్సులో సిఎం చంద్రబాబు


నశుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** జనాభా భారం కాదు, ఆస్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుత కాలంలో జనాభా నియంత్రణ కాదు నిర్వహణ అవసరమన్నారు. ప్రపంచ జనాభా 1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 యేళ్ల వయసు ఉన్న వారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు. అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనానుకూడా వెనక్కు నెట్టింది అని ముఖ్యమంత్రి అన్నారు.గతంలో నేను కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా. ఇప్పుడు నేనే జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేదనే చట్టం తెచ్చానని గుర్తుచేశారు. ఇప్పుడు ఇద్దరు పిల్లలకన్నా ఎక్కువ ఉండాలంటున్నామన్నారు.ఎప్పటికప్పుడు ఆలోచన విధానంలో మార్పు వస్తుందన్నారు.పరిస్థితులకు అనుగుణంగా పాలసీలను మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయని >>2

## ఆదాయార్జన శాఖల ద్వారా ఆర్థికవృద్ధికి కృషి

### రూ.180 కోట్ల విలువైన నరేగా పనులు రీఓపెన్ చేయించాం
### సంస్కరణలతో ఫలితాలు వస్తున్నాయి
### శాఖాధికారులుగా కాదు..లీడర్లుగా వ్యవహరించండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** సంస్కరణల అమలు ద్వారా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం అందిస్తూ..అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు...ఆదాయార్జన శాఖల ద్వారా మరింత రెవెన్యూ పెరగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆదాయార్జన శాఖలపై,వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, అటవీ శాఖలపై చంద్రబాబు సమీక్షించారు. ఆయా శాఖల్లో ఆదాయార్జనకు సంబంధించి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సముపార్జన అనేది ఎంత వరకు చేయగలిగామనే అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆదాయార్జన శాఖలు సొంతంగా ఆదాయాలు పెంచుకోవడం పైనా దృష్టి సారించాలి. ఆదాయ సముపార్జనలో ఉన్న లీకేజీలను గుర్తించి, వాటిని నివారిస్తూ రాష్ట్రానికి ఆదాయం పెంచేలా చూడాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయాలను ఎలా ఆర్జించాలనే అంశాలపై దృష్టి సారించాలి. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి ఎలా నిధులు ఉన్నాయో గుర్తించి ఆ మేరకు ప్రతి పైసాను రాష్ట్రానికి తెచ్చుకునేలా కార్యాచరణ అమలు చేయాలి. రాష్ట్ర సొంత ఆదాయాలు పెంచుకుంటూనే.. కేంద్ర నిధులపై దృష్టి పెడితే .. రాష్ట్ర ఖజనా కు నిధుల ఇన్ ఫ్లో పెరుగుతుంది. ఈ దిశగా అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. 2014-19 మధ్య కాలంలో చేపట్టిన రూ. 180 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను గత ప్రభుత్వం నిలిపేసింది. దీని వల్ల ఆ డబ్బులు కేంద్రం నుంచి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఆగిపోయిన ఉపాధి హామీ పనులను తిరిగి రీఓపెన్ చేయించాం. ఏడాది పాటు నిరంతరం ఫాలో అప్ చేయడం వల్ల 3.52 లక్షలకు పైగా పనులను మళ్లీ రీఓపెన్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా ప్రాసెస్ చేయాలి. ఓ నెల రోజుల్లోగా ఈ పనులకు సంబంధించిన రూ.180 కోట్లు వచ్చేలా చేయాలి. ఇక గత ఏడాది లానే ఈసారి కూడా గ్రామాల్లో నరేగా పనులను ప్రాధాన్యతల వారీగా గుర్తించి.. గ్రామసభల్లో ఆమోదం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్, ఇసుక, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల లాంటి శాఖల్లో సంస్కరణలు తెచ్చాం. ఇవి సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతోంది. రాష్ట్రానికి కొంత మేర ఆదాయం పెరిగింది. ప్రజలతో నిత్యం సంబంధం కలిగి ఉండే ఆదాయార్జన శాఖల పనితీరు మెరుగ్గా ఉండాలి. ఆయా శాఖల పనితీరు మీద ప్రజల్లో సంతృప్తి స్థాయి కూడా పెరగాలి. ప్రస్తుతం అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పంపిణీ వంటి వాటిల్లో సంతృప్తి స్థాయి 90శాతం దాటింది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, ఎక్సైజ్, గనులు వంటి శాఖల్లో కూడా >>2



### ద.మ రైల్వే జిఎంగా ఎస్.కె శ్రీవాత్సవ
### పిసిఇగా ఆంజనేయులు రెడ్డి

**గుంతకల్లు రైల్వే, జూలై 11,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సంజయ్ కుమార్ శ్రీవాత్సవ,ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా డి ఆంజనేయులు రెడ్డిలను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీ చేశారు. భారతీయ రైల్వే 1988వ బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రైల్వే ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు చెందిన సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ ప్రస్తుతం అలహాబాద్‌లోని కేంద్ర రైల్వే విద్యుద్దీకరణ సంస్థ(కోర్(జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. అలాగే దక్షిణ మధ్య రైల్వే పిసిఇగా పనిచేసిన బ్రహ్మానందం జూన్ 30న పదవి విరమణ చేశారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుతం సిటిఇగా పనిచేస్తున్న డి. ఆంజనేయులురెడ్డిని నియమిస్తూ రైల్వే బోర్డు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.

## నెల్లూరును స్మార్ట్ సిటీగా మారుస్తాం

### త్వరలో రూ.830 కోట్లతో కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు
### నగరంలోని 13 హైస్కూళ్ల ఆధునీకరణ: మంత్రి పి.నారాయణ

**నెల్లూరు, జులై 11, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులతో సిటీ టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటిక ఇటు


శుక్రవారం నెల్లూరులో అధికారులు, నేతలతో సమీక్ష నిర్వహిస్తున్న మున్సిపల్ మంత్రి నారాయణ

సంక్షేమం ఇటు అభివృద్ధిని సమపాళ్లలో కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నెల్లూరు నగర కార్పొరేషన్లలోనే 830 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. డ్రైన్లలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ నాటికి అన్ని పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు. అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. సిటీలోని 13 హైస్కూల్స్‌ను డిసెంబర్ కల్లా వీఆర్‌సీ తరహాలోనే ఆధునీకరిస్తామని మంత్రి >>2



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

## ల్యాబ్ టెక్నీషియన్లు నలుగురు సస్పెన్షన్

### రంగరాయ వైద్యకళాశాలలో లైంగికవేధింపుల కేసు
### క్రిమినల్ కేసులు నమోదు చేసిన పోలీసులు
### దోషులపై కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,జూలై 11 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల సంఘటనలో నలుగురు ల్యాబ్ టెక్నీషియన్లు ను విధుల నుండి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేసామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్ సంయుక్తంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంగరాయ వైద్య కళాశాలలో పారామెడికల్ విద్యార్థినుల నుండి లైంగిక వేదింపులు అంశంపై అందిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు, అటువంటి సంఘటనలు విద్యాసంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాలలో పునరావృతం కాకుండా చేపట్టిన చర్యలను గురించి వివరించారు. ఈ నెల 9వ తేదీన రంగరాయ వైద్య కళాశాలలో బిఎస్సీ మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ కోర్సు చదువుతున్న 60 మంది విద్యార్థులు కళాశాలలో లాబ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వి.కళ్యాణ చక్రవర్తి తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేదింపులకు పాల్పడుతున్నాడని ఈ మెయిల్ ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసారన్నారు. దీనిపై ఆర్ఎంసి ప్రిన్సిపాల్ వెంటనే స్పందించి ఈ ఫిర్యాదును లైంగిక వేధింపుల నిరోధానికి కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ విచారణకు అప్పగించారని, ఈ కమిటీ 9,10 తేదీలలో బిఎస్సీ ఎంఎల్టీ కోర్స్ చదువుతున్న 60 మంది విద్యార్థులు, నిందిత ఉద్యోగుల లను విచారించి, అందరి వాంగ్మూలాలు, రుజువులను నమోదు చేసిందన్నారు. విచారణ సందర్భంగా 55మంది విద్యార్థినులు, నిందితుడు కళ్యాణ చక్రవర్తితో పాటు, మరో ముగ్గురు లాబ్ టెక్నీషియన్లు ఎస్.గోపాలకృష్ణ, బి.జిమ్మిరాజు, జివిఎస్ ప్రసాదరావులు కూడా తమపై లైంగిక వేధింపులకు, అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారని తెలిపారన్నారు. కమిటీ విచారణలో ఫిర్యాదులోని ఆరోపణలు నిజమని 55మంది విద్యార్థినులు తెలియజేసారని, రుజువుల >>2

## మాతృభాష, రాజ్యభాష రెండూ కీలకమే


శుక్రవారం హైదరాబాద్‌లో రాజ్యభాష స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తున్న ఎపి డిప్యూటీ సిఎం పవన్. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు

### హిందీని నేర్చుకోవడం మరింత బలపడడానికే: ఎపి డిప్యూటీ సిఎం పవన్
### జాతీయ భాషావిభాగానికి 50యేళ్లు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 11, ప్రభాతవార్త :** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలకోసం భాషతో సంబంధం లేకుండా ముందు కెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయేతరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. శుక్రవారం గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించిన రాజ్య భాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి >>2

## రజత్ భార్గవ్ సిట్ విచారణకు హాజరు

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ్ సిట్ ఎదుట శుక్రవారం విచారణకు హాజరయ్యారు,గత ప్రభత్వ హయంలో రజత్ భార్గవ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేసారు. మద్యంపై విడుదలైన జీవోలు,లావాదేవీలు తదితర విషయాలపై సమాచారం కోసం సిటన అధికారులు ఆయనను విచారణకు రావాలని ఆదేశించారు.విజయవాడలో సిట్ కార్యాలయంలో రజత్ భార్గవ్‌ను విచారిస్తున్నారు.శుక్రవారం ఉదయం 10గంటలకు రజత్ భార్గవ్ విచారణకు రావల్సి ఉండగా, అనారోగ్య కారణాలతో >>2

# ఒక్క యేడాదిలో సంక్షేమం డబుల్

### ఆర్థిక నిర్వహణ కష్టమైనా మా బాధ్యతగా భావిస్తున్నాం
### సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల

**కనేకల్ జూలై 11 ప్రభాతవార్త:** నిధుల సమీకరణ ఎంత కష్టమైన ప్రజాసేవ మా బాధ్యతగా భావిస్తామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధి లోని కనేకల్లు మండలం ఎర్రగుంట గ్రామంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలసి ప్రారంభించారు.అనంతరం సభానుద్దేశించి ఆయన మాట్లాడుతూ... వైకాపా పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆవేదన వ్యక్త పరిచారు.అప్పుల కూపంలోకి నెట్టివేసి బయట ఎక్కడ అప్పు


ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

పుట్టకుండా చేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి ఎదురుకానన్ని ఆర్థిక సమస్యలు మనరాష్ట్రాల్లో వైకాపా పాలకులు సృష్టించారని ధ్వజమెత్తారు. నిత్యం అప్పుల కోసం రాత్రింబవళ్లు ఎంతో శ్రమిం చాల్సి వస్తుందన్నారు. ప్రతి నెలా ఖర్చులకు డబ్బులు సర్దుబాటు చేయడం పెద్ద సవాలుగా మారిందన్నారు. గ్రామాల్లో మహిళలు ఎలాగైతే ఖర్చుల కోసం ఇబ్బంది పడుతుంటారో అదేవిధంగా రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధులు సమకూర్చడం కూడా సమస్యగా ఉంటుందన్నారు. వైకాపా దివాలా తీయించిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు చతురత, అనుభవంతో రాష్ట్రం ప్రగతిబాట పట్టిందన్నారు. రాష్ట్రఆదాయం పెంచే విధంగా >>2

# మానవ వనరులే అభివృద్ధికి మెట్లు

>>తెలిపారు. మంచి పాలసీ ఏ విధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నామన్నారు. సామాజిక పరిస్థితులల్లోను మార్పు వస్తుంద న్నారు. మానవ వనరులు అధికంగా ఉన్నందు వలనే భారత్ నుంచి, కీలకంగా తెలుగు రాష్ట్రాలనుంచి ప్రజలు ఇతర దేశాలకు వెళ్లి తమ ప్రతిభ చూపుతున్నారన్నారు.ఇప్పుడు ప్రవాస భారతీయులు అత్యధికంగా ఆయా దేశాల్లో ధనవంతులుగా ఉన్నారు.ఈ రోజు వార్త కథనాలు గమనిస్తే అమెరికాలోని విదేశీయుల్లో సంపన్న భారతీయులు అధికంగా ఉన్నా రన్నారు. అందులో తెలుగువారు ఉండటం గర్వంగా ఉందన్నారు. దక్షిణాదిలో జనాభా తగ్గడం వల్ల నియోజకవర్గాల పునర్విభజనలో పార్లమెంట్ సీట్లు కూడా తగ్గుతాయనే చర్చ జరుగుతోందన్నారు. జనాభా ప్రత్యుత్పత్తి రేటులో 1.8 శాతంగా ఉన్న ఏపీ 2.1 శాతానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విజన్ భారత్2047 లక్ష్యసాధనకు జనాభా పెరుగుదల ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. రాబోయే 20 యేళ్లలో వచ్చే పెను మార్పులకు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమ్మిళిత వృద్ధే జనాభా పెరుగుదలకు సరైన మార్గమన్న సీఎం జనాభా పెరుగుదలకు మంచి పాలసీని తీసుకొస్తామన్నారు. అభివృద్ధి ఉన్న చోటికే ప్రజలు వలస వస్తారనటానికి హైదరాబాద్ ఓ ఉదాహరణ అని గుర్తు చేశారు. సరైన ఆదాయం, ఉద్యోగం లేకపోవడం వల్లే చాలామంది పిల్లలు వద్దనుకుం టున్నారని అభిప్రాయపడ్డారు. విధానాల్లో మార్పులు ద్వారా ఈ సమస్య లను అధిగమించాలని సూచించారు. ఇప్పుడు ఏ దేశంలో జనం ఉంటే వారికే ఎక్కువ గౌరవం దక్కుతోందని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ప్రపంచంలో ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశమని, సుమారు 143 కోట్లమంది ఉండగా, చైనా జనాభా 130 కోట్లని తెలిపారు. అమెరికాలో ఫెర్టిలిటీ రేటు 1.62 మాత్రమేనని 2.1 ఫెర్టిలిటీ రేటు ఉంటే రీప్లేస్‌మెంట్ ఉంటుందని లేనిపక్షంలో రోజురోజుకు జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బీహార్ 3.0,మేఘాలయ 2.9, వంటి రాష్ట్రాల్లో ఎక్కువ ఫెర్టి లిటీ రేటు ఉందని తెలిపారు. అలాగే ఏపీలో అది 1.78 చేరుకుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఎక్కువ మంది పిల్లలు ఉంటే కొన్ని దేశాల్లో అదె ఇస్తున్నారు, ప్రత్యక్ష నగదు బహుమతి ఇస్తున్నారని గుర్తు చేశారు. పలు దేశాల్లో చైల్డ్ అలవెన్స్ కింద ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తున్నారని తెలిపారు. హంగేరిలో పెద్ద కుటుంబాలకు కార్లు ఇస్తున్నారని సీఎం వివరించా రు. చైనాలో ఇద్దరు పిల్లలు ఉంటే ప్రభుత్వం రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తోందన్నారు. ఏపీలో ఎంతమంది పిల్లలు ఉన్న తల్లికి వందనం కింద ఒక్కొక్కరికీ రూ.15 వేలు ఇస్తున్నామని సీఎం వెల్లడించారు.

**యువశక్తి తగ్గి..వృద్ధులు పెరుగుతున్నారు:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపో తుంది. భవిష్యత్తులోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హాంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాల సమతుల్యం ఉంటాయి అని సీఎం వివరించారు.

**అగ్రస్థానంలో భారతీయులే.** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. అమెరికాలో 43 దేశాలకు చెందిన 125 మంది బిలియనీర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభా పరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తామని అన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తొలి సదస్సుకు వచ్చిన వారితో ముఖ్యమంత్రి కాసేపు మాట్లాడారు. జనాభా నిర్వహణపై వాళ్ల అభిప్రాయాలు అడిగారు. ఈ క్రమంలో కొందరు తమ అభిప్రాయాలు చెప్పడంతో పాటు కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నేను ఐదేళ్ల కుప్పం వెళ్లినప్పుడు ఒక ఉమ్మడి కుటుంబాన్ని చూశా. మూడు తరాలవారు కలిసి ఉంటున్నారు. పనులే కాదు సంపదకూడా వారు పంచుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఎక్కువ మంది ఉంటే తక్కువ డబ్బు ఇస్తున్నాయి. ఇకపై జనాభా నియంత్రణ కాకుండా జనాభా నిర్వహణ విధానంతో ముందుకెళతామన్నారు. ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారు. ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎం.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్లు నలుగురు సస్పెన్షన్

>>పరిశీలనలో కూడా లైంగిక వేదింపులు, అశ్లీల మెస్సేజులు, అనుచిత ప్రవర్తన జరిగినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా నలుగురు నిందిత ఉద్యోగులను రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి, వారిపై స్థానిక వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయగా, శుక్రవారం మద్యాహ్నాం వారందరినీ అరెస్ట్ చేయడంజరిగిందని,వీరిపైచట్టపరమైనచర్యలుచేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ సంఘటనలో తమపై జరుగుతున్న లైంగిక వేదింపులపై ధైర్యం ముందుకు వచ్చి ఫిర్యాదు చేసిన విద్యార్థినులను, ఫిర్యాదుపై తక్షణ విచారణ నిర్వహించి వారిలో వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని నింపిన ఆర్ఎంసి ప్రిన్సిపాల్, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆర్ఎంసి సంఘటన లో విద్యార్థినులు, పనిచేసే మహిళలపై లైంగిక అకృత్యాలను నిరోధించేందుకు జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళశాలలు, కార్యాలయలలో మహిళల రక్షణకు ఏర్పాటైన అంతర్గత కమిటీలను మరింత బలోపేతం చేసి చైతన్య పరుస్తామని తెలిపారు. విద్యార్థినులు, పనిచేసే మహిళలు లైగింక వేదింపులు ఎదురైతే నిర్భయంగా ఈ కమీటీలకు గాని, తనకు గానీ తెలియజేయాలని, ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచి, నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ ఆర్ఎంసీ సంఘటనలో పోలీస్ స్టేషన్లలో శుక్రవారం ఉదయం ఫిర్యాదు నమోదు కాగా, నేరారోపితులు నలుగురిని మద్యాహ్నాం రెండున్నర లోపు అరెస్ట్ చేయడం జరిగిందని, సంబంధిత సెక్షన్ల ప్రకారం వారిపై చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. బాలికలు, మహిళల రక్షణకు చేపట్టిన చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ ..శక్తి యాప్.. ను అందుబాటులోకి తెచ్చిందని, విద్యార్థినులు, వర్కింగ్ ఉమెన్ తమ పట్ల జరిగే అకృత్యాల నుండి రక్షణ పొందేందుకు ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే శక్తి యాప్ గురించి బాలికలు, మహిళలందరికి తెలియజేసి అవసర సమయాల్లో వినియోగించుకునేలా చైతన్య పరచాలని మీడియాను కోరారు. ఈ సమావేశంలో రంగారాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.విష్ణువర్థన్, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డా.పి.శ్రీనివాసన్, ఆర్ఎంసి పారామెడికల్ కోర్సుల కో ఆర్డినేటర్ డా.కె.సతీష్ పాల్గొన్నారు.

# ఒక్క యేడాదిలో సంక్షేమం డబుల్

>> ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. పెద్దపెద్ద కంపెనీ ద్వారా పెట్టుబడులు పెట్టించి ఉపాధి కల్పనకు ముఖ్యమంత్రి అనునిత్యం శ్రమిస్తుంటారని గుర్తు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రజలకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా, ప్రజా సంక్షేమం కోసం బాధ్యతగా పని చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పక్కాగా ఒక్కోహామీని నెరవేర్చుతున్నా మన్నారు. సంక్షేమం డబుల్ చేయగా, అభివృద్ధి పదింతలు చేస్తు న్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలిసారి జిల్లాకు వచ్చినప్పుడు జిల్లా అభివృద్ధికి మొదట కూలీగా పనిచేస్తానని హామీ ఇచ్చామన్నారు. తనకు ముఖ్యమంత్రి ఇచ్చిన అవకాశాన్ని జిల్లా రుణం తీర్చుకోవటానికి శక్తివంచన లేకుండా పనిచేస్తాన న్నారు. ముఖ్యంగా తన పూర్వీకుల రాజకీయ నేపథ్యం రాయదుర్గం నియోజక వర్గంతో ముడిపడిందన్నారు. అందువల్లే ఉరవకొండతో పాటు రాయదు ర్గంతో గట్టి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మంత్రి పయ్యావులతో మొదటి నుండి సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయనీ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. ప్రతి క్షణం ప్రజాహితమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసం, ఆశీస్సులతో ఎంపికైన ప్రభుత్వం పేదరికాన్ని దూరం చేయటానికి ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఐదేళ్ల వైకాపా దుష్టపాలన హెచ్ ఎల్ సి వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయాలకేశవుల సహకారంతో హెచ్ఎల్సి అత్యవసర పనులకు అనుమతులు లభించాయన్నారు. వారందరి చలవవల్లే గండ్లు, పైపింగ్లు పడే పరిస్థితి నుంచి బయట పడగలుగుతున్నామన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ తో తనకున్న వ్యక్తిగత పరిచయాలతో సకాలంలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు నడిపిస్తుంటారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రితో పాటు పయ్యావుల అనేక నిద్రలేని రాత్రులు గడుపుతుంటారన్నారు. నీధుల సమీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద కష్టంగా మారిందన్నారు. అయినప్పటికీ జిల్లాను ఏదో విధంగా అభివృద్ధి పరచాలనే దృఢ లక్ష్యంతో మంత్రి నిధులు సమకూర్చ గలుగుతున్నారన్నారు. ఇంత గడ్డు పరిస్థితుల్లో కూడా రూ.3800 కోట్ల తో హంద్రీనీవా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే వైకాపా పాలనలో ఆగిపోయిన జీడిపల్లి బైరవాణి తిప్ప ప్రాజెక్ట్ పనులు పునఃప్రారంభించామన్నారు. ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువలకు నీధులు సమకూర్చి సకాలంలో పూర్తి చేయడానికి మంత్రి తోడ్పాటు అందించాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న దశలో రాయదుర్గాన్ని కూడా ప్రతిపాదన చేయించుకొమ్మని ముందే అప్ర మత్తం చేశారన్నారు. నేమకల్లు రిజర్వాయర్‌తో పాటు హెచ్.ఎల్.సి ఆధుని కరణ పనులను పూర్తి చేసుకోవడానికి మంత్రి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాల్లో కొనసాగినంత కాలం తమ ఇరువురి మధ్య ఇదే విధమైన ప్రేమ, అభిమానాలు కొనసాగాలని, దాంతో ప్రజలకు ఏదో విధంగా మేలు జరగాలని ఆకాంక్షించారు.


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యే కాలవ

# ప్రభుత్వ రంగసంస్థల నిర్వహణపై పరిశీలన

>> కమిటీలో సభ్యులుగా వున్న శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వ రరావు, ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు(బేబీ నాయన), గిడ్డి సత్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొని పలు ప్రభుత్వ సంస్థల పనితీరుపై అధికారులతో చర్చించి ఆయా సంస్థల నిర్వహణకు సంబంధించి వార్షిక నివేదికలు, అకౌంట్ల ఆడిట్, పనితీరుకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేందిర ప్రసాద్ ఆధ్వర్యంలో జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఏ. జాయింట్ కమిషనర్ రమేష్, పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్, జిల్లా పర్యాటక అధికారి మాధవి, ఏపిఐఐసి అధికారులు తమ సంస్థల పనితీరు, కార్యకలాపాలపై కమిటీకి వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును మదింపుచేసి వాటి అకౌంట్ల నిర్వహణ, ఆర్థిక నిర్వహణపై నివేదికలను పరిశీలించి,వాటి నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రభుత్వానికి తమ కమిటీ సూచనలు చేస్తుందని చైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. అన్ని ప్రభుత్వ సంస్థలు తమ కార్యక్రమాలపై, అకౌంట్ల నిర్వహణ, ఆడిట్ పై పూర్తిస్థాయి సమాచారంతో కూడిన నివేదికలు అందజేసినపుడే తాము ప్రభుత్వానికి సరైన నివేదికలు అందించగలమని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పదహారేళ్ల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా నిర్వహిస్తోందని చైర్మన్ రవికుమార్ పేర్కొన్నారు. విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యక్రమాలు, చేపట్టిన ప్రాజెక్టులపై జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. వి.ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ తరపున జాయింట్ కమిషనర్ రమేష్ సంస్థ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విశాఖ నగరాభివృద్ధి సంస్థ ద్వారా న్యాయ వివాదాల సత్వర పరిష్కారానికి చేసిన ఏర్పాట్లపై కమిటీ ఆరా తీసింది. ప్రజలకు త్వరగా సేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక జ్యుడిషియల్ ప్యానెల్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సూచించారు. వీఎంఆర్‌డీఏ అకౌంట్ల ఆడిట్ గురించి కూడా తెలుసుకున్నారు. ఏపి పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు కేటాయించిన భూములు, వాటిని ఏ మేరకు సద్వినియోగం చేసుకొని పరిశ్రమాలు ఏర్పాటు చేస్తున్నారనే అంశంపై కమిటీ సభ్యులు చర్చించారు. ఆయా భూములను పారిశ్రామిక వినియోగానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించినపుడు ఏ రకమైన చర్యలు చేపట్టారనే అంశంపై కూడా కమిటీ సభ్యులు ఆరా తీశారు. శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యకలాపాలపై అక్కడి మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు వివరించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులు, వాటి నిర్వహణపై సంస్థ డివిజనల్ మేనేజర్ జి.వి.బి.జగదీష్ వివరించారు. సమావేశంలో ఏపి లెజిస్లేచర్ కమిటీ సంయుక్త కార్యదర్శి పి.వి.సుబ్బారెడ్డి, జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సింహాచలం, మెడ్‌టెక్ జోన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖజిల్లాల పర్యాటక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, మాధ వీలత, వి.ఎం.ఆర్.డి.ఏ. ఎస్టేట్ ఆఫీసర్ బి.దయానిధి పాల్గొన్నారు.

# విచారణకు హాజరు

>> ఆయన ఆలస్యంగా వచ్చారు.మొదట తన అనారోగ్యం దృష్ట్యా మరో రోజు విచారణకు వస్తానని రజత్ భార్గవ్‌ను కోరారు.అయితే కీలక సమాచారం కావాల్సివుండగా,ఆయన తప్పని సరి విచారణకు తక్షణం రావాలని సిట్ అధికా రులు ఆయనకు స్పష్టం చేసారు.దాంతో నేడే విచారణకు వచ్చారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు నేతలు, అధికారుల్ని సిట్ విచారించి అరెస్ట్ చేసారు.

# సిటీగా మారుస్తాం

>>నారాయణ తెలిపారు. 9వ డివిజన్లో 22 ఎకరాల్లో మార్కెట్ ఏర్పాటు చేస్తామని అదే విధంగా అల్లీపురం డంపింగ్ యార్డులో అన్ని హంగులతో పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. పినాకినిలో వాటర్ స్పోర్ట్స్ ఆక్రమిస్తే తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు.సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఆర్థికవృద్ధికి కృషి

>> సంతృప్త స్థాయి కూడా 90 శాతం వచ్చేలా అధికారులు పని చేయాలి." అని చంద్రబాబు ఆదేశించారు ఆదాయార్జన శాఖలను లీడ్ చేస్తున్న అధికారులు వినూత్నంగా ఆలోచిం చాల్సిన అవసరం ఉంది. ఈ శాఖలకు చెందిన అధికారులు చక్కటి నాయకత్వం అందిస్తే.. ఆయా శాఖల పని తీరు మరింత మెరుగ్గా ఉం టుంది. ఆయా శాఖల్లో ఆదాయాన్ని పెంచు కునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వే షించాలని అన్నారు. నాయకులుగా ఆలోచించి పని చేస్తే ఎలాంటి సమస్యకు అయినా పరి ష్కారం లభిస్తుంది. రాష్ట్రానికి అభివృద్ధి ఎంత ముఖ్యమో.. సంక్షేమమూ అంతే ముఖ్యం. రెండు సమపాళ్లల్లో ఉండాల్సిందే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్రాన్ని మరింత ప్రగతి బాటన పయనించే విధంగా పని చేయాలి." అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నారా యణపూర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 8 మంది మహిళా మావోయిస్టులు ఉండగా లొంగిపోయిన వారిపై రూ.37లక్షల రివార్డు ఉందని ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా లొంగిపోయిన ఒక్కొక్కరికి రూ.50వేల నగదు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అబూజ్‌మడ్ అడవుల్లో నిరంతరం మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కొనసాగుతుందని, ఈ యేడాదిలో ఇప్పటి వరకు 110 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు.


శుక్రవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సత్కరించి, గణేశ ప్రతిమను బహూకరిస్తున్న సీఎం చంద్రబాబు

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ, జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో శుక్రవారం సాయంత్రం దాటిన తరువాత సీఎం చంద్రబాబునాయుడు బేటీ అయ్యారు.ఉండవల్లిలోని తన ఇంటి నుంచి రాజభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు అక్కడి సిబ్బంది ఘన స్వాగతం పలికారు.జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చంద్రబాబు సాదరంగా రాజభవన్‌లోకి ఆహ్వానించారు.అనంతరం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో చంద్రబాబు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.రాష్ట్రంలో ఇటీవల అమలులోకి తీసుకుని వచ్చిన తల్లికి వందనం పథకంతో సహా పేదరిక నిర్మూలనకు పీ4 పద కం ద్వారా తీసుకుంటున్న చర్యల గురించి సీఎం గవర్నర్‌కు వివరించారు.రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు.అమరావతి రాజధాని నిర్మాణం,యోగ దినోత్సవం, తల్లితండ్రులు,ఉపాధ్యాయుల మెగా సమావేశాల నిర్వహణ.ప్రపంచ రికార్డుల సాధన, రాష్ట్ర ఆర్థిక పరిస్ధితి,ఆదాయం కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు.శాంతి భద్రతల పరిస్ధితుల గురించి సీఎం తెలిపారు.తాజా రాజకీయాలతో సహా నాలుగురోజుల పాటు ఢిల్లీలో పర్యటించే అంశంపైన సీఎం చంద్రబాబు ఏపీ గవర్నర్‌కు వివరించారు. ఆరోగ్యరంగంలో తీసుకుంటున్న చర్యలను తెలిపారు.గవర్నర్‌ను ఈ సమావేశ అనంతరం గవర్నర్‌ను సీఎం చంద్రబాబు సముచిత రీతిన సన్మానించారు.శ్రీగణేశ ప్రతిమను బహుకరించారు.గంటకు పైగానే గవర్నర్‌తో సీఎం పలు అంశాలపై చర్చించారు.అనంతరం సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాస గృహానికి చేరుకున్నారు.

# కేంద్రం ఎరువుల కోత విధించలేదు

## వ్యవసాయ శాఖ సంచాలకులు డిల్లీ రావు

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం చేసే ఎరువుల కేటాయింపులలో ఇప్పటివరకు ఎటువంటి కోత విధించలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డిల్లీ రావు తెలిపారు. ఈ ఖరీఫ్ సీజనుకు ఎప్పటి మాదిరిగానే 16.76 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు.. కేటాయించగా జూన్ నెల ఆఖరు నాటికి 5.64 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వచ్చినట్లు వీటిని ప్రైవేటు, సహకార సంస్థల ద్వారా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఎరువుల వినియోగ పరిణామ క్రమంలోనీ సందర్భాన్ని ప్రస్తావిస్తూ పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలు తీర్చే విధంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయు ఉద్దేశంతో అధిక దిగుబడి ఇచ్చు వంగడాలను అభివృద్ధి చేసి వాటికి కావలసిన పోషకాలను రసాయనిక ఎరువుల రూపంలో అందించడాన్ని అలవాటు చేసింది, ప్రోత్సహించింది వ్యవసాయ శాఖనే అని, అయితే ప్రస్తుత మెరుగుబడిన భూభౌతిక పరిస్థితి మరియు నేలలోని పోషకాల లభ్యతల ఆధారంగా కొత్త తరం పంటల రకాల సాగు ద్వారా తక్కువ ఎరువుల వినియోగంతో అదే దిగుబడులను సాధించవచ్చని తెలిపారు.కొంత మంది వివిధ వేదిక లలో పేర్కొన్నట్లు ఎరువుల కేటాయింపులలో కేంద్రప్రభుత్వం కోత విధించడం , వాటిని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్న వార్త పూర్తిగా అవాస్తవం అని తెలిపారు. రైతులు అవగాహన లోపంతో రోజు రోజుకు పెంచుకుంటూ పోతున్న రసాయన ఎరువుల వాడకపు మోతాదు తద్వారా ఉత్పన్నమయ్యే దుష్పరిణామాలు దృష్టిలో వుంచుకొని అధిక ఎరువుల వినియోగాన్ని తగ్గించడానికి మాత్రమే కొన్ని ప్రత్యామ్నాయ పద్ధతులను అందుబాటులోకి తేవటం జరిగిందని తెలిపారు. వాటిలో ముఖ్యంగా సేంద్రియ మరియు జీవన ఎరువుల వాడకాన్ని పెంచడం, రసాయన ఎరువుల పై ఆధారాన్ని కొంతమేర తగ్గించడం, దిగుబడి మెరుగుదల తో పాటు పర్యావరణ హానిని నివారించడం, పచ్చి రొట్ట పైర్ల వాడకం ద్వారా భూమి సారవంతమయి ,నేరుగా నత్రజని నేలకు అందించడంలో సహాయ పడతాయి, భూసార పరీక్షల ఆధారంగా పంటలకు సరిపోయే ఎరువుల మోతాదును వాడకం ద్వారా రసాయన ఎరువుల ఖర్చును తగించవొచ్చు అని అన్నారు నానో ఎరువులు వాడటం. వల్ల ఎరువుల వృధా తగ్గి ఎరువుల పై ఖర్చు కూడా తగ్గుతుంది, నేల ఆరోగ్యం మెరుగు అవుటం నీటి కాలుష్యం తగ్గటము జరుగుతాయి పప్పు జాతి పంటలను అంతర ,ప్రధాన పంటలుగా వేసుకోవడం వలన వాటి వేర్లు గాలిలో ఉన్న నత్రజనిని నేలకు అందించి భూమి సారవంతము చేస్తాయి తద్వారా ఎరువుల వాడకం తగ్గుతుంది. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించడానికి వివిధ ప్రత్యామ్నాయాల పై రైతులలో అవగాహన కల్పించడం వ్యవసాయ శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం.

# మాతృభాష, రాజ్యభాష రెండూ కీలకమే

>> కిషన్ రెడ్డి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌తో పాటు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశ ఐక్యతలో రాజ్యభాష హిందీ కీలకపాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. దేశ సమైక్యతలో భాగంగా ఒక బెంగాలీ గీతం జాతీయ గీతం అయ్యింది, ఒక పంజాబీ భగత్ సింగ్ దేశం కోసం పోరాడే విప్లవకారుడు అయ్యాడు, రాజస్థాన్‌కు చెందిన రాణాప్రతాప్ శౌర్యానికి చిహ్నాం అయ్యారు. తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అయ్యారు. మద్రాస్ ప్రెసిడెన్సీ, ద్రవిడ ప్రాంతంలో ఉన్న ఒకరు చేసిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రతీ భాషా జీవ భాష, మాతృ భాష.. కానీ రాజ్య భాష మాత్రం హిందీ అని ఆయన స్పష్టం చేశారు. మనం ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృ భాష ఉంది. కానీ మన ఇంటి సరిహద్దులు దాటితే మన రాజ్య భాష హిందీ ఉందన్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు దేశంలోని ఇతరత్రా అన్ని భాషల పౌరులకు మాతృ భాష మీద గౌరవం ఉంటుందని అన్నారు. విద్యా, వైద్యం, వ్యాపారం, ఉపాధి కోసం అన్ని భాషలు, మాండలికాలు అవధులను దాటుకుంటూ వెళ్లిపోతున్నాయన్నారు. ఇలాంటి సమయంలో హిందీ వద్దు అనుకోవడం, వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేసినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోయినట్లు కాదని, మనం మరింత బలపడటం అన్నారు. ఇంకొక భాషని అంగీకరించడం అంటే మనం ఓడిపోవడం కాదు, కలిసి ప్రయాణం చెయ్యడం అని తెలిపారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్లనే ఐటీ రంగంలో ముందున్నామని, అలాంటిది దేశం మొత్తం మీద ఎక్కువ శాతం జనాభా మాట్లాడే హిందీ భాష నేర్చుకోవడం వల్ల ప్రయోజనమే కానీ నష్టం ఉండదన్నారు. సౌత్ ఇండియన్ సినిమాలలో 31 శాతం సినిమాలు హిందీలో డబ్ అయ్యి ఆదాయం పొందుతున్నాయని, ఇలా వ్యాపారాలకు హిందీ కావాలి, నేర్చుకోవడానికి మాత్రం హిందీతో ఇబ్బందేంటి అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

**భాషలు వేరువేరు అయినా, భారతీయులందరి భావన ఒక్కటే : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

భాషలు వేరువేరు అయినా, భారతీయులందరి భావన ఒక్కటేననడానికి ఇదొక ఉదాహరణ అని తెలిపారు. అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో హిందీ, ఇతర భారతీయ భాషల ద్వారా ప్రజలతో సమన్వయం చేసుకుంటూ వికసిత భారత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను చేరుకునేందుకు మనమంతా కలిసి ప్రయత్నించాలన్నారు. మన దేశంలోని ప్రజలందరిని తమ తమ మాతృభాషల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలకు అనుసంధానించడం చాలా అవసరమన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని తెలిపారు. జాతీయభాషా విభాగం ఏర్పాటై 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ స్వర్ణ జయంతి వేడుకల్లో భాగంగా మొదటి కార్యక్రమాన్ని ఢిల్లీలో నిర్వహించగా, రెండో కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తుండటం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఏ సంస్థకైనా 50 ఏళ్ల ప్రయాణం చాలా ప్రత్యేకమైనదని, ఈ 50 ఏళ్లలో సాధించిన ప్రయాణాన్ని గుర్తుచేసుకోవడం, సంబరాలు చేసుకోవడం ఒక ఎత్తయితే, భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించుకోవడం మరో కీలకమైన అంశమని అన్నారు. మాతృభాష స్థానాన్ని ఎలాంటి ఇతర భాషా తీసుకోలేదని మహాత్మాగాంధీ, హిందీభాషాభివృద్ధి అవసరమని మహర్షి దయానంద సరస్వతి, భౌతికశాస్త్రాన్ని మాతృభాషలో నేర్వాలని ప్రఖ్యాత శాస్త్రవేత్త సీవీ రామన్, తాను శాస్త్రవేత్తగా ఎదిగేందుకు కారణం మాతృభాషలో విద్యాబోధనే అని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పడం, మాతృభాషలో విద్యను ప్రోత్సహించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పడం ఇవన్నీ ప్రాంతీయభాషలకు గౌరవాన్ని ఇస్తూనే.. ఒక జాతీయ భాష ఉండాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతున్నాయన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగించి మన భాషకు అంతర్జాతీయ తీసుకొచ్చారని, మన దేశంలో అనేక భిన్న భాషలు ఉన్నప్పటికీ, అందులోని భావన మాత్రం ఒకటేనని, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో వందేమాతరం, భారత మాతాకీ జై నినాదాలు దేశమంతా ప్రతిధ్వనించాయన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం 11 భారతీయ భాషలకు ప్రాచీన భాష హోదాను కల్పించిందన్నారు. ఈ భాషలన్నింటికీ కనీసం 1500-2000 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. 2020లో తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానంలోనూ ప్రాంతీయ భాషలకు పెద్దపీట వేసిందని, ప్రధానమంత్రి మోడీ కూడా విదేశీ పర్యటనల్లో హిందీలోనే మాట్లాడటం, వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నప్పుడు అక్కడి భాషలో మాట్లాడటం ఇవన్నీ భారతీయ భాషల గౌరవాన్ని పెంచే దిశగా తీసుకున్న నిర్ణయాలే అని తెలిపారు. ఈ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మనమంతా మన మాతృభాషల్లో మాట్లాడటం, మన దేశ భాషలను గౌరవించుకోవడం చాలా అవసరమని అన్నారు.

## వారం - వర్జ్యం

12-07-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
విదియ రా. 1.45
ఉత్తరాషాఢ ఉ.6.35
వర్జ్యం : ఉ.10.38-12.15
దు.తె.5.42-7.22
శుభసమయం:ఉ.5.20-6.00, సా.6.30-7.10
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులు ప్రమోషన్లు పొందు తారు. కళారంగాలవారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**వృషభం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**మిథునం:** కొత్తమిత్రులు పరియమై సాయం అందిస్తారు. ఆరోగ్యంపట్ల చాలా జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు చివరిలో దక్కించుకొంటారు.

**సింహం:** ఇంటిలో కొంత సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. శక్తి సామర్థ్యాలకు, ప్రతిభా పాటవాలకు తగిన గుర్తింపు పొందుతారు.

**కన్య :** ఆర్థికంగా చికాకులు ఎదుర్కొంటారు. ముఖ్యమైన పనులు శ్రమానంతరం పూర్తిచేస్తారు.

**తుల :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. రుణవత్తిడులు పెరిగి చికాకులుపెడతాయి.

**వృశ్చికం:**కుటుంబంలో ఏర్పడిన చిక్కులు తొలగిపోతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** ఆకస్మికంగా డబ్బు చేతి కందు తుంది. జీవితభాగస్వామి సలహాతో గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం:** ఓర్పు, పట్టుదలతో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించు కోగలరు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కుంభం:** ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగా లలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వ హిస్తారు.

**మీనం :** అరుదైన ఆహ్వానాలు అందు తాయి. జీవిత భాగస్వామ్మి నుండి ఆస్తి లాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్ విధ్వంస యాగం కొనసాగిస్తున్నారు

## ఆరోగ్య మంత్రి సత్యకుమార్



**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వికాసం కోసం సిఎం చంద్రబాబు ప్రగతి యజ్ఞం చేస్తుంటే.. జగన్ విధ్వంస యాగాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో విమర్శించారు. పరామర్శల పేరుతో జగన్ విధ ్వంస రాజకీయాలకు తెర తీస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన వాహనాల కింద సొంత పార్టీ కార్యకర్తలు పడి మరణించిన మనస్తత్వం జగన్‌దన్నారు. మామిడిని ట్రాక్టర్లుతో తొక్కించడమేమిటన్నారు. ఆయన వైఖరితో ప్రజలకు మరింత దూరమవుతున్నారన్నారు.ఏడాది కూటమి పాలనలో సాధించిన విజయాలను తట్టుకునే స్థితిలో జగన్ లేడన్నారు.రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా నష్ట పరిస్థితే, సీఎం చంద్రబాబు వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు.కూటమి ప్రభుత్వ పాలనతో పెట్టుబడులకు దేశంలో అత్యంత అనువైన నాలుగు రాష్ట్రాల్లో ఏపీ ఒకటని ప్రఖ్యాత ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. జగన్ దుశ్చర్యలకు ప్రజలు గట్టి గుణపాఠమే చెబుతారన్నారు.11 సీట్లుకు పరిమితమైన ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో పులివెందులతో సహా ఎక్కడా గెలిచే అవకాశాలు లేవన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో ఏపి రోల్ మోడల్ గా ఉండాలి

### - డేటా అనలటిక్స్ ద్వారా పన్నుల విశ్లేషణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్టీ వసూళ్లలో ఏపీ దేశానికి రోల్ మోడల్ గా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన కేంద్ర రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. డేటా అనలటిక్స్ లాంటి సాంకేతికతను వినియోగించి ఎగవేతలను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమర్ధవంతమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని సీఎం సూచించారు. అది ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఉపకరించాలని సీఎం అన్నారు. దీనికోసం జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర రాష్ట్రాల అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలన్నారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. వస్తున్న పన్ను వసూళ్ల సమాచారాన్ని డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం లాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఏపీలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రతీ వ్యవస్థా సమర్ధవంతంగా పని చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడులను ఆకర్షించటంలో ఏపీ దేశంలో 4 స్థానంలో ఉందని... అన్ని రంగాల్లోనూ ఏపీ బెస్ట్ గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ను అభివృద్ధి చేసినందు వల్లే తెలంగాణా రాష్ట్రానికి 75 శాతం మేర ఆదాయాన్ని తెచ్చిపెడుతోందని ఏపీలోని విశాఖ, విజయవాడ, తిరుపతి లాంటి నగరాలు కూడా అదే స్థాయికి చేరుస్తామని అన్నారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరక్కుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమాచారాన్ని ఒకచోటకు చేర్చి డేటా లేక్ ను

# తిరుమల సమాచారం

## స్వచ్ఛంద వ్యవస్థలో సంస్కరణలు

### - శ్రీవారి సేవగ్రూప్ పర్యవేక్షకులకు ఐఐఎంతో శిక్షణ



**తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న అశేషసంఖ్య భక్తులకు ఇతోధిక సేవలందించడంలో కీలకపాత్ర వహిస్తున్న శ్రీవారిసేవకుల స్వచ్ఛంద వ్యవస్థలో సంస్కరణలపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్ శ్రీవారి సేవ, ఎన్ఆర్ఐ సేవ, గ్రూప్ పర్యవేక్షకుల సేవల కార్యాచరణ పురోగతి గురించి శుక్రవారం సాయంత్రం ఇఒ ,అదనపు ఇఒ ఇతర అధికారులతో కలసి సమీక్షించారు. ఐఐఎం అహమ్మదాబాద్ బృందంచే పర్యవేక్షకులకు శిక్ష;ణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని ఇఒ ఈ సందర్భంగా సంబంధిత ఐటి జిఎం శేషారెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి సూచనలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు., ఈ సందర్భంగా ఐటి విభాగం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పర్యవేక్షకుల కోసం రూపొందించిన అప్లికేషన్‌ను చూపించారు. ప్రొఫెషనల్స్ సేవలను త్వరితగతిన ప్రారంభించాలని, ఎన్ఆర్ఐ సేవలను విస్తరించేందుకు ఏపిఎన్ఆర్‌టి సంస్థతో సంప్రదింపులు చేయాలని ఇఒ తెలిపారు. ఈ సమావేశంలో అశ్వనీ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమకుమారి, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల సరళీకరణ ద్వారా సులభతర వాణిజ్యం

### - డి రెగ్యులేషన్, కంప్లయెన్స్ రిడక్షన్ అంశాలపై కీలక సమావేశం



**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** జూలై:వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన చట్టాల సరళీకరణలో భాగంగా సులభతర వాణిజ్యం కింద డి రెగ్యులేషన్. కంప్లయెన్స్ రిడక్షన్ అంశాలపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి (కోఆర్డినేషన్)కేబినెట్ సెక్రటేరియట్, టాస్కుఫోర్సు కమిటి సభ్యులు మనోజ్ గోవిల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్‌ల నేతృత్వంలో శుక్రవారం రాష్ట్ర సచివాల యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డీ రెగ్యులేషన్, కంప్లయెన్స్ రిడక్షన్ కు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేయడం ముందుందని పేర్కొన్నారు. కాలాను గుణంగా వచ్చే మార్పులకు అనువుగా సులభతర వాణిజ్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా పాత చట్టాల్లో మార్పులు చేర్పులు, సరళీకరణ చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం డీ రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ పై కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్కుఫోర్సు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వివిధ చట్టాల అమలును మరింత సులభతరం చేయడం ద్వారా ప్రజలకు వాణిజ్య వేత్తలకు ఉపయోగపడే విధంగా కృషి చేయడం జరుగుతుందని కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ బిల్డింగ్‌కోడ్‌ను అమలులోకి తెచ్చిందని దానిని రాష్ట్రాలు పూర్తి స్థాయిలో అనుసరించి వివిధ బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిప్రమాద సంబంధిత భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని మనోజ్ గోవిల్ సూచించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ వివిధ చట్టాల డీ రెగ్యులేషన్, కంప్లెయెన్స్ రిడక్షన్ కు సంబం ధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకుం టోందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వ జన్ విశ్వాస్ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర స్థాయి చట్టాల్లో మార్పులు చేర్పులు చేపట్టి ఆయా చట్టాల సరళీకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే 76 చట్టాల్లో మార్పులు చేర్పులు చేసి సరళీకరణకు ప్రతిపాదించడం జరిగిందని వాటిలో ఎక్సైజ్ శాఖలో 18,భూగర్భ గనులు 19,కార్మిక ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్ శాఖలో 21,సహకార శాఖలో 4,ఇంధన శాఖలో 3 చట్టాలను ప్రతిపాదించినట్టు సిఎస్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు సాంకేతికతను మరింత చేరువ చేసి తద్వారా సకాలంలో మెరుగైన సేవలు అందించడంలో ముందుందని ముఖ్యంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే 520 సేవలను అందుబాటు లోకి తేవడం జరిగిందని సిఎస్ విజయానంద్ తెలిపారు.

## రాష్ట్రంలో 211 మంది బాల కార్మికులకు విముక్తి

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1 నుంచి 30 వరకు నిర్వహించిన తనిఖీల్లో 211 మంది బాల కార్మికులకు పని నుంచి విముక్తి కల్పించినట్లు కార్మికశాఖ ఒక ప్రకటనతో తెలిపింది. వీరిలో 14 ఏళ్ళ లోపు వారు 21 మంది ఉన్నారని పేర్కొంది. సంబంధిత యజమానులపై కనీస వేతనాల చట్టం కింద 147 కేసులు నమోదు చేశామని, కనీస వేతనాల చట్టం అథారిటీ కోర్టు ద్వారా ఆయా బాల కార్మికులకు రూ.1,98,148 ఇప్పించామని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించి పిల్లలను యజమానులు పనిలో పెట్టుకుంటే ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష,రూ.20 వేల నుండి రూ.50 వేల వరకు కోర్టులు జరిమానా విధిస్తాయని తెలిపింది.

## కొనసాగుతున్న భక్తుల రద్దీ - వెంకన్న దర్శనానికి 24గంటలు



**తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం.. వరుసగా రెండవ శనివారం, ఆదివారంతో రెండుమూడురోజులు సెలవులు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. లక్ష మందికిపైగా తిరుమలలో భక్తులు ఉండ టంతో శుక్రవారం ఉదయానికి వైకుంఠమ్ 1,2క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి వెలుపల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి.ఉదయానికి స్వామివారి సర్వదర్శనానికి 20గంటలు సమయం పడుతుండగా సాయంత్రానికి ఈ రద్దీ విపరీతంగా పెరిగింది. సాధారణ సర్వదర్శనానికి 24గంటలు సమయం కేటాయిస్తున్నారు. 300 రూపాయలు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో సిఫార్సుల ద్వారా ఎస్ఇడి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఎనిమిదిగంటల పైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు.టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు 10-12గంటలు నిరీక్షణ తప్పడంలేదు. శుక్రవారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మరో 25వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. వెలుపల క్యూలైన్లలో, ఆలయంలోపల కంపార్టుమెంట్లలో శ్రీవారిసేవకులు భక్తులకు నిరంతరాయంగా పాలు,టీ, అన్నప్రసాదాలు,తాగునీరు పంపిణీ చేస్తున్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక భద్రత

### - తిరుమలలో భద్రతపై టిటిడి ఇఒ సమీక్ష

**తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తుల భద్రతతోబాటు శ్రీవారి ఆలయ రక్షణకు సంబంధించి పూర్తిస్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, ఎల్అండ్‌టి ప్రతినిధుల నిపుణుల బృందం, ఐటి జిఎం శేషారెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, సదాలక్ష్మిలతో కలసి సమావేశం నిర్వహించారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భద్రతా ప్రణాళికలపై ఎల్అండ్‌టి సంస్థతో ఆయన సాంకేతిక పరిజ్ఞానం,

భద్రత వ్యవస్థను ఆధునీకరించడంపై సమాలోచనలు చేశారు. అత్యాధునిక సాంకేతిక స్కానర్లు, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటిగ్రేటెడ్ సర్వెలన్స్‌సిస్టం, కామన్‌అలారం మేనేజ్‌మెంట్ విధానం,కమాండ్ కంట్రోల్ వ్యవస్థ వంటి అంశాలను ఇఒకు వివరించారు.

# అన్యమత ఉద్యోగులపై వీడని మౌనం..

## - ఎఇఒ సస్పెన్షన్‌తోనూ స్పందించని టిటిడి!

**తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూయేతర ఉద్యోగులను గుర్తించిన అధికారులు వారిని ఇతర శాఖలకు బదిలీ చేయడంగానీ స్వచ్ఛంద పదవీవిరమణ చేయించడంలో మౌనమెందుకనే ప్రశ్నలు టిటిడి ఉద్యోగవర్గాల్లో వ్యక్తమవు తున్నాయి. మొన్నటికిమొన్న టిటిడి మార్కెటింగ్ విభాగంలో యాత్రికులు సమర్పించే కొన్ని వస్తువులు వేలంవేసే విభాగంలో ఒక అసిస్టెంట్ కార్యనిర్వహణ అధికారి(ఎఇఒ )రాజశేఖరబాబు అన్యమత ఆచారాలను పాటిస్తున్నారని,ప్రతి ఆదివారం చర్చికి వెళ్ళి ప్రార్ధనలు చేస్తున్నారనే ఆధారాలతో అందిన ఫిర్యాదుతో టిటిడి అధికారులు ఆయనపై తక్షణం సస్పెన్షన్ వేటువేశారు. ఇదే ధోరణిని మిగిలిన వారిపై ఎందుకు తీసుకోలేక పోతున్నారనే విమర్శలు ఇప్పుడు టిటిడిలో బలంగా వినిపిస్తున్నాయి. రెండురోజుల క్రిందట టిటిడి బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కూడా ఆలయం ముందు అన్యమత ఉద్యోగులు వారికివారే స్వచ్ఛందంగా తప్పుకోవాలని,లేకుంటే బయటకు పంపడం జరుగుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా శుక్రవారం ఉదయం కేంద్రసహాయమంత్రి బండిసంజయ్ తిరుమలలో శ్రీవారి దర్శనానంతరం అన్యమత ఉద్యోగులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. టిటిడిలో వెయ్యిమందికిపైగా అన్యమతస్థులు పనిచేస్తున్నారని, దేవుని పేరుతో జీతం తీసుకుంటూ అన్యమత ఉద్యోగులు హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. టిటిడి పాలకమండలి, అధి కారులు ఇప్పటికైనా మేల్కొని హిందూయేతర ఉద్యోగులను అందరినీ తొలగించాలని అల్టిమేటమ్ ఇచ్చారు. టిటిడిలో అన్యమతస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకో వాలన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో నిజమైన భక్తి,విశ్వాసాలు నిబద్ధతతో పనిచేసే వారికి అవకాశం కల్పించాలని కీలక సూచనలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదేగాక మూడునాలుగునెలల ముందే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో అన్య మతస్థ ఉద్యోగులపై చర్యలు తీసుకుం టామని ,అన్యమత ఉద్యోగులను సాగనంపుతామని ప్రకటించారు. ఇప్పటికీ అలాంటి చర్యలేవీ తీసుకోకపోవడం దేనికి నిదర్శనమని టిటిడి ఉద్యోగవర్గాలు మండిపడుతున్నాయి.టిటిడిలో వేలాదిరూపాయలు దేవుని సొమ్మును జీతం తీసుకుంటూ అన్యమత ఆచారాలను పాటిం చడం, ఏకంగా ఆ దేవుని ప్రార్థనలు చేయడం ఎంతవరకు మంచిదనేది దుమారం రేపుతోంది. టిటిడిలో ప్రస్తుతం 6,700మంది వరకు శాశ్వత ఉద్యోగులు ఉన్నారు. వారేగాక ఇంకా సొసైటీల క్రింద, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో 12వేలమంది వరకు పనిచేస్తున్నా కొందరు అన్య మతాన్ని ఆచరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరీ శాశ్వత ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో మార్పు వస్తుందనేది ఉద్యోగులు చెబుతున్నారు. -300మంది హిందూ ధార్మికసంస్థ టిటిడిలో 300మంది వరకు అన్యమత ఉద్యోగులు ఉన్నారనే విషయాన్ని ఈ ఏడాది జనవరిలోనే టిటిడి పాలకమండలి ,అధికారులు వెల్లడిం చారు. వారిలో వివిధ హోదాల్లో అధికారులుగా చలామణి అవుతూ టిటిడి జీతం తీసుకుంటూ అన్యమతాన్ని బలంగా ఆచరిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 22మందిని తొలి విడతలో గుర్తించారు. వీరిలో 18మందిని ఆలయ వ్యవహారాలకు ,కార్యకలాపాలకు దూరంగా ఉంచి ఇతర విభాగాలకు బదిలీ చేసిన విషయం విదితమే.

## కారాగారంలో మూడేళ్లుగా నిర్బంధం..

### తప్పుపట్టిన హైకోర్టు

**విజయవాడ,జులై 11,ప్రభాతవార్త ప్రతినిధి:** తమ ఆదేశాల మేరకు నడుచుకోలేదనే కారణంతో ఓ వ్యక్తిని గుంటూరు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ (డీసీడీఆర్‌సీ) జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపి...మూడేళ్ళుగా కారాగారంలో నిర్బంధించడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇలా చేయడం రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను హరిం చడమేనంది. జైలు శిక్ష విధించే అధికారాన్ని డీసీడీఆర్‌సీ నిర్లక్ష్యంగా వినియోగిం చడానికి వీల్లేదని స్పష్టం చేసింది.జ. 'పెనాల్టీ పిటీషన్ల' విచారణ సందర్భంగా తమ ముందు హాజరుకాలేదనే కారణంతో స్థిరాస్థి సంస్థ విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎస్‌హెచ్‌పీఎల్) ఎండీ అల్లాభక్షును జ్యుడీషియల్ రిమాండ కు పంపారని,ఆయనను వెంటనే విడుదల చేయాలని గుంటూరు జిల్లా కారా గార సూపరింటెండెంట్‌ను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్. రఘునందన రావు,జస్టిస్ జె.సుమతితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది.గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం వంకాయలపాడులో వీఎస్‌హెచ్‌పీఎల్ ఎండీ అల్లాభక్షు పలువురితో ప్లాట్ల విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. వాటిని అప్పగించకపోవడంతో కొనుగోలు దారులు 2019లో గుంటూరు డీసీడీఆర్‌సీని ఆశ్రయించారు. కొనుగోలుదారులకు నాలుగు వారాల్లో 12% వడ్డీతో సొమ్ము చెల్లించాలని అల్లాబక్షును కమీషన్ ఆదేశించింది.


**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ** (VMRDA)

పత్రికా ప్రకటన

Rc.No. 11023/3/2024 (e-2375732), తేది. 11-07-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా, శ్రీ మరుపూడి గంగాధరరావు D.No. 6-23-5 in T Sy.No.377, T.P.No.70/52, వాల్తేర్ వార్డు, విశాఖపట్నంలోని బ్లాక్ నెం. 22, 618.11 చ.మీ.ల విస్తీర్ణంలో భూ వినియోగాన్ని పబ్లిక్ & సెమి పబ్లిక్ ల్యాండ్ యూజ్ నుండి కమర్షియల్ ల్యాండ్ వినియోగానికి దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం. 11023/3/2024 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.కావున పైన తెలిపిన భూ వినియోగం యొక్క మార్పు నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 15 రోజులలోపు వి.యం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

| మాస్టర్ ప్లాన్ ప్రపోజ్ | మార్పిడి సలహాలు | పార్టీ పేరు మరియు చిరునామా | సూచించే సలహాలు | సంతకం |
|---|---|---|---|---|

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ



**భారత ప్రభుత్వం**
**యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ**
**యువజన వ్యవహారాల విభాగం**
**శాస్త్రి భవన్, న్యూఢిల్లీ**

నం. 1-12011/1/2025-NPYAD తేది: 12.07.2025

సాహసిక రంగంలో అసమాన విజయాల అత్యున్నత జాతీయ స్థాయి గుర్తింపు, 'టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డ్' 2024 కొరకు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నామినేషన్‌లు ఆహ్వానిస్తోంది. భూ, జల, వాయు రంగాలలో అనన్య సాధ్యమైన ధైర్యం, నైపుణ్యం, సాహస అత్మశక్తి ప్రదర్శించిన వ్యక్తులను గౌరవించే ఈ అవార్డ్ ధైర్యసాహస రంగానికి జీవితాంతం దోహదపడి సేవలు అందించి మరియు విఖ్యాతులుగా గుర్తింపు పొందే మహోన్నతులను వారి సేవలకు గౌరవించే లక్ష్యం కలిగి ఉంది. అవార్డ్‌కు సంబంధించిన వివరాలు, అర్హతా ప్రమాణం, మార్గదర్శకాలు వగైరా పోర్టల్ (https://awards.gov.in) పై లేదా యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ (https://yas.nic.in) యొక్క సెక్షన్ "Latest News" ద్వారా పొందవచ్చును.

అర్హత గల వ్యక్తులు వారి నామినేషన్‌లకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అవార్డ్స్ పోర్టల్ (https://awards.gov.in) ద్వారా మాత్రమే దాఖలు చేయవలసినదిగా ప్రోత్సహిస్తున్నాము. నామినేషన్‌లు దాఖలుకు చివరి తేది: 15వ జూలై 2025.

అండర్ సెక్రటరీ
యువజన వ్యవహారాల విభాగం

CBC 47107/11/0005/2526


## వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపులు - ముఖ్యమంత్రి తీవ్ర అసహనం

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ జీజీహెచ్ లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఈ ఘటనపై అధికారులను నివేదిక కోరారు. సీఎంకు వైద్యఆరోగ్య శాఖ అధికారులు నివేదిక అందించారు. అనంతరం నిందితులపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్ గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీ విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. తీసుకున్న అధికారులు దీనిపై అదే రోజు కమిటీని నియమించి విచారణ చేపట్టారు. గురువారం రాత్రి వరకు విద్యార్థినులతో మాట్లాడి విచారణ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. కాకినాడ జీజీహెచ్ లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురిని అధికారులు సస్పెండ్ చేశారు. ల్యాబ్ అటెండెంట్ కళ్యాన్ చక్రవర్తితో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు జిమ్మి రాజు, గోపాల కృష్ణ, ప్రసాద్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. నలుగురిపై పోలీసు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. అనంతరం జిమ్మి రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కల్యాణ్‌చక్రవర్తి పరారీలో ఉన్నారు. మొబైల్ స్విచ్ఛాఫ్ చేసి కల్యాణ్‌చక్రవర్తి వెళ్లిపోయారు. కల్యాణ్‌చక్రవర్తి పెట్టుకున్న సెలవును సైతం హెచ్‌వోడీ రద్దు చేశారు. ఘటనపై నివేదిక, తీసుకున్న చర్యలను కాకినాడ జీజీహెచ్ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపారు.నేను ఇక్కడ విధుల్లో జూన్ 23న చేరాను. అప్పటి నుంచి ఈ విషయాలు నా దృష్టికి రాలేదు. జులై 8న కొంతమంది విద్యార్థులు నా వద్దకు వచ్చారు. వారిలో ఇద్దరు ముగ్గురు ల్యాబ్ అటెండెంట్ గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఏదైనా చెప్పాలంటే భుజాలపై చేతులు వేసి తట్టి చెప్తున్నారని తెలిపారు. తరువాత రోజు ఉదయం చక్రవర్తిని పిలిపించి హెచ్చరించాను. పద్ధతి మార్చుకోవాలని సూచించాను.

## ప్రజలంతా సంతోషంగా ఉండాలి : తెలంగాణ అధికారులు



**తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, తెలంగాణలో అన్ని అభివృద్ధి చెందాలని దేవదేవుడు శ్రీవారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం తెలంగాణ ఐఏఎస్ అధికారి పంకజ్‌కుమార్, సంయుక్తకార్యదర్శి కె.శ్రీనివాస్ శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంలోనికి చేరుకున్న వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రెవెన్యూ మాన్యువల్ సిద్ధం చేసిన ప్రభుత్వం

**విజయవాడ జులై 11 ప్రభాతవార్త ప్రతినిధి:** భూ చట్టాలు , పరిపాలన, ప్రభుత్వ ఆదేశాలపై పౌరులకు అవగాహన కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. బ్రిటిష్ హయాం నుంచి ఇటీవల వరకు ప్రభుత్వ పరంగా వెలువడిన ఆదేశాలతో మాన్యువల్‌ను 14 వాల్యూమ్స్‌ను రెవెన్యూ శాఖ తయారుచేసింది. 3706 పేజీలతో తయారైన ఈ పుస్తకాలను సీపీఎల్ఏ వెబ్‌సైట్‌లో ఉంచబోతున్నారు. భూములకు సంబంధించి రాష్ట్రంలో 200 కు పైగా చట్టాలు ఉన్నాయి. వీటి గురించి రెవెన్యూ ఉద్యోగులకే పూర్తిస్థాయిలో అవగాహన లేదు. ఏ సమస్యకు ఏ చట్టం వర్తిస్తుందో అధికారుల్లో కొందరికీ తెలియదు. దీంతో క్షేత్రస్థాయిలో కొత్త సమస్యలు వస్తున్నాయి. కోర్టుల్లో జరిగే విచారణ సమయంలో ఈ వివరాలు అందుబాటులో లేక బాధితులతోపాటు అధకారులూ అవస్థలు పడుతున్నారు. ఇక సామాన్యుల పరిస్థితి మరీ దారుణం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు భూ చట్టాలు, ఉత్తర్వులు, నియామాలను 14 పుస్తకాల రూపంలో సీసీఎల్ఏ సిద్ధం చేసింది. భూ కేటాయింపులు పేదలకు ఎసైన్డ్, ఇంటిస్థలాల పంపిణీ రికార్డ్స్ ఆఫ్ రైట్స్, భూముల పరిరక్షణ , ఆక్రమణల నిరోధం, ఇనాం చుక్కల భూముల ,ఇతర వ్యవహారాల గురించి ఈ మాన్యువల్ సిద్ధమైంది. సీసీఎల్ అదనపు కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ గత జనవరి నుంచి పనిచేయడం ఆరంభించింది. 200 కు పైగా చట్టాలు ఉన్నా 50 చట్టాల కార్యకలాపాలే తరచూ జరుగుతుంటాయి. ఇందుకు అనుగుణంగా వాటి వివరాలను సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ డాటెడ్ ల్యాండ్స్ యాక్ట్ -2017 వచ్చినప్పటి నుంచి హైకోర్టు నుంచి వెలువడిన ఆదేశాల వరకు 53 పేజీల్లో వివరించారు. జిల్లాల విభజన ప్రారంభం నుంచి జులై 23,2024 వరకు వెలువడ్డ చట్టాలు , 84 జీఓలతో 346 పేజీల పుస్తకం తయారైంది. ప్రస్తుతం రెవెన్యూ మాన్యువల్ ఆంగ్లంలో తయారైంది. ఇందులో పౌరులకు నిత్యం అవసరమైన చట్టాలు, ఇతర సమాచారాన్ని తెలుగులోకి తీసుకురావాల్సి ఉంది. ప్రస్తుతం సిద్ధంచేసిన వాల్యూమ్స్‌లోని సమాచారాన్ని ఏఐ సాయంతో చాట్‌బాట్స్ ద్వారా వినే సౌకర్యాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నారు. భూ పరిపాలనపై తరచూ వచ్చే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నారు.


**pnb Housing Finance Limited** Ghar Ki Baat

**అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు పర్యాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414. వెబ్: www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయం: గురజాడ స్కూల్ ఎదుట, లక్ష్మీనారాయణ నగర్, రింగ్ రోడ్, అనకాపల్లి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531001

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%)(F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | తనిఖీ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఏవైనా (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/0421/881663 లక్ష్మీ నారాయణ జయంతి / జయంతి వెంకట కామేశ్వరి దేవి B.O: విశాఖపట్నం | రూ. 25,24,384.44 13.05.2024 తేదీ నాటికి | భౌతికంగా | ఫ్లాట్ నం.101, కాంతి గ్రామం, గాజువాక ప్లాట్ నం.83, S నం. 296 19 విద్యుత్‌నగర్, గ్రౌండ్ ఫ్లోర్, భారతాంబ అపార్ట్‌మెంట్, సాయి దుర్గా బార్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026 | రూ. 21,43,000 | రూ. 2,14,300 | 28.07.2025 | రూ. 10,000 | 18.07.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 29.07.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | లేవు / తెలియవు |

ప్రదేశం: విశాఖపట్నం, తేది: 12.07.2025

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

12-7Pg6exHMNWJQE.qxd:12-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1



# అంతర్జాతీయ ప్రమాణాలతో 'తుడ' ప్రత్యేక కార్యాచరణ

- స్కూల్‌ఆఫ్‌ప్లానింగ్ ఆర్కిటెక్చర్ అధ్యాపకులతో ప్రణాళికలు



**తిరుపతి,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న ఐదేళ్ళలో స్మార్ట్‌సిటీ తిరుపతి నగర పరిధిని మరింత విస్తరింపజేయాలన్న లక్ష్యంతో జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలతో తుడ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతోందని తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం అధ్యాపకులతో కలసి తుడ పరిధిలోని శెట్టిపల్లి భూములను పరిశీలించారు. తుడ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. తుడ అభివృద్ధిలో తాము భాగస్వామ్యమై, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తిరుపతి జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, పర్యాటక కేంద్రాలు ఉన్నందున నిత్యం లక్షలాదిమంది భక్తులు, పర్యాటకులు జిల్లాకు విచ్చే స్తున్నారన్నారు. వారికి అన్ని రకాల వసతులు కల్పించడానికి తుడ కృషి చేస్తుందన్నారు. టిటిడితో కలసి తుడ తిరుపతి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందని, అదే స్థాయిలో శ్రీకాళహస్తి దేవస్థానంతో కలసి శ్రీకాళహస్తి ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అవసరమైన మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మిస్తున్నామని ఛైర్మన్ దివాకర్‌రెడ్డి తెలిపారు.

# అన్యాయంపై రోడ్డెక్కేవారంతా అసాంఘిక శక్తులేనా?

- సిఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా జగన్ విమర్శలు



**విజయవాడ, జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** అన్యాయంపై రోడ్డెక్కే వారంతా అసాంఘిక శక్తులేనా?అని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెండు నెలలుగా పంట కొనేవారు లేక రైతులు మామాడికాయలను ఎక్కడికక్కడ పారబోస్తున్నారు.వారంతా మీ కంటికి రౌడీలు,దొంగలు,అసాంఘిక శక్తుల్లా కనిపిస్తున్నారా?' అని ముఖ్యమంత్రి చంద్రబాబును 'ఎక్స్' వేదికగా జగన్ ప్రశ్నించారు. 'మీ సిద్ధాంతం ప్రకారం చూస్తే ...రాష్ట్రంలో తమకు అన్యాయం జరిగిందని రోడ్డెక్కే ప్రతి రైతు,యువకుడు,నిరుద్యోగి,మహిళ ...వారికి అండగా నిలిచే వారంతా రౌడీలు తమకు అన్యాయం జరిగిందని రోడ్డెక్కే ప్రతి రైతు,యువకుడు, నిరుద్యోగి, మహిళ...వారికి అండగా నిలిచే వారంతా రౌడీలు,అసాంఘిక శక్తులేనా? మామిడి రైతులు కష్టాల్లో లేకపోతే...కిలోకి రూ.4 చొప్పున ప్రభుత్వం నుంచి ఇస్తామన్న ప్రకటన ఎందుకు చేశారు? బంగారుపాళ్యానికి నా పర్యటన ఖరారు కాగానే మీ వ్యవసాయ శాఖ మంత్రిని ఢిల్లీకి ఎందుకు పంపారు?ఏటా మే నెలలో పల్ప్ ఫ్యాక్టరీలను తెరుస్తుండగా,ఈ సారి నెల ఆలస్యంగా...అందులోనూ కొన్నింటినే ఎందుకు తెరిచారు? సరుకంతా ఒకేసారి వచ్చేలా చేయడం దోపిడీకి ఆస్కారం కలిగించినట్లు కాదా? మీరు ఇస్తానన్న రూ.4 ఎంతమంది రైతులకిచ్చారు?ఎంతమందికి రూ.8 చొప్పున ఫ్యాక్టరీలు చెల్లించాయి' అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రభుత్వం అణచివేత వైఖరిని వదులుకోవాలన్నారు.

# కానిస్టేబుల్ రాత పరీక్షా ఫలితాలు విడుదల

ఎపిఎస్‌ఎల్‌పిఆర్‌బి ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా

**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు కానిస్టేబుల్స్ నియామ కాల కోసం రాత పరీక్షలో 33,921 మంది ఎంపికైనట్లు పోలీసు రిక్రూ ట్మెంట్ బోర్డు రాజీవ్ కుమార్ మీనా తెలిపారు. గత నెల 1వ తేదీన నిర్వ హించిన ఈ పరీక్షకు మొత్తం 37,600 మంది హాజరవగా, వీరిలో పురుషులు 32,364 మంది, మహిళలు 5,236 మంది ఉండగా, ఎంపికైన వారిలో పురుషులు 29,211 మంది, మహిళలు 4,710 మంది ఉన్నారని గురువారం విడు దల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించగా విశాఖపట్నం కేంద్రంలో 10,354, కాకినాడ కేంద్రంలో 5,502, గుంటూరు కేంద్రంలో 7,323, కర్నూలు కేంద్రంలో 6,320, తిరుపతి కేంద్రంలో 4,417 మంది ఎంపికయ్యారని వెల్లడించారు. అభ్యర్థులు వారి మార్కుల జాబితాల కోసం షషష.రశ్రీజూత్జీ.బజూ.స్త్రశీఙ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. అభ్యర్థులు వారి ఒఎంఆర్ షీట్‌లను పరిశీలించు కునేందుకు ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఒఎంఆర్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 12వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతోపాటు రూ.వెయ్యి ఫీజు చెల్లించాలని తెలిపారు. వెరిఫికేషన్‌లో మార్కులు పెరిగితే చెల్లించిన ఫీజును అభ్యర్థికి వెనక్కి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాల వివరాలను ఎస్ఎంఎస్, ఇమెయిల్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు హెల్ప్ లైన్ 94414 50639 లేదా 91002 03323 నంబర్లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల లోపు సంప్రదించవచ్చని సూచించారు.

# నేడు విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహణ

**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈ నెల 12 శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరంలో దాదాపు 8 వేల రూపాయల విలువైన... మెమోగ్రఫీ ,గర్భాశయా స్కానింగ్ ,పాప్స్ మియర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు .వెంటనే రిపోర్టులు కూడా అందజేస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు హాజరై శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా వ్యవస్థాపకులు ఏపీయుడబ్ల్యుజె రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ పాల్గొంటారు ఎంతో ఉపయోగకరమైన ఈ శిబిరంలో విజయవాడ నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో పనచేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు జయరాజు,దాసరి నాగరాజు,ఎపీడబ్ల్యుయుజె నగర అధ్యక్ష, కార్యదర్శులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

# ర్యాపిడో డ్రైవర్లుగా మహిళలు అండగా నిలిచిన మెప్మా

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం ఉపాధి రంగంలో మహిళలు నిలదొక్కునేందుకు ఏపీ ప్రభుత్వ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటుంది.మోటారు వెహికిల్ రంగంలోను వారికి అండగా నిలుస్తోంది,మోటారు వాహనాలపై ప్రయాణికులను తీసుకుని వెళ్ళేందుకు వీలుగా వారికి రాయితీపై విద్యుత్తు బైక్‌లు,స్కూటీలుఅందిస్తోంది. ఆటో రిక్షాలను అందిస్తోంది. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు ఏర్పడినవే స్వయం సహాయక సంఘాలు వడ్డీ లేని రుణాలు ఇస్తూ స్వయం సమృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వాటిని మరింత బలోపేతం చేసి మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు సీఎం చంద్రబాబు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రధాన నగరాల్లో ఇప్పటికే మహిళలు ఈ ర్యాపిడో సేవల్లో ఉన్నారు. విజయవాడ, విశాఖలో 400 మంది చొప్పున లబ్ధిదారులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరించి 4 వేల 800 మందిని ర్యాపిడో నెట్‌వర్క్‌లో చేర్చడమే లక్ష్యమని అధికారులు చెబుతున్నారు. విజన్2047కు అనుగుణంగా మహిళలు అభ్యున్నతి సాధించేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందంటున్నారు. మెప్మాతో ర్యాపిడోను అనుసంధానం చేసి మహిళలకు 12 వేల వరకు సబ్సిడీ కింద విద్యుత్ వాహనాలు అందిస్తూ ఉపాధికి బాటలు వేశారు.సాధారణంగా ర్యాపిడో అంటేనే పురుష డ్రైవర్లు కనిపిస్తారు. కానీ ఇక్కడ మహిళా ర్యాపిడో డ్రైవర్లను చూడొచ్చు. రు. మెప్మాలో ఉన్న మహిళలకు మరింత అండగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అతివలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చేందుకు సబ్సిడీ కింద విద్యుత్ వాహనాలు అందించింది. కొందరికి స్కూటీలు, మరికొందరికి ఆటోలు పంపిణీ చేసింది. అంతేకాకుండా మెప్మాతో ర్యాపిడోను అనుసంధానం చేసింది. ర్యాపిడో యాప్‌ను ఉపయోగించడంపైనా శిక్షణ ఇచ్చారు. ర్యాపిడో సర్వీసులను మహిళలు నిర్వహించే విధంగా ఏపీ ప్రభుత్వం మెప్మా ద్వారా సహకారం అందిస్తోంది. వారికి డ్వాక్రా గ్రూప్ ద్వారా వాహనాలు తీసుకుంటే ద్విచక్రవాహనానికి రూ.12 వేలు, ఆటో తీసుకుని ర్యాపిడోకి వాడుతుంటే రూ.30 వేల సబ్సిడీ పొందవచ్చు.

# నర్సింగ్, బిఎస్సీ చదివిన ఎస్సీ యువతకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ

మంత్రి డాక్టర్ డోలాబాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** నర్సింగ్, బీఎస్సీ(ఎన్) చదివిన ఎస్సి నిరుద్యోగ యువతకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారంఆయన కార్యాలయం నుంచి ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎస్సి యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది మంత్రి తెలిపారు.నర్సింగ్, బివిలీ చదివిన ఎస్సి యువతకు రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు.. మొదటి విడతలో 150 మందికి శిక్షణ ఇచ్చి అనంతరం వారికి జర్మనీలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎస్సిల్లో చదువుకున్న ఏ ఒక్కరూ ఉద్యోగ,

ఉపాధి లేమితో ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం.ఎస్సిలను ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా మరింత బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు పాటుపడుతు న్నారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ అవకాశాన్ని నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# లోకాయుక్త జోక్యంతో లైబ్రరీ సెస్ వసూలు

తూ.గో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రూ.366.88 లక్షల చెల్లింపు

**కర్నూలు, జూలై 11, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల నుండి లైబ్రరీలకు రావలసిన సెస్ బకాయిలను లోకాయుక్త తీర్పు మేరకు చెల్లించారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సెస్ మొత్తం చెల్లించకపోవడంతో గ్రంథాలయాల అభివృద్ధికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. కె.సాంబశివరావు దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త విచారణ చేపట్టింది. అవిభక్త తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ స్థానిక సంస్థల నుండి రూ.366.88 లక్షల లైబ్రరీ సెస్ బకాయిలను గ్రంథాలయ సంస్థ తిరిగి పొందడంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త సంస్థ కీలక పాత్ర పోషించింది. 20072008 మరియు 2016 2017 మధ్య అనేక మున్సిపాలిటీలు, రాజమహేంద్రవరం, రామచంద్రాపురం, కాకినాడ, పిఠాపురం, తుని మరియు అన్ని గ్రామ పంచాయితీలు సేకరించిన లైబ్రరీసెస్ ను జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించటంలో విఫలమయ్యాయని ఫిర్యాదిదారుడు ఫిర్యాదు చేయటం జరిగింది. లోకాయుక్త సంస్థ జారీ చేసిన ఆదేశాలకు ప్రతిస్పందిస్తూ, జిల్లా కలెక్టరు విచారణలు నిర్వహించి బకాయిలు ఉన్నమాట వాస్తవమని అంగీకరిస్తూ అనేక నివేదికలను సమర్పించారు. లోకాయుక్త నిరంతర జోక్యం మరియు పర్యవేక్షణ కారణంగా, రాజమహేంద్రవరం, రామచంద్రాపురం, కాకినాడ, పిఠాపురం, తుని మున్సిపాలిటీలు మరియు పంచాయితీలతో సహా అన్ని స్థానిక సంస్థలు తన బకాయిల మొత్తం రూ.366.88 లక్షలు చెల్లించాయి. సంస్థగతంగా ఏర్పడిన అవకతవకలు నివారించడం, స్థానిక సంస్థల మధ్య జవాబుదారీతనాన్ని పెంపొందిచడంలో మరియు లైబ్రరీ సెస్ వంటి చట్టబద్ధమైన బాధ్యతలను నెరవేర్చటంలో లోకాయుక్త సంస్థ తన పాత్రను సమర్ధవంతగా సోషిస్తుంది. ప్రజాసేవలు అందించటంలో పారదర్శకత మరియు సమస్యలు పరిష్కరించడానికి ఈ సంస్థ తన నిబద్ధతను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసింది.

# వేగంగా దుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులు

- జగన్మాతకు భక్తుల జయనాదాలతో ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 11, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగిరం చేయాలని ఇఓ వికె శీనా నాయక్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శుక్రవారం నాడు అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన ఆలయంలోని నూతన యాగశాల, పోటు పనుల అభివృద్ధిని తెలుసుకుని పనులు త్వరితంగా చేయాలన్నారు. సమీక్షకు ముందు ఇఓ క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సమీక్షలో యాగశాల డోనర్ సంగా నరశింహారావు, ఆలయ ఇఇ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది, అన్ని వర్కుల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. వారికి శుక్రవారం భక్తబృందాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆషాడం సారెను సమరి ్పంచారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన 100బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమ ర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అన్న



మంత్రి కొల్లురవీంద్ర దంపతులకు వేదాశీర్వచనం అందిస్తున్న దృశ్యం



నిత్యాన్నపథకానికి దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

ప్రసాదాలు అందించారు. దుర్గమ్మవారికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు చీర, సారె, వెండిపళ్ళెంను శుక్రవారం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవ స్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన ఆళ్ళ శివారెడ్డి దంపతులు శుక్రవారం రు.1లక్ష విరాళాన్ని అందించారు. దాతకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవ స్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో పోలీసుల తనిఖీలు

గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**విజయవాడ జులై 11 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వేస్టేషన్‌లో కోరమాండల్ రైలు లో శుక్రవారం రైల్వే పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గంజాయితో ప్యాక్ చేసిన చాక్లెట్లను తీసుకెళ్తుండగా యువకుడిని అదుపు లోకి తీసుకున్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నట్టు రైల్వే డీఎస్పీ రత్నరాజు తెలిపారు. గంజాయిని చాక్లెట్ ఉండలుగా మార్చి రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని రైల్వే డీఎస్పీ రత్నరాజు తెలిపారు.

# ఉదయగిరిలో యువకుడు దారుణ హత్య

**ఉదయగిరి (నెల్లూరు), జూలై 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆల్ఫైర్ ఫంక్షన్ హాల్‌లో హామీద్ హత్య అతనిపై ఇద్దరు యువకులు ఇనపరాడులతో కత్తులతో దాడి చేయడంతో సంఘటన స్థలంలోనే హామీద్ అనే యువకుడు మృతి అనంతరం ఆల్ఫైర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహణ ఆర్థిక వ్యవహారంలో వివాదాలు. విచారిస్తున్న పోలీసులు.

# ప్రజల సమస్యలు తీర్చడానికే ఇంటింటి పర్యటన

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



గ్రామాల్లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, జూలై 11 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రజలను నేరుగా కలుసుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. శుక్రవారం కళ్యాణదుర్గం రూరల్ మండలం ఎర్రంపల్లి, నారాయణపురం గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందిన తీరు, గ్రామంలో నెలకొన్న సమస్యలు అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజలు నేరుగా కలుసుకొని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మంగళ హారతులు ఇచ్చి గజమాలలతో సత్కరించి తెలుగుదేశం పార్టీ పాలనలో తాము ఎంతో సౌకర్యంగా ఉన్నామని ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేయిస్తామని, కాలనీలో సీసీ రోడ్లు లేని చోట త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయించి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తలారి రంగయ్య పై మండిపడిన ఎమ్మెల్యే : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామాల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య విమర్శలపై ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. తనపై గాని తన సంస్థపై ఎలాంటి ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# కన్యాకుమారి ట్రైన్ లో విస్తృత తనిఖీలు

**రేణిగుంట జూలై 11 ప్రభాతవార్త** కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ శుక్రవారం రేణిగుంట రైల్వే స్టేషకు చేరుకుంది. అకస్మాత్తుగా పెద్ద సంఖ్యలో పోలీసులు రైలు బోగీలోకి ప్రవేశించారు. ఏం జరుగుతుందో అర్థం కాక ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి పర్యవేక్షణ నందు ఆర్పిఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో ఆర్పిఎఫ్, జి ఆర్ పి, లీగల్ టీం రైల్లో నిషేధిత వస్తువుల అక్రమ రవాణా పై తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. దీంతో ప్రయాణికులు కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. రైలు అన్ని భోగిలను నిశితంగా పరిశీలించారు. రేణిగుంటలో ప్రారంభమైన తనిఖీలు పాకాల వరకు రైల్లోనే ప్రయాణిస్తూ చేశారు. ఒక్క బ్యాగును కూడా వదిలిపెట్టకుండా క్షుణ్ణంగా వెతికారు. అనుమానితులను ప్రశ్నించారు. అంతకుముందు రేణిగుంట రైల్వే స్టేషన్ ఉన్న ప్రయాణికుల బ్యాగులను చెక్ చేశారు. తనిఖీల్లో భాగంగా డాగ్ స్క్వాడ్ ను వినియోగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ రైళ్లలో గంజాయి తదితర మత్తు పదార్థాలు, గ్యాస్ సిలిండర్లు, పేలుడు పదార్థాలు, పెట్రోలు, కిరోసిన్, డీజిల్ లాంటి మండే పదార్థాలు, రవాణా చేయకూడదన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆర్ జి టి 4. కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.

# ఎస్వీయూలో రూసా స్ట్రాటజిక్ సమీక్షా సమావేశం

**తిరుపతి విద్య, జూలై 11 ప్రభాతవార్త:** రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ పథకం కింద జరుగుతున్న ప్రాజెక్టుల పురోగతిని అంచనా వేయడానికి ఒక వ్యూహాత్మక సమీక్షా సమావేశం శుక్రవారం తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఛాంబర్‌లో జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ఆచార్య కె.రామ మోహనరావు ఈ సమావేశానికి హాజరై విశ్వవిద్యాలయ అధికారులతో మాట్లాడారు.రూసా పనుల అమలును వేగవంతం చేయాలని విశ్వవిద్యాలయాన్ని కోరుతూ,రూసాను సంస్థ ప్రయోజనం కోసం పూర్తిగా ఉపయోగించాల్సిన అవసరాన్ని చెబుతూ ఆయన అనేక విలువైన సూచనలు మరియు అంతర్దృష్టులను అందించారు.యస్వీయూ దాని మౌలిక సదుపాయాలు,

విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.ఉపకులపతి ఆచార్య అప్పారావు ప్రస్తుత రూసా సంబంధిత కార్యకలాపాలు,క్యాంపస్‌లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సమావేశానికి వివరించారు.

# ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి సత్య కుమార్ యాదవ్



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ధర్మవరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**అనంతపురం, జూలై 11 ప్రభాతవార్త బ్యూరో** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గంలోని శివనగర్‌లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, రోగులతో నేరుగా సంభాషించి, కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. కేంద్ర పనితీరును పరిశీలించి, వారి సేవాపరమైన అంకితభావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కుటుంబ నియంత్రణ, సంతానోత్పత్తి, పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపుదల అవసరమని పేర్కొన్నారు. యువతకు సరైన సమాచారం, ఆరోగ్య సంరక్షణ సదుపాయాల అందుబాటుతో వారి భవిష్యత్తు మెరుగవుతుందని నొక్కిచెప్పారు. జనాభా గణాంకాల కంటే మానవ అస్తిత్వం, శ్రేయస్సు ముఖ్యమన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా మేము నడుస్తున్నామన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రం ప్రజలకు సాధికారత కలిగించే వేదికగా మారాలని, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసి, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం సిబ్బంది అంతా నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్‌లో తిరుపతిలో క్రెడాయి ప్రాపర్టీ ఎక్స్‌పో

- బ్రోచర్లను ఆవిష్కరించిన తుడ ఛైర్మన్, క్రెడాయి కార్యవర్గం

**తిరుపతి,జూలై 11ప్రభాతవార్త:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌ఫో 2025 సెప్టెంబర్ 5,6,7తేదీల్లో జరగనుంది. ఈ ఎక్స్‌ఫోకు సంబంధించి కార్యక్రమాల ప్రాధాన్యత బ్రోచర్లు తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, క్రెడాయ్ కార్యవర్గం ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను క్రెడాయ్‌లో ఒక సభ్యుడని,

నేడు తుడ ఛైర్మన్ హోదాలో ఈ కార్యక్రమంలో పాల్గోనడం ఆనందంగా ఉందన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో స్థిరపడాలని, స్థిరనివాసం ఏర్పరచుకోవాలని ఇతర ప్రాంతాల వాసులు అధికంగా సుముఖత చూపుతుంటా రన్నారు. ముఖ్యంగా విల్లాస్, డూప్లెక్స్‌హౌస్, అపార్టుఎమంట్లు అధికమవుతున్న సందర్భంలో క్రెడాయి లాంటి నమ్మకమైన సంస్థ ప్రజల అవసరాలను గుర్తించి,నిర్మాణాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

# డ్రాపవుట్ చిల్డన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ బత్తుల పద్మావతి

**ఆత్మకూరు (నెల్లూరు), జూలై 11, ప్రభాతవార్త :** రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ బత్తుల పద్మావతి ఆత్మకూరులోని ఎపిఆర్ఇఐఎస్ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె ముందుగా విద్యార్థులతో ముఖా ముఖి సంభాషించారు. వారి నుండి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్స్, విద్యార్థుల అటెండెన్స్‌ను , ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాపవుట్ చిల్డ్రన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక బాల బాలికలు తప్పనిసరిగా స్కూల్ జీవితాన్ని అనుభవించాలని దానికి సిబ్బంది చేయాలని ప్రిన్స్‌పాల్‌ను ఆదేశించారు.మెనూ రిజిస్టర్ ప్రనకారం ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించినా, వారి హక్కులకు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు. పాఠశాల తరగతి గదులు , ప్రాంగణం అపరిశుభ్రంగా ఉందని పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిసి హక్కుల సాధనకు జూలై 20న ఛలోఢిల్లీ

**విజయవాడ, జూలై 11, ప్రభాతవార్త :** దేశంలో 50శాతం పైగా వున్న బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించి బిసి ల హక్కుల సాధనకు జూలై 20న ఛలో ఢిల్లీ కి తరలిరావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డా లగుడు గోవిందరావు పిలుపునిచ్చారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జూలై 21న జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిసిల జనగణన, కులగణన కూడా చేపట్టాలనిన్నారు.

12-7Pg5.qxd:12-7Pg5.qxd 1/1/02 6:07 AM Page 1



# రూ.40వేలకు పెరిగిన వీసా ఫీజులు

## ట్రంప్ 'బ్యూటిఫుల్ బిల్' భారతీయులకు పెంచిన భారం



**న్యూఢిల్లీ, జూలై 12:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చాక అమలుకు తెచ్చిన వన్ బిగ్ బ్యూటిఫుల్‌బిల్ తో ఇపుడు వీసా సమీకృత ఫీజు 250 డాలర్లుగా ఖర్చవుతున్నది. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా కేటగిరీలకు ఈ ఫీజులు వర్తిస్తాయి. భారత్ నుంచి ఎక్కువగా పర్యాటక వీసాలకే దరఖాస్తులు వస్తున్నాయి. టూరిస్టు, ఉన్నత విద్య, ఉద్యోగం వంటి వాటికి వచ్చే దరఖాస్తులకు 2026నుంచి మరింత భారం అవుతున్నాయి. 16వేల ఫీజు కట్టే వీసా ఇపుడు 40 వేల రూపాయలకు పెరిగింది. ప్రస్తుత వీసా ఫీజులకు అదనంగా 21,400 రీఫండ్‌కు వీలుకాని సర్‌ఛార్జిగా ఉంటుంది. ఇక ప్రతి వీసా జారీ సమయంలో ఈమొత్తం చెల్లించాల్సిందే. 2026నుంచి అమలులోకి వస్తుంది. ఈ ఫీజును ద్రవ్యోల్బణం ఆధారంగా నిర్ణయిస్తారు. వినియోగరంగ ధరలసూచీ ఆధారంగా ఈ ఫీజు నిర్ణయం అవుతుంది. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలు అంటే బి-1/బి-2 అంటే టూరిస్టు, బిజినెస్ వీసాలు, ఎఫ్ అండ్‌ఎం స్టూడెంట్ వీసాలు, హెచ్1బి వర్క్ వీసాలు, జె అంటే ఎక్స్ఛేంజి విజిటర్ వీసాలకు ఈ మొత్తం అన్వయిస్తారు. కేవలం దౌత్యపరమైన వీసా హోల్డర్లు మాత్రమే అంటే కేటగిరి ఎ, కేటగిరి జిలకు మినహాయింపు ఉంది. టెక్ నిపుణులు, విద్యార్థులు, పర్యాటకులు, బిజినెస్ ట్రావెలర్లకు ఈ అదనపు మొత్తం విధిగా చెల్లించాల్సిన పరిస్థితులు వచ్చాయి. ప్రస్తుతం యుఎస్ బి-1/బి వీసాకు 185 డాలర్లు అంటే 15,800 ఖర్చవుతోంది. వీసా ఇంటిగ్రిటీ ఫీజుకింద ఇతర మైనర్‌ఫీజులు అంటే -94 ఫీజు 24 డాలర్లు, ఇఎస్‌టిఎ ఫీజు 13 డాలర్లు మొత్తం వ్యయం 472 డాలర్లు అంటే భారత కరెన్సీలో 40,502 రూపాయలు చెల్లించుకోవాలి. ప్రస్తుత వీసా వ్యయంకంటే రెండున్నర రెట్లు ఎక్కువ భరించాల్సి వస్తోంది. విద్యార్థులు, ఉద్యోగులు విఈసాలు ఎఫ్ లేదా హెచ్1బి వ్యయాలు కూడా భారీగాపెరుగుతున్నాయి. కొన్ని ప్రత్యేకపరిస్థితుల్లో మినహా ఈ ఫీజు రద్దుకాదు, తగ్గింపు ఉండదు. అన్ని వీసా నిబంధనలు భర్తీచేయాలి. వీసా గడువుకు ఐదురోజులుముందే అమెరికాను విడిచి వెళుతున్నట్లు ప్రకటించాలి. లేదా చట్టపరంగా వారి బసను పొడిగించుకున్నట్లు స్పష్టం చేయాలి. అప్పుడే రీఫండ్‌కు అర్హులవుతారు. యుఎస్ డిపార్టుమెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ ఈ విధానాలను పర్యవేక్షిస్తుంది. అంతేకాకుండా ఈ కొత్తబిల్లులు విదేశీ జమలు అంటే అమెరికాలో ఉన్న విదేశీయులు వారి సొంతదేశాలకు పంపించే జమలపై ఒకటిశాతం సుంకం చెల్లించాలన్న నిబంధనను కూడా అమలుకు వచ్చింది.



## 9 నెలలుగా ఇంట్లోనే శవంగా.. నటి మృతి కేసులో సంచలనం!

**ఇస్లామాబాద్, జూలై 11:** దయనీయస్థితిలో శవమై కనిపించిన పాకిస్థాన్ నటి కేసులో కీలక విషయం వెల్లడైంది. ఆమె తొమ్మిది నెలల క్రితమే ఇంట్లో చనిపోయి ఉండొచ్చని తెలుస్తోంది. గుర్తుపట్టలేని విధంగా కుళ్లిపోయిన ఆమె మృతదేహాన్ని కరాచీలోని అపార్ట్‌మెంట్‌లో మంగళవారం పోలీసులు గుర్తించారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం పాక్‌కు చెందిన ఆ నటి పేరు హుమైరా అస్ఘర్ అలీ. లాహోర్‌కు చెందిన ఆమె ఏడేళ్ల క్రితం కరాచీకి వచ్చి, ఒక ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. చాలా అరుదుగా మాత్రమే ఆమె కుటుంబసభ్యుల వద్దకు వెళ్లేవారు. కొన్ని నెలలుగా ఆమె అద్దె కట్టడం లేదని ఆ ఇంటి యజమాని ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు అపార్ట్‌మెంట్‌కు వెళ్లి చూడగా ఆమె మృతి చెందిన విషయం బయటపడింది. పూర్తిగా కుళ్లిపోయి,ఎముకలు బయటపడిన స్థితిలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా ఆమె తొమ్మిది నెలల క్రితమే ప్రాణాలు కోల్పోయి ఉంటారనిప్రాథమికంగా అంచానా వేస్తున్నారు. 'ఆమె గతేడాది అక్టోబరులో చివరి ఫోన్ కాల్ చేసింది. అద్దె ఇంటికి దగ్గర్లోని వారు ఆ సమయంలోనే ఆమెను చూశామని చెప్పారు' అని పోలీసు అధికారులు వెల్లడించారు. బిల్లులు చెల్లించకపోవడంతో ఆమె ఫ్లాట్‌కు ఆ నెలలోనే ఎలక్ట్రిసిటీ నిలిపేసి ఉండొచ్చన్నారు. ఆ ఇంట్లో ఆహారమంతా పాడైపోయింది. కొన్ని వస్తువులు తుప్పుపట్టాయి. నటి ఉంటున్న అంతస్తులో ఉన్న మరో ఫ్లాట్ కూడా ఖాళీగా ఉండటంతో మృతదేహం నుంచి వచ్చిన దుర్వాసనను ఎవరూ గుర్తించలేకపోయారు. కొంతమంది ఫిబ్రవరిలో ఆ అంతస్తుకు వచ్చినా.. అప్పటికే కొన్ని నెలలు కావడంతో ఎవరికీ దుర్వాసన రాలేదు. మూడు రోజు క్రితం ఆమె మృతదేహాన్ని గుర్తిస్తే దానిని తీసుకెళ్లడానికి కుటుంబసభ్యులు నిరాకరించడం గమనార్హం. చివరకు ఆమె సోదరుడు అందుకు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఒక యేడాదిన్నరగా ఆమె తమ వద్దకు రాలేదని నటి సోదరుడు చెప్పారు. కాగా.. మృతికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. లాహోర్ చెందిన హుమైరా 2015లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు.పలు టెలివిజన్ షోల్లో కనిపించారు.జలేబి (2015), లవ్ వ్యాక్సిన్ (2021)చిత్రాలు చేశారు. 2022లో వచ్చిన తమాషా రియాల్టీ షోతో పాపులరయ్యారు.

# కుమార్తెపై దీపక్ ఎందుకు కాల్పులు జరిపినట్లు?

## టెన్నిస్ అకాడమీయే కాల్పులకు మూలకారణమా?

### నేరం అంగీకరించిన టెన్నిస్‌స్టార్ తండ్రి దీపక్‌యాదవ్



**గురుగ్రామ్, జూలై 12:** లగ్జరీ ఫామ్‌హౌస్, నెలకు 17లక్షలకుపైగా ఆదాయం ఉన్న వ్యక్తి తన కుమార్తెను తానే స్వయంగా ఎందుకు కాల్చి చంపారన్న వార్తలు ఇపుడు నగరంలో చక్కర్లు కొడుతున్నాయి. 25 ఏళ్ల టెన్నిస్‌ప్లేయర్ రాధికా యాదవ్‌ను కన్నతండ్రే కాల్చిచంపేసిన ఉదంతం అందరినీ కలవరపరిచింది. గురుగ్రామ్‌లోని సుశాంత్‌లోక్ ప్రాంతంలో అత్యంత లగ్జరీ ఇంటిలో రాధికా కుటుంబం నివసిస్తోంది. దీపక్‌యాదవ్(49) తానే హత్యచేసినట్లు అంగీకరించాడు. ఐదు రౌండ్లు కాల్చాడు. కిందిఅంతస్తులో ఉన్న రాధిక మేనమామ వెంటనే పైకి చేరుకునే సరికి కిచెన్‌లో రక్తపుమడుగులో ఉన్న రాధికాను తన కారులో పక్కనే ఉన్న ఆసియా మారింగో ఆసుపత్రికి తరలించారు. కాని వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయిందని ధృవీకరించడంతో వర్ధమాన టెన్నిస్ తార ఒకటి రాలిపోయి నట్లయింది. దీనికంతటికి సొంతవూరు వజీరా బాద్‌లో ఆయనకు లెక్కకుమించిన ఆస్తులున్నాయి. లగ్జరీ ఫామ్‌హౌస్‌కూడా ఉంది. నెలకు 18 లక్షల వరకూ ఆదాయం వస్తున్నా తాను కూతురు సంపాదనపైనే ఆధారపడి బతుకుతున్నట్లు చెడు ప్రచారం జరగడంతో భరించలేకపోయినట్లు పోలీసులకు తెలిపాడు. అయితే ఇది నిజం కాదని ఆయనకు అంతకుమించిన ఆస్తులే ఉన్నా యని గ్రామస్తులు చెపుతున్నారు. అలాగే తాను సొంతంగా ఉంచుకున్న తుపాకి సంపన్నులు మాత్రమే వినియోగించగలరని దాని లైసెన్స్ కూడా ఆషామాషీగా ఏమీ రాదని చెపుతున్నారు. రాధికా సెక్టార్ 57లో ఒక టెన్నిస్ అకాడమీని కూడా నిర్వహిస్తోంది. ఈ అకాడమినీ, టెన్నిస్‌కు వెంటనే పుల్‌స్టాప్ పెట్టాలని దీపక్ రాధికపై ఒత్తిడి తెచ్చినా పట్టించుకోలేదు. ఇదేక్రమంలో ఇద్దరిమధ్య జరిగిన వాగ్వాదంలో కోపం పట్టలేక కాల్పులు జరిపినట్లు ఒప్పుకున్నాడు. అయితే కూతురు అంటే అమితమైన ప్రేమ. రెండులక్షల విలువైన టెన్నిస్ రాకెట్లు కూడా కొనితెచ్చాడు. ఆమె కోసం ఏదైనా చేసేందుకు వెనుకాడని దీపక్ స్వయంగా ఈపనికి ఎలా పాల్పడ్డారన్నది అంతు బట్టకుండా ఉంది. ఈ పరిణామాల క్రమంలోనే దీపక్ కూతురిపై కాల్పులు జరిపినట్లు తేలింది. ప్రస్తుతం 14రోజుల జ్యుడిషియల్ కస్టడీలో కొనసాగుతున్నాడు.

# పాకిస్థాన్ దాడుల్లో భారత్‌కు ఎలాంటి నష్టం జరగలేదు

## అందుకు ఒక్క ఆధారమైనా చూపాలి

### విదేశీ మీడియాకు సవాల్ విసిరిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్



**న్యూఢిల్లీ, జులై 11:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాల్ విసిరారు. చెన్నైలోని ఓ కార్యక్రమానికి హాజరైన దోవల్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తా సంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను దోవల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది, ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అత్యంత ఖచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ భారత్‌కు నష్టం జరి గినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానిం చారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్న గీతకూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్య లను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని దోవల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్ -30 ఎంకెఐ యుద్ధవిమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు.
పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలి స్టిక్ క్షిపణులను భారత బలగాలు గగనతల రక్ష ణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థవం తంగా పేల్చివేశాయని తెలిపారు.

# కిట్టీపార్టీలతో కోట్లు కొల్లగొట్టిన మహిళ



**బెంగళూరు, జూలై 11:** బెంగళూరులో కిట్టీ పార్టీల పేరుతో ఓ మహిళ తన సోషల్ మీడియా స్నేహితులను రూ. 5 కోట్లు మోసం చేసింది. 49 ఏళ్ల సవిత అనే మహిళ బంగారు దిగుమతులు, అధిక రాబడి పెట్టుబడుల పేరుతో ఆకర్షణీయమైన వల విసిరి తన స్నేహితుల నుండి రూ. 5 కోట్లకు పైగా మోసం చేసిందని ఆరోపణలు రావడంతో ఆమెను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, నగరంలోని బసవేశ్వరనగర్ ప్రాంతంలోని కిర్లోస్కర్ కాలనీకి చెందిన సవిత అనే ఈ మహిళ తన స్నేహి తురాళ్లతో తరచూ కిట్టీ పార్టీలు నిర్వహించేది. ఈ పార్టీలలో ఆమె తాను విదేశాల నుంచి తక్కువ ధరకు బంగారం దిగుమతి చేసుకుంటా నని చెప్పేది. అంతేకాకుండా, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే వారి డబ్బును రెట్టింపు చేస్తానని ఆకర్షణీయమైన పథకాలను వారికి వివరించేది. ఆమె మాటలను నమ్మిన చాలామంది మహిళలు పెద్ద మొత్తంలో డబ్బును సవితకు ఇచ్చారు. మొదట్లో కొందరికి కొద్ది మొత్తంలో లాభాలు కూడా చూపించడంతో ఆమె మాటలను అందరూ గుడ్డిగా నమ్మారు. అయితే, కొంతకాలం తర్వాత సవిత ఎవరికీ డబ్బు తిరిగి ఇవ్వకుండా దాటవేస్తూ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల నుండి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో సవిత చాలా మందిని ఇదే తరహాలో మోసం చేసిందని తేలింది. ఆమె కేవలం కిట్టీ పార్టీలలో పాల్గొనే మహిళలనే కాకుండా, తన ఇతర స్నేహితులు మరియు బంధువులను కూడా నమ్మించి మోసగించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో, పోలీసులు సవితను మరియు ఈ మోసంలో ఆమెకు సహకరించిన మరొక వ్యక్తిని అరెస్టు చేశారు. వారిని స్థానిక కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి ఐదు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. పోలీసులు ప్రస్తుతం వారి నుండి మరింత సమాచారం రాబట్టే ప్రయత్నంలో ఉన్నారు. మోసపోయిన వారి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.



# కొత్త పార్టీ పెట్టిన లాలూ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్

**పాట్నా,జూలై 11:** బీహార్ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. సొంత పార్టీ ఆర్జేడీ నుంచి బహిష్కరణకు గురైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తేజ్‌ప్రతాప్ యాదవ్ తండ్రి లాలు ప్రసాద్ యాదవ్‌కు షాకిచ్చారు. కొత్త పార్టీ బ్యానర్‌పై మహువాలో ర్యాలీ నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయబోతున్నట్టు సంకేతాలిచ్చారు. పార్టీతో విభేదాల అనంతరం తొలిసారి నిర్వహించిన ఈ ర్యాలీలో తేజ్ ప్రతాప్ మద్దతుదారులు ఆకుపచ్చ, తెలుపు రంగుల్లో ఉన్న జెండాను పట్టుకున్నారు. దానిపై 'టీమ్ తేజ్ ప్రతాప్' అని రాసి ఉంది. తన మాజీ నియోజకవర్గమైన మహువాలో రోడ్‌షోకు నాయకత్వం వహించిన తేజ్ ప్రతాప్ తన సిగ్నేచర్ గ్రీన్ క్యాప్ ధరించారు. అక్కడ మద్దతుదారుల నుంచి ఆయనకు హృదయపూర్వక స్వాగతం లభించింది. తాను ఒకరి నియంత్రణ కింద పనిచేయబోనని చెప్పిన తేజ్ ప్రతాప్ ప్రజల నిర్ణయానికి అనుగుణంగా తన తర్వాతి నిర్ణయం ఉంటుందని చెప్పారు. ప్రజలు ఏది కోరితే అదే చేస్తానని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలని ప్రజలు కోరితే అక్కడి నుంచి పోటీ చేస్తానని వివరించారు. తేజ్ ప్రతాప్ 2015 అసెంబ్లీ ఎన్నికలతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తాజాగా ఆయనను ఆరేళ్లపాటు పార్టీనుంచి బహిష్కరిస్తూ ఆయన తండ్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా, అనుష్క యాదవ్ అనే మహిళతో ఉన్న ఫొటోలను షేర్ చేసిన తేజ్‌ప్రతాప్ ఆమెతో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు తెలిపారు. అయితే ఆ తర్వాత ఆ ఫొటోలను డిలీట్ చేశారు. తన ఫేస్‌బుక్ హ్యాక్ అయిందని పేర్కొన్నారు. అయితే, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దీనిని తీవ్రంగా పరిగణించిన లాలుప్రసాద్ తన పెద్దకొడుకుతో ఉన్న అన్ని సంబంధాలను తెంచుకున్నట్టు ప్రకటించారు.

## యువ ప్రేమజంటపై గ్రామస్తుల కర్కశం

# నాగలికట్టి కొడుతూ పొలం దున్నించిన వైనం



**రాయగడ,(ఒడిశా), జూలై 11:** ప్రేమ వివాహం చేసుకున్న ఒక యువ జంటపై ఆగ్రామ పెద్దలు అమానుషంగా ప్రవర్తించారు. నాగలికి ఎద్దుల్లాగా కట్టి కర్రలతో కొడుతూ వాళ్లతో పొలం దున్నిస్తూ వారిని చితక బాదారు. ఆపై పాప పరిహారం అంటూ గుడిలోను చిత్రహింసలకు గురిచేసారు. ఇందుకు సంబంధించిన విడియో వైరల్ కావడంతో పోలీసులు రంగప్రవేశం చేసారు. రాయగడజిల్లాలోని కంజమజ్జిరా గ్రామంలో జరిగిన ఈసంఘటనలో గ్రామానికి చెందిన యువకుడు యువతి చాలాకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలను ఒప్పించి ఇటీవలే వివాహం చేసుకున్నారు. అయితే ఈ వివాహానికి ఊరిపెద్దలు కొందరు అభ్యంతరం వ్యక్తం చేసారు. అయితే ఈ ఇద్దరూ వరుసకు బంధువులే అయినప్పటికీ గ్రామ ఆచారం ప్రకారం ఈ తరహా వివాహం అపచారమని చెపుతూ ఈ శిక్షను విధించారు. తొలుత వీళ్లతో పొలం దున్నడం పేరిట హింసించిన కొందరు ఆపై గుడికి తీసుకెళ్లి పాపపరిహారంపేరిట ప్రత్యేక పూజలు చేయించారు. ఈమొత్తం ఉదం తాన్ని గ్రామయువకులు విడియోతీసి సోషల్ మీడియాలో పోస్టుచేసారు. పోలీస్ సూపరిం టెండెంట్ ఎస్.స్వాతికుమార్ మాట్లాడుతూ శుక్రవారం ఒక బృందం గ్రామానికి వెళ్లిందని, కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# సంక్షిప్తంగా..

## వంతెన ప్రమాదంలో 20కి పెరిగిన మృతులు



**అహ్మదాబాద్, జూలై 11:** ఆనంద్‌జిల్లాలోని పద్రా తాలూకాలో మహిసాగర్‌నదిపై ఉన్న గంభీర వంతెన కూలిన సంఘటనలోమ ృతుల సంఖ్య 20కి పెరిగింది. ఈ ప్రమాదంలో ఐదునుంచి ఏడు వాహనాలు నదిలోకి పడిపోవడంతో నదిలో కొట్టుకునిపోయారు. ఇప్పటికీ ఇద్దరి ఆచూకీ తెలియడంలేదని సహాయక బృందాలు తెలిపాయి. ఇప్పటికే చనిపోయిన వారిగ్రామాల్లో విషాదఛాయలు కొనసాగుతున్నాయి. పార్టీల వారీగా ఈ సంఘటన రాజకీయ రంగుపులుముకుంది. అయితే పురజనులు మాత్రం పార్టీల వైఖరిని తూర్పారబడుతున్నారు. ప్రజాపనుల శాఖకు చెందిననలుగురు ఇంజినీర్లను ప్రాథమిక నివేదిక ఆధారంగా సస్పెండ్ చేసారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ స్వయంగా ప్రజాపనుల శాఖను నిర్వహిస్తున్నారు. ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు. 30రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీచేసారు.

## కోయంబత్తూరు పేలుళ్ల ఉగ్రవాది 27యేళ్ల తరువాత పట్టివేత



**హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:** తమిళనాడులోని కోయంబత్తూరులో 1998లో జరిగిన పేలుళ్ల ఘటనలో నిందితుడుగా వున్న ఐఎస్ఐ ఉగ్రవాది 27ఏళ్ల తరువాత పోలీసులకు చిక్కాడు. నాటి ఘటనలో 58 మంది మరణించగా 250 మందికి పైగా ప్రజలు గాయపడ్డారు. బిజెపి అగ్రనే తలు పాల్గొన్న ఈ సభను ఐఎస్ఐ ఉగ్రవాదులు టార్గెట్ చేయడంతో జరిగిన పేలుళ్లు దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ పేలుళ్ల కేసులో దాదా పు అందరు నిందితులు పట్టుబడగా సీరియల్ కిల్లర్‌గా పేరుగాంచిన సాదిక్ రాజా అలియాస్ టైలర్ రాజా (48)ను బెంగళూరులోని విజయపురలో తమిళనాడు ఉగ్రవాద వ్యతిరేక బృందం, కోయంబత్తూరు పోలీసులు, కర్ణాటక పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి శుక్రవారం అరెస్టు చేశారు.

## హిందూస్థాన్ యూనిలీవర్‌కు తొలిసారి మహిళా సిఇఒగా ప్రియా నాయర్

**ముంబయి,జూలై 11:** హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు తొలిసారి మహిళ నాయకత్వం వహించబోతున్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రియా నాయర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన విషయం తెలి సిందే. ఈ నియామకం ఆగస్టు 1 నుంచి అమ ల్లోకి రానున్నది. ప్రస్తుతం సీఈఓగా ఉన్న రోహిత్ జావా వ్యక్తిగత కారణాలరీత్యా జులై 31తో తనబాధ్యతల నుంచితప్పుకొంటున్నారు. ఆపై ప్రియా నాయర్ సంస్థను నడిపించనున్నారు. ఈ పదవిలో ఐదేళ్లపాటు కొనసాగుతారు. ఒక మహిళను ఎండీ, సీఈఓ పదవిలో నియమించడం హెచ్‌యూఎల్ చరిత్రలో ఇదే మొదటిసారి.

## హోటల్ సిబ్బందిని కొట్టిన ఎమ్మెల్యేపై కేసు నమోదు




**ముంబయి, జూలై 11:** మహారాష్ట్రలో శివసేన షిండేవర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌పై కేసు నమోదైంది. ఓ హోటల్ కార్మికుడిపై దాడి కేసులో ముంబై పోలీసులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ముంబై చర్చిగేట్‌లోని ఎమ్మెల్యేల క్యాంటీన్‌లో తనకు వడ్డించిన ఆహారం రుచిగా లేదని, కుళ్లిపోయిందని ఆరోపిస్తూ క్యాంటిన్ కార్మికుడు, మేనేజర్, ఇతర సిబ్బందిపై పిడిగుద్దులు కురిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ఇటీవలే సోషల్ మీడియాలో వైరల్ కాగా ఎమ్మెల్యే తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమైంది. మహారాష్ట్ర అసెంబ్లీ, విధాన సభలో ఈ అంశాన్ని ప్రతిపక్షాలు, శివసేన (ఉద్ధవ్) వర్గం లేవనెత్తాయి. ఇక ఈ ఘటనపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ ఈ విషయంపై విచారణ జరిపి పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత ఎమ్మెల్యేపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## పాక్‌లో పంజా విసిరిన బలోచ్ తిరుగుబాటుదారులు!

**ఇస్లామాబాద్, జూలై 11:**పాకిస్థాన్‌లో బలోచ్ రెబల్స్ చెలరేగిపోతున్నారు. తాజాగా దక్షిణ బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో పలు వాహనాలపై దాడి చేసి తొమ్మిదిమందిని కాల్చి చంపారు. ముందుగా గురువారం సాయంత్రం పలు బస్సులను ఆపి వీరిని కిడ్నాప్‌చేశారు. తర్వాత సమీపంలోని పర్వతాల్లోకి వారిని తీసుకెళ్లి హత్య చేసినట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. అర్ధరాత్రి వారి మృతదేహాలు బయటపడినట్లు గవర్నమెంట్ అధికారి ఒకరు తెలిపారు.

## ప్రైవేట్‌రూమ్‌లో ఎమ్మెల్యే.. పక్కనే క్యాష్‌తో బ్యాగ్

# శివసేన వైరల్ చేసిన విడియో



**ముంబయి,జూలై 12:** మహారాష్ట్ర మంత్రి సంజయ్ శిర్సత్ వివాదంలో చిక్కుకున్నారు. ఒక ప్రైవేటురూమ్‌లో ధూమపానంచేస్తూ హాఫ్ డ్రెస్‌లో ఉన్న ఆతడి విడియో బైటకివచ్చింది. అంతేకాకుండా అదే ప్రైవేటు రూమ్‌లో ఒక బ్యాగ్ నిండా క్యాష్ కూడా ఉందన్న ప్రచారం హోరెత్తింది. అంతకు ఒకరోజుముందే ఆయనకు ఆదాయపు పన్ను శాఖనోటీసులు జారీచేసారని చెప్పారు. తన ఆస్తులు ఒక్కసారిగా పెరగడంలో ఉన్న మూలాలు చెప్పాలని, 2019నుంచి 2024 అసెంబ్లీ ఎన్నికలనాటికి ఆస్తులు భారీగా కూడబెట్టారని రాబడులకు మూలం చెప్పాలని ఐటిశాఖ నోటీసులు పంపించింది. థాకరే శివసేన నేత సంజయ్‌రౌత్ ఈ విడియోను పోస్టు చేసారు. అసహాయతకు చిరునామా ఫడ్నవిస్ అని ఆపోస్టుకు ట్యాగ్‌లైన్‌జోడించారు. ఇంకెలా ఎంతమంది కూటమిలో ఉన్నారో పాపం ఫడ్నవిస్ అని సానుభూతిని ప్రకటించారు. సామా జిక న్యాయశాఖమంత్రి సంజయ్ శిర్సత్ తన బెడ్‌కు పక్కనే ఉన్న బ్యాగ్‌నిండా దస్తులే ఉన్నాయని, రౌత్ చెపుతున్నట్లు క్యాష్‌లేదని అన్నారు. ఔరంగాబాద్ వెస్ట్‌స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శిర్సత్ డిప్యూటిసిఎం ఏక్‌నాథ్‌షిండే వర్గానికి ఎందినవారు. ఈ సోషల్‌మీడియా వైరల్‌కావడానికి ఒకరోజు ముందే ఆయనకు ఆదాయపుపన్నుశాఖ నోటీసులు జారీచేసిందని ఆయనే స్వయంగా ప్రకటించారు. తన వ్యక్తిగత ఆస్తులు గడచిన ఐదేళ్లలో ఒక్కసారిగా భారీ వృద్ధిని ఎలాసాధించాయో చెప్పాలంటే ఐటి నోటీసులు జారీ చేసారు. కొందరు వ్యక్తులు ఆదాయపు పన్ను శాఖకు తనపై ఫిర్యాదులు చేసారని అందువల్లనే తనకు నోటీసు వచ్చిందని ఆయన అన్నారు. తానేమీ భయపడనని నోటీసులకు స్పందిస్తానని, అయితే కొంత గడువు కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు. తానేమీ తప్పులు చేయలేదని, సరైన స్పందనే ఇస్తానని శిర్సత్ చెప్పుకొచ్చారు.

# బీహార్ ఎన్నికలు హైజాక్‌కు బిజెపి కుట్ర

## ఒడిశాలో కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ



**భువనేశ్వర్,జూలై 11:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పుల చెరిగారు. మహారాష్ట్రలో చేసినట్లుగానే త్వరలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బిజెపి యత్నిస్తోందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు ఈ చర్యను అడ్డుకుంటాయని చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎన్నికల సంఘం తమ విధులను నిర్వర్తించడం లేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పుల చెరిగారు. మహారాష్ట్రలో చేసినట్లుగానే త్వరలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బిజెపి యత్నిస్తోందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు ఈ చర్యను అడ్డుకుంటాయని చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వంలో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎన్నికల సంఘం తమ విధులను నిర్వర్తించడం లేదని, బిజెపికి ప్రయోజనాలు చేకూర్చేందుకు పని చేస్తుందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐదుగురు పెట్టుబడిదారుల కోసం పనిచేస్తుందేకానీ నిరుపేద ప్రజల కోసం పనిచేయట్లేదు. జల్, జమీన్, జంగల్ (నీరు, భూమి, అడవి) ఎప్పటికీ గిరిజనులకు సొంతం. అటవీ హక్కు పట్టాలను గిరిజనులకు ఒడిశా ప్రభుత్వం ఇవ్వడం లేదు. పెసా, ట్రైబల్ బిల్లులను గిరిజనుల కోసం కాంగ్రెస్ తీసుకువచ్చింది. వాటిని అమలు చేసి గిరిజనుల భూమి వారికే దక్కేలా చేస్తాం. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం, గత పాలకులైన బిజెడి వారిలాగే ఒడిశాను దోచుకుంటున్నదని రాహుల్ గాంధీ, ఆరోపించారు. మేం ప్రభుత్వ సంస్థల్ని స్థాపిస్తే బిజెపి ప్రైవేటు పరం చేస్తోందని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి దేశం కార్యకర్తలు



**పోడవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**
పోడవరం మేజర్ గ్రామపంచాయతీ కోపరేటివ్ కాలనీ బాలాజీ నగర్ లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోడవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిన్న, సీనియర్ పంచాయతీ మెంబర్ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చిన్న, శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో సుపరిపాలన సంవత్సరం పాటు అందించిందని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం అరాచకత్వాలు లో అభివృద్ధి వెందయాని ఈ సందర్భంగా గుర్తు చేశారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ సంవత్సర కాలంలో ప్రజలకు పూర్తిగా అర్థమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాబోయే రోజుల్లో వికాసం వైపు అడుగులు వేస్తుందని అలాగే తల్లికి వందనం దీపం పథకం అన్నదాత సుఖీభవ మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం అలాగే ఆటో డ్రైవర్లకు కూడా నగదు పురస్కారం, బస్సు ప్రయాణం రోజునే వారికి సహాయం అందజేస్తామని కూటమి ప్రభుత్వం తెలిపిందని గుర్తు చేశారు ఈ ప్రభుత్వం మాయమాటలు చెప్పే ప్రభుత్వం కాదని ఇది మంచి ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో భమిడిపాటి వారి సత్రం చైర్మన్ విష్ణు, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ పార్థు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు బాలిబోయిన దేవుళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆడారి భాస్కరరావు

**ఎలమంచిలి, జూలై 11,ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక కార్యాలయంలో శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా సమావేశం రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దాడి అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు పిల్లా రమాకుమారి, జాతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ రేపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపాలెం కు చెందిన ఆడారి భాస్కరరావు ను అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జనగణన తో పాటు కుల గణన చేయడానికి కేంద్ర క్యాబినెట్ అంగీకారం తెలిపినందుకు ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ వల్లే బీసీ కులాలకు అభివృద్ధి జరుగుతుందని విశ్వసిస్తున్నామని అదే విధంగా దేశంలోనే సగభాగం ఉన్న బీసీలకు పార్టీలో నామినేటెడ్ పదవులు సముచిత స్థానం కల్పించాలి బీసీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆడారి భాస్కరరావు మాట్లాడుతూ బీసీ సమస్యల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడానికి అదేవిధంగా బీసీల అభివృద్ధి కృషి చేస్తానని త్వరలో అనకాపల్లి జిల్లాలో గ్రామస్థాయి నుండి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీలు మొత్తం అన్ని కులాలను కలుపుకుని ఏర్పాటు చేసే త్వరలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యల్లపు రాజు, యల్లపు నాగరాజు, బొడ్డేటి శ్రీను, వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

### పరిహారం చెల్లింపు



**నక్కపల్లి, ప్రభాతవార్త**
పరిశ్రమల కోసం ఏపీఐఐసీ మండలంలోని అమలాపురం గ్రామపంచాయతీ పాటిమీద నుండి రాగిత వరకు 100 అడుగుల రోడ్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు డి ఫారం రైతులకు నష్టపరిహారం టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి రైతులు సమక్షం చెక్కులు అందజేశారు. ఆయనతోపాటు నక్కపల్లి మండలం టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు అయినంపూడి అప్పలరాజు, సురకాసుల పెద్ద గోవిందులు ఉన్నారు.

### శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని సిహెచ్.ఎల్ పురం,దేవవ రం గ్రామాల్లో శుక్రవారం ఉదయం జరుగు తున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందు కూరు సీతారామరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శి తో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

### జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అండగా సత్య బంగారు శెట్టి

**ఎలమంచిలి జూలై 11 ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రైల్వే స్టేషన్ రోడ్డు పాఠశాలలో ప్రముఖ ఆడిటర్ బందారు సత్య బంగారు శెట్టి జన్మదిన సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు సుమారు 125 మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ విద్యుత్తు సంబంధించిన సుమారు 18 వేల రూపాయలు ఖరీదు చేసే వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంగారు శెట్టి 2026 మార్చ్ లో జరుగు పదో తరగతి పరీక్షల్లో మొదటి స్థానం పొందిన విద్యార్థికి 5000 రూపాయలు 500 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి ..2,000 బొమ్మ ఇస్తానని ప్రకటించారు. పాఠశాలకు గ్రంథాలయమున కు ప్రతిరోజు ఒక తెలుగు పత్రిక ఒక ఇంగ్లీష్ పత్రికను ను వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీలు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న గోదావరి శబరి నదుల ఉధృతి...!

**- కొండ్రాజుపేట కాజ్వేపై వరద నీరు వరద పరిస్థితిపై అధికార యంత్రాంగం అప్రమత్తం**

**కూనవరం, జూలై 11, ప్రభాతవార్త**



గోదావరి, శబరి నదుల ఉధృతి పెరుగుతూనే ఉంది. ఇటీవల గోదావరి, శబరి నదుల పరివాహక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా పడిన వర్షాల కారణంగా రెండు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. విలీన మండలాల గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు వరద బెడదతో బీతిల్లుతున్నారు. శబరి గోదావరి సంగమ స్థలమైన కూనవరం మండలంలోని కొండ్రాజుపేట కాజ్వేపై వరద నీరు చేరడంతో గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గోదావరి ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో శుక్రవారం సాయంత్రానికి 38 అడుగులకు చేరుకుంది. శనివారం ఉదయం 9 గంటలకు 40 అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నట్లు సిడబ్ల్యూసి అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అధికార యంత్రాంగం వరదల పట్ల అప్రమత్తమైంది. కూనవరం మండలంలోని కొండ్రాజుపేట కాజ్వేపై వరద పరిస్థితిని సమీక్షించారు. అలాగే గోదావరి, శబరి ఉధృతిని ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తున్నారు. ఇది ఇలా ఉండగా.. గత వరదలను దృష్టిలో పెట్టుకొని కూనవరం, తదితర గ్రామాల ప్రజలు ఎత్తయినా ప్రదేశాల గ్రామాలకు ఇండ్లలోని సామాగ్రిని తరలిస్తున్నారు. మెరక ప్రాంతంలో నున్న



గ్రామాలలో ఇండ్లను అద్దెలకు తీసుకుని విలువైన ఇండ్లలోని విలువైన సామాగ్రిని తరలిస్తున్నారు. ఇప్పటికే గిరిజన గ్రామాల ప్రజలు ముందస్తుగా ఎత్తైన ప్రదేశాలలో గుడారాలను నిర్మించుకుంటున్నారు. శనివారం మధ్యాహ్నం స్వల్పంగా తగ్గి ఆదివారం వరకు నిలకడగా ఉండవచ్చునని అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ పోలవరం నిర్వాసిత గ్రామాల ప్రజలు వరదల సమయం కావడంతో భయంతో బీతిళ్ళుతున్నారు. కూనవరంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో జగన్నాథరావు, ఎస్సై లతాశ్రీ, రెవెన్యూ సిబ్బంది ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## విద్యాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

**రాంబిల్లి ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం, కుండల దేవుని పాలెం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు రాంబిల్లి లో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సందర్శించారు, పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు, కేజీబీవీలో 71.45 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, అదనపు తరగతి గదులను ప్రారంభించారు, అలాగే రాంబిల్లి లో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్మించిన బాలికల వసతిగృహం కు 1.94 లక్షలు, కెమిస్ట్రీ ల్యాబ్ కు 15.58 లక్షలు, చుట్టూ ప్రహరీ గోడకు 20 లక్షలు వ్యయముతో నిర్మించిన నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయమాధవి, మండల అధ్యక్షుడు లాలం భరత్,కూటమి నాయకులు వి. దినుబాబు, పప్పల నూకన్న దొర, చెల్లూరి కొండబాబు మరియు విద్యాశాఖ అధికారి మల్లా సూర్యారావు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై మంత్రికి జర్నలిస్టులు వినతి

**పాడేరు,జూలై11, ప్రభాతవార్త**



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు తాంగుల మహేశ్వరరావు, వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులతో గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణికు మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి పాత్రికేయ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న ఆదివాసి జర్నలిస్టులందరికీ ఇల్లు స్థలాలు, అక్రిడేషన్, బస్సు పాస్, నూరు శాతం రాయితీ ఫీజులు, ఆరోగ్య భీమా, వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు, జర్నలిస్టులందరికీ వర్తించే హక్కులు చట్టాలను పరిరక్షించేందుకు ఉన్న జీవోలను అమలు చేయాలన్నారు, గిరిజన ప్రాంతంలో ప్రతి మండల కేంద్రంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కల్పించాలని ప్రభుత్వాలు చెబుతున్న నేటికీ అది అమలు కావడం లేదన్నారు, ఎన్ని కాలలో ప్రజలతోపాటు జర్నలిస్టులందరికీ పాలకొల్లు ఇస్తున్న హామీలు బుట్టదాకలవుతుందన్నారు, వృత్తిని నమ్ముకుని జర్నలిస్టుగా ఎన్నో సేవలు అందిస్తున్నారు, వారి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు, సానుకూలంగా స్పందించిన గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం నా వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## విద్యార్థులకు భోజనాలు వడ్డించిన ఉపాధ్యాయులు


**నక్కపల్లి, ప్రభాతవార్త**



మెగా పేరెంట్స్ డే సందర్భంగా మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ సలీం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులకు దగ్గరుండి భోజనాలు వడ్డించారు. ఉపాధ్యాయులు ఈవిధంగా ముందుకు రావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్తగా కరణం ధర్మశ్రీ..

**ఎలమంచిలి, జూలై 11, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్తగా కర్ణం ధర్మశ్రీని నియమించారు. ఇప్పటివరకు ఎలమంచిలి సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబు) వ్యవహరించేవారు. పార్టీ ఆది నాయకత్వం కరణం ధర్మశ్రీని నియమించడం పట్ల వైయస్సార్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజన ప్రాంతాల్లో ప్రతీ ఒక్కకరికి వైద్యం అందజేయాలి

**- మండలానికి 100 గోకులాలు ఏర్పాటు చేయాలి**

**- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**పాడేరు,జూలై 11, ప్రభాతవార్త**




మండలానికి 100 గోకులాలు ఏర్పాటు చేయాలి, బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా మంత్రి సంధ్యారాణి. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వర్ణంధ్రా విజన్ 2047, పి4 పై జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ,పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, రంపచోడవరం శాసన సభ్యులు మిరియాల శిరీషా దేవి, డివిజనల్ అటవీ అధికారి పి వి సందీప్ రెడ్డి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఎపి ఎస్. ఆర్టిసి రీజనల్ చైర్మన్ ఇంచార్జ్ అరకువాలీ సిరియా దున్ను దొరలతో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ బంగారు కుటుంబం మార్గదర్శి కార్యక్రమాన్ని గొప్ప మనసుతో ఆలోచించి ముఖ్య మంత్రి




చంద్రబాబు అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఉన్నత ఆశయాలు ఉన్నవారు మార్గదర్శిగా ఉండుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మార్గదర్శిగా ఉన్నవారు ధన సహాయం మాత్రమే చేయాల్సి న అవసరం లేదని, వారికి ఉండే విజ్ఞానాన్ని అందించడం, మంచి స్ఫూర్తి కల్పించడం, మంచి అవకాశాలు తెలియజేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి వారి ఉన్నతికి తోడ్పాటు అందించాలని సూచించారు. బంగారు కుటుంబాలు గుర్తించి నప్పుడు వారు చాలా నిరుపేదలై ఉండేలా చూసుకోవాలి. అటువంటి కుటుంబాలవారికి ఆర్థికంగా అండగా ఉండి తద్వారా వారు ఆదాయం ఎలా సమాకుర్చుకోవాలో వారికి అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు గైడెన్స్ ఇచ్చి వారు మంచి కోర్సు లు చదివి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సహాయాన్ని అందించాలన్నారు. బ్యాంకు లోన్ తీసుకోవడానికి వారికి సహాయం చేయడంతో పాటు లోన్ తీసుకున్న సొమ్ము ఎలా వినియోగించు కుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారో అన్న అంశం పై అవగాహన కల్పించాలి అన్నారు. అలాగే ఈ మధ్య కాలంలో టిటిడి చైర్మన్ తో మాట్లాడడం జరిగిందని గిరిజన ఉత్పత్తులలు అయినా కాఫీ, చింతపండు, పసుపు కొనుగోలు చేయవలసినదిగా కోరడం జరిగిందన్నారు. పర్యాటలు సౌకర్యాలనిమిత్తం పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మనం చేపడుతున్న పి 4 కార్యక్రమం గ్రామ స్థాయి నుండి చేపట్టడం జరుగుతుందన్నారు. పాడి పెరిగితే మంచి అభివృద్ధి కలుగుతుందన్నారు. జిల్లాలో మండలానికి 100 గోకులాలు ఏర్పాటు చేయాలన్నారు. 1000 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఎ సబ్సిడీలు అందజేయాలన్నారు. ఆర్గానిక్ పంటలపై దృష్టి సారించాల్సి న అవసరం ఉందన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందించేదిశగా త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యం ప్రతీ ఒక్కకరికి తప్పనిసరిగా అందేలా ఆసుపత్రుల్లో వైద్యులతో పాటు వైద్య పరికరాలు, మందులు తప్పక అందుబాటులో ఉండేలన్నారు. మంత్రి నేను సైతం అంటూ ముందుకు వచ్చి ప్రభుత్వం ప్రకటించిన పి 4 బంగారు కుటుంబం మార్గదర్శిలో భాగంగా పది కుటుంబాలకు మార్గదర్శిగా నిలిచారు.ముందుగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రొఫైల్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా విజన్ ఆంధ్రా 2047 నాటికి చేయవలసిన పనులు అందునిమిత్తం చేపట్టిన ప్రణాళికలు వివరించారు. రానున్న 2029 నాటికి 15 శాతం గ్రోత్ రేటు పెంచేందుకు చేపడుతున్న ప్రణాళికలు, జిల్లా ఆర్థిక ప్రణాళికలు, వ్యవసాయ, ఉద్యాన, కాఫీ, పరిశ్రమలు తదితర అంశాలను వివరించారు. రానున్న 5 సంవత్స రాలలో విడతల వారీగా పూర్తి స్థాయిలో ఆర్గానిక్ పంటలు ఉత్పత్తులపై ప్రణాళికలు రూపొందించుకోవడం జరిగిందన్నారు. దేశంలో అరకు కాఫీ మాత్రం ఆర్గానిక్ కాఫీ అన్నారు.కార్యక్రమంలో ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం పి 4 గోడప్రతిని అతిధులు విడుదల చేశారు. ఈ సమీక్షా సమావేశానికి ఇంచార్జి డిఆర్ఓ ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, డ్వామా పిడి డా. విద్యాసాగర్, డిఆర్డిఏ పిడి వి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## 1,548 కిలోలు రేషన్ బియ్యం పట్టివేత

**రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త**



బడదనాంపల్లి పంచాయితీ చిన రెల్లంగిపాడు గ్రామంలో ఓఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 1,548 కిలోలు రేషన్ బియ్యంను శుక్రవారం సాయంత్రం పట్టుకొన్నట్లు రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు. బియ్యాన్ని సీజ్ చేసామన్నారు. జడ్డంగి గ్రామంలో గల మండల స్థాయి సివిల్ సప్లైస్ గోడౌన్ కు తరలిస్తామని తహసీల్దారు అన్నారు. కార్యక్రమం లో తహసీల్దారు సత్యనారాయణ, వీఆర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయకేతనం ఎగురవేయాలి

**- నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్**

**రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థులు గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్ పార్టీ శ్రేణులను కోరారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలకేంద్రంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన మండల స్థాయి సమావేశం జరిగింది. ఈసందర్బంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 14 తేదీ సోమవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు, కమిటీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఏకాభిప్రాయంతో అధ్యక్షులు ఎంపిక జరుగకపోతే ఓటింగ్ నిర్వహించడం జరుగుతున్నారు. పార్టీ పంచాయితీ అధ్యక్షులు, కార్యదర్శులు అయ్యి కె. ఎస్. ఎస్. లో సభ్యత్వం ఉన్నవారు మాత్రమే ఓటింగ్ కు అర్హులన్నారు. నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపిటిసి లు అన్ని స్థానాలు గెలుపుకు ఐక్యంగా పనిచేద్దామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, అబ్జర్వర్లు శ్రీనివాస్ యాదవ్, నారాయణస్వామి, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, చక్రి (రంపచోడవరం), మాజీ ఎంపిపి రెడ్డి రమణ, శెట్టి సుబ్బారావు, కోటంశెట్టి సుబ్బారావు, పెదిరెడ్ల సత్యనారాయణ, మాకిరెడ్డి లోవరాజు, భారీగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బోనంగిపాలెం గ్రామంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు

**రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త**



ప్రమాదంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చరూ " అంటూ వార్త లో వెలువడిన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు. శుక్రవారం గడుఓకుర్తి పంచాయితీ బోనంగిపాలెం గ్రామంలో రాజవొమ్మంగి విద్యుత్ శాఖ ఇన్ ఛార్జి ఏ. ఇ కె. అబ్బాయిదొర పర్యవేక్షణ లో ప్రమాధకర ఐరన్ స్తంబాన్ని తొలగించి నూతనంగా సిమెంట్ స్తంబాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బోనంగిపాలెం గ్రామం మీదుగా గొబ్బిలమడుగు గ్రామానికి పొలాలు, అటవీ మార్గం ద్వారా విద్యుత్ లైన్ లో విద్యుత్ ఐరన్ స్తంభం పొలాల్లోకి ఉన్నది. స్తంభం రంధ్రాలు ఏర్పడి ప్రమాద భరితంగా మారింది. ప్రమాదాలు ఏర్పడకుండా ముందుగా స్తంబాలను మార్పు చేయాలని గిరిజనులు కోరారు. నూతన విద్యుత్ స్తంబాలు ఏర్పాటు పట్ల గిరిజనులు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్ఛార్జి ఏ. ఇ. కె. అబ్బాయిదొర, జె. ఇ పోలేశ్వరరావు, జె. ఎల్. యం సత్తిబాబు, కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యవసాయంలో నెంబర్ వన్ నర్సీపట్నం

## స్పీకర్ అయ్యన్న ఆకాంక్ష

నర్సీపట్నం, జూలై 11, ప్రభాతవార్త

వ్యవసాయంలో నర్సీపట్నం ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యం అని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ ఆధునిక యాంత్రీకరణ ప్రదర్శనకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 8వ పేజీలో

# జిల్లాలో ఏపి లెజిస్లేచర్ కమిటీ పర్యటన

## ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలపై అధికారులతో కమిటీ సమీక్ష
## ఛైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో సమావేశం



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ, వాటి కార్యకలాపాలు, పనితీరు, అకౌంట్ల ఆడిటింగ్ పై పరిశీలనకు ఉభయ సభల సభ్యులతో ఏర్పాటైన లెజిస్లేచర్ కమిటీ జిల్లా పర్యటనను శుక్రవారం ప్రారంభించింది. ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఈ కమిటీ శుక్రవారం ఉదయం జిల్లాకు చేరుకొని కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యింది. ఛైర్మన్ కూన రవికుమార్‌తో పాటు కమిటీలో సభ్యులుగా వున్న శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా, శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు(బేబీ నాయన), గిడ్డి సత్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొని పలు ప్రభుత్వ సంస్థల పనితీరుపై అధికారులతో చర్చించి ఆయా సంస్థల నిర్వహణకు సంబంధించి వార్షిక నివేదికలు, అకౌంట్ల ఆడిట్, పనితీరుకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ ఆధ్వర్యంలో జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఏ. జాయింట్ కమిషనర్ రమేష్, పర్యాటక సంస్థ డివిజనల్ మేనేజర్ జగదీష్, జిల్లా పర్యాటక అధికారి మాధవి, ఏపిఐఐసి అధికారులు తమ సంస్థల పనితీరు, కార్యకలాపాలపై కమిటీకి వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును మదింపుచేసి వాటి అకౌంట్ల నిర్వహణ, ఆర్థిక నిర్వహణపై నివేదికలను పరిశీలించి, వాటి నిర్వహణను మెరగుపరిచేందుకు ప్రభుత్వానికి తమ కమిటీ సూచనలు చేస్తుందని ఛైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. అన్ని ప్రభుత్వ సంస్థలు తమ కార్యక్రమాలపై, అకౌంట్ల నిర్వహణ, ఆడిట్ పై పూర్తిస్థాయి 8వ పేజీలో

# జెడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్రపై అవిశ్వాసం

# ఘరూ



**బొత్సాకు తేల్చి చెప్పిన జెడ్పీటీసీలు -జగన్ దృష్టికి తీసుకువెడతానని బొత్సా బుజ్జగింపు -వచ్చే నెల అవిశ్వాస తీర్మానంకు రంగం సిద్ధం నూతన ఛైర్‌పర్సన్‌గా వెంకటలక్ష్మి?**

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 11, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రపై సొంత పార్టీ సభ్యులే అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం చేసి సంచలనానికి తెర తీశారు. విషయం తెలుసుకున్న పార్టీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ శుక్రవారం విశాఖలో తన కార్యాలయంలో వైసీపీ జెడ్పీటీసీలు అందరితో సమావేశం అయ్యారు. ఇటీవల మేయర్ ఎన్నికలో తల బొప్పి కట్టిన వైసీపీ కి ఇపుడు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అవిశ్వాస తీర్మానం గుదిబండ లా మారింది. రెండు రోజుల క్రితం అనకాపల్లిలో దాదాపుగా 14 మంది జెడ్పీటీసీ సభ్యులంతా సమావేశమై ఆమెను ఎలా అయినా గద్దె దించాలనే కీలక నిర్ణయం తీసుకున్నారు. చైర్ పర్సన్ గా తన పదవీ కాలం అంతా స్వప్రయోజనాల కోసమే అధికారాన్ని వినియోగించారని, సొంత పార్టీ జెడ్పీటీసీలను పక్కన బెట్టి వారి ప్రాంతాలలో అభివృద్ధి నిధులు వారికి తెలియకుండా వెచ్చించడం వైసీపీ జెడ్పీటీసీలకు మింగుడు పడలేదు. విషయం అధిష్టానం వరకూ వెళ్లడం, సమస్యను పరిష్కరించాలని సీనియర్ నాయకులు బొత్సకు అప్పగించడం చక చకా జరిగిపోయాయి.వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలలో పనిచేస్తున్న చైర్మన్లు నాలుగేళ్లు దాటితే కానీ వారిపై అవిశ్వాసం పెట్టేందుకు అవకాశం లేకుండా అప్పట్లో చట్టం చేసింది. ప్రస్తుత చైర్ పర్సన్ పదవీ బాధ్యతలు స్వీకరించి ఈఏడాది సెప్టెంబర్24 నాటికి నాలుగేళ్ల పదవీకాలం ముగియనుంది. ఆ తరువాత ఆమెపై అవిశ్వాసం పెట్టి, అదే ఎస్టీకోటా నుంచి జీ.మాడుగుల జెడ్పీటీసీ ఎం. వెంకటలక్ష్మిని నూతన జెడ్పీ చైర్ పర్సన్ గా ఎన్నుకొనడానికి కొద్దిరోజులుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకే బుధవారం జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశానికి 8వ పేజీలో

# హిందూస్తాన్ షిప్‌యార్డ్‌ను సందర్శించిన ఎంపీ శ్రీభరత్





8లో

# నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి

## భీమిలి ఎమ్మెల్యే గంటా



8లో

# గ్రీవెన్స్ డేలో అర్జీలు స్వీకరించిన సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్



అమరావతి, జూలై 11, ప్రభాతవార్త

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. భూసమీకరణ పథకం, గ్రామకంఠం సమస్యలు, రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు %డ% వార్షిక కౌలు చెల్లింపు తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్‌కి అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. ఏపీ సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన ఫిర్యాదులలో అధిక శాతం అక్కడికక్కడే పరిష్కారం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని కమిషనర్ సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ డేలో 28 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.

### గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి

అమరావతిలో భూమి వ్యవహారాలు=22, ప్లానింగ్ విభాగం= 2, డెవలప్మెంట్ ప్రమోషన్ = 1, సామాజిక సంక్షేమం=2, ఇన్‌ఫ్రా-1=1 ఫిర్యాదులు వచ్చాయి. గ్రీవెన్స్ డేలో గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి. శ్రీనివాస నాయక్, ఎం.శేషిరెడ్డి, కే.ఎస్.భాగ్యరేఖ, పి.పద్మావతి, జి.రవీందర్, జి. భీమారావు, సిఆర్డిఏ సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పాండురంగ రావు రామకృష్ణన్, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇన్ ఆర్బిట్ మాల్‌లో స్క్రీన్స్ నిర్మాణానికి అల్లు అరవింద్ పూజ






8లో

# చిన్న మధ్యతరహా పరిశ్రమలకు జి-టెక్ సహకారం



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 11, ప్రభాతవార్త

చిన్న మధ్య తరహా పరిశ్రమలకు (ఎమ్ఎస్ఎమ్ఇ)అవసరమైన సాంకేతిక సహకారం అందించడానికి గీతం టెక్నాలజి ఎనేబిలింగ్ సెంటర్ (జి-టెక్) సిద్దంగా ఉందని జి-టెక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు పేర్కొన్నారు. ఎమ్ఎస్ఎమ్ఇ కనెక్ట్ -2025 పేరిట నగరంలోని ప్రముఖ హెూటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పరిశ్రమల అవసరాలను, వారికి అవసరమైన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం గీతంలో జి-టెక్ పేరిట ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పిందని ఆయన వెల్లడిరచారు. జి-టెక్ ద్వారా ఆహర శుద్ధి పరిశ్రమలకు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేసి మిజోరాం, లడహక్ ప్రాంతాలలోని రైతులకు అందించామని, గేయిల్ తదితర పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తున్నామన్నారు. గీతంతో సహ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యా సంస్థలలోని అధ్యాపకులు, పరిశోధకులు జి-టెక్ ద్వారా పరిశ్రమలకు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు తమ అవసరాలను తెలియ జేస్తే అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రక్షణ పరిశోధన అభివృద్ధి 8వ పేజీలో

# హిందూస్తాన్ షిప్‌యార్డ్‌ను సందర్శించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ను సందర్శించారు. సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ అధికారులతో కీలక అంశాలపై చర్చలు జరిపారు. హెచ్ఎస్ఎల్ జూనియర్, డిగ్రీ కళాశాల పునరుద్ధరణ, సంస్థ దీర్ఘకాలిక స్థిరత్వం, రక్షణ రంగంలో సంస్థ ప్రాముఖ్యత, మౌలిక సదుపాయాల ఆధునీకరణ, కొత్త వర్క్ ఆర్డర్ల అవసరంపై దృష్టి సారించారు. ఎంపీ శ్రీభరత్ ఉద్యోగులు, పదవీ విరమణ చేసినవారితో సంభాషించి, వారి సమస్యలైన ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు, పెన్షన్ ప్రయోజనాలు, క్రమబద్ధీకరణ, వైద్య సదుపాయాలు, ప్రమోషన్లలో ఆలస్యం, హెచ్ఎస్ఎల్ రెసిడెన్షియల్ కాలనీలలో మౌలిక సదుపాయాల అవసరాలను శ్రద్ధగా విన్నారు. అలాగే, కోవిడ్-19 సమయంలో నిలిపి వేయబడిన సంక్షేమ ప్రయోజనాలను పునరుద్ధరించాలని కోరారు. మీడియాతో మాట్లాడుతూ హెచ్ఎస్ఎల్ విశాఖపట్నంకు గర్వకారణమని, దేశానికి కీలక ఆస్తి. ఉద్యోగులు, పదవీ విరమణ చేసినవారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు రక్షణ మంత్రిత్వశాఖతో చర్చిస్తానని చెప్పారు. సంస్థ వృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం నేను కట్టుబడి ఉన్నానని అన్నారు. హెచ్ఎస్ఎల్‌ని బలోపేతం చేయడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడానికి అందరితో కలిసి పనిచేస్తానని ఎంపీ శ్రీభరత్ హామీ ఇచ్చారు.

# జిల్లాలో ఏపి లెజిస్లేచర్ కమిటీ పర్యటన

7వ తరువాయి ..

సమాచారంతో కూడిన నివేదికలు అందజేసినపుడే తాము ప్రభుత్వానికి సరైన నివేదికలు అందించగలమని చెప్పారు. రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పర్యటన తర్వాత ఈ సమావేశం తొలిసారిగా నిర్వహిస్తోందని ఛైర్మన్ రవికుమార్ పేర్కొన్నారు. విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యక్రమాలు, చేపట్టిన ప్రాజెక్టులపై జి.వి.ఎం.సి. కమిషనర్ కేతన్ గార్గ్ వివరించారు. వి.ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ తరఫున జాయింట్ కమిషనర్ రమేష్, సంస్థ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విశాఖ నగరాభివృద్ధి సంస్థ ద్వారా న్యాయ వివాదాల సత్వర పరిష్కారానికి చేసిన ఏర్పాట్లపై కమిటీ ఆరా తీసింది. ప్రజలకు త్వరగా సేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక జ్యుడిషియల్ ప్యానెల్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ సూచించారు. వి.ఎం.ఆర్.డి.ఏ అకౌంట్స్ ఆడిట్ గురించి కూడా తెలుసుకున్నారు. ఏపి పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా పారిశ్రామిక వేత్తలకు కేటాయించిన భూములు, వాటిని వినియోగించుకొని పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారనే అంశంపై కమిటీ సభ్యులు చర్చించారు. ఆయా భూములను పారిశ్రామిక వినియోగానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించినపుడు ఏ రకమైన చర్యలు చేపట్టారనే అంశంపై కూడా కమిటీ సభ్యులు ఆరా తీశారు. ఆయా పారిశ్రామిక వాడల్లో పరిశ్రమల ఏర్పాటు కు నిబంధనల మేరకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కార్యకలాపాలపై అక్కడి మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు వివరించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులు, వాటి నిర్వహణపై పర్యాటక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ జి.వి.బి.జగదీష్ వివరించారు. సమావేశంలో ఏపి లెజిస్లేచర్ కమిటీ సంయుక్త కార్యదర్శి పి.వి.సుబ్బారెడ్డి, జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, విజయనగరం జోనల్ మేనేజర్ సింహాచలం, మెడ్ టెక్ జోన్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల పర్యాటక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, మాధవీలత, వి.ఎం.ఆర్.డి.ఏ. ఎస్టేట్ ఆఫీసర్ బి.దయానిధి పాల్గొన్నారు.

# వేంపాడు- కాగిత టోల్ ప్లాజా పైకి దూసుకొచ్చిన లారీ..

## పరుగులు తీసిన సిబ్బంది.. తృటిలో తప్పిన ఘోర ప్రమాదం..!

నక్కపల్లి, జూలై 11 ప్రభాతవార్త



తాగిన మైకంలో లారీ డ్రైవర్ అదుపుతప్పి ఒక్కసారిగా మండలంలోని వేంపాడు-కాగిత టోల్ ప్లాజా బూత్‌ల పైకి ఒక్కసారిగా దూసుకు రావడంతో ప్రాణాలతో బూతుల్లో ఉన్న సిబ్బంది ఒక్కసారిగా పరుగులు తీశారు. విశాఖపట్నం నుండి కాకినాడ వైపు వెళ్తున్న లారీ టోల్ ప్లాజా మొదటి బూతులోకి వెళ్లాల్సింది పోయి టోల్ ప్లాజాలోకి ప్రవేశించిన వెంటనే ఒక్కసారిగా డ్రైవర్ అదుపుతప్పి రెండో నెంబర్ బూతులోకి దూసుకు వచ్చాడు. ఆ పరిస్థితిని గమనించిన సిబ్బంది బయటకు పరుగులు తీశారు. అదుపుతప్పిన ఆ లారీ రెండో నెంబర్ బూతులోకి వచ్చేసరికి బూతు వద్దని ఉన్న వ్యాన్ ఢీ కొట్టి నిలిచిపోయింది ఆ వ్యాను అదుపు చేయకపోతే బూతుల్లో ఉన్న వ్యక్తులకు పెద్ద ప్రమాదం సంభవించి ఉండేది. ఒకసారి టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ సిబ్బందికి ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడులు..

## భారీగా నగదు స్వాధీనం.. 11 మంది అరెస్ట్.!

నక్కపల్లి, జూలై 11 ప్రభాతవార్త



గుట్టు చప్పుడు కాకుండా మండలంలోని అమలాపురం పంచాయతీ శివారు పాటీ మీద ఒక తోటలో పేకాట ఆడుతున్న ఒక శిబిరంపై సీఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున దాడి చేశారు. ఈ తోటలో నక్కపల్లి ప్రాంతానికి చెందిన వారితో పాటు ఎలమంచిలి, రాంబిల్లి ప్రాంతాలకు చెందినవారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఒక్కసారిగా దాడులు చేశారు. చాకచక్యంగా వ్యవహరించిన సీఐ కె. కుమార స్వామి తన సిబ్బందితో అర్ధరాత్రి సమయంలో ఆ పేకాట శిబిరంపై సిబ్బంది అందరితో కలిసి ఒక్కసారిగా దాడి చేయడంతో పేకాట ఆడుతున్న 11మంది ఎక్కడికి తప్పించుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. పట్టుబడి 11 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి లక్ష ఇరవై మూడు వేల 500 రూపాయలు నగదును స్వాధీన పరుచుకుని వారికి సంబంధించిన 7 ద్విచక్ర వాహనాలు, ఒక కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు. ఇది ఇలా ఉండగా ఇటీవల కాలంలో సుమారు కోటి రూపాయలు పైబడి అక్రమంగా తరలిపోతున్న గంజాయిను తరలిస్తున్న ముఠాలను పట్టుకునే విషయంలో ప్రశంసలు అందుకున్న సిఐ కె. కుమార స్వామి, ఎస్సై సన్ని బాబు తోపాటు నక్కపల్లి సిబ్బంది రెండు రోజులు గడవక ముందే ఇంత భారీ ఎత్తున పేకాట శిబిరంపై దాడి చేయడం పట్ల జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ,డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్‌లు అభినందించారు.

# ఆర్పీలకు ట్యాబ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 11, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మొప్మా)లో విధులు నిర్వహిస్తున్న రిసోర్స్ పర్సన్‌లకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదు గా జోనల్ కార్యాలయంలో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్పీలు ద్వారా పొదుపు సంఘాల అందించే పలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు వేగవంతంగా ప్రజలకు అందుతాయని తెలిపారు. ప్రభుత్వ సర్వేలు త్వరితగతిన పూర్తి చేయడం కోసం ఆర్పిలకు ట్యాబ్ లుపంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సౌత్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుధాకర్, జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ నేత శంకర్రావు, కార్పొరేటర్లు, కూటమి శ్రేణులతో పాటు స్థానిక జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏపీ డి పద్మ, సివోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో నెంబర్ వన్ నర్సీపట్నం

7వ తరువాయి ..

వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రాలను పరిశీలించారు. మినీ ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి, దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు. తదుపరి జరిగిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న యంత్రపరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయానికి అంతా ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చే ఏడాదికి నర్సీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంతో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు తాము చూసిన యంత్రాల్లో అవసరమైనవాటిని ఎంపిక చేసుకోవచ్చని, వీటిపై రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.2 లక్షలు చెల్లిస్తే రూ.10 లక్షల విలువ చేసే పురుగుమందు స్ప్రే డ్రోన్లు మండలానికి రెండు చొప్పున ఆసక్తిగల రైతులు వీటిని తీసుకుంటే ఉపాధితో పాటు సాగులో కూడా ఆధునీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ యంత్రాల వలన కూలీల కొరత అధిగమించబడుతుందని, తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తవడం వల్ల సమయంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. వ్యవసాయంలో పూర్వ వైభవాన్ని తీసుకురావాలంటే ఈ యంత్రాలను వినియోగించి సాగు చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత గురించి మాట్లాడుతూ ఈజీ మనీపై ఆసక్తి చూపుతున్న యువతలో మార్పు అవసరం ఉందని, ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన 348 మందిలో కేవలం 70 మంది మాత్రమే ఉద్యోగాల్లో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని పూర్వం మాదిరిగానే గౌరవపూర్వకంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. అరటి పళ్ళు మగ్గే విధంగా ప్రత్యేక స్టోరేజ్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా గైరంపేటకు చెందిన యువకుడు శివ గణేష్ ఐదెకరాలలో అరటి, పామాయిలు తోటను ఆదర్శంగా సాగుచేస్తుండడంతో అతడిని స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు యంత్రాల కొనుగోలుకు అవసరమైతే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు తాను సహకరిస్తానని చెప్పారు. వచ్చే సంవత్సరానికి నర్సీపట్నం నియోజకవర్గం వ్యవసాయంలో మొదటి స్థానంలో ఉండాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు యంత్రాల పనితీరును ఎల్ఈడి స్క్రీన్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వైస్ చైర్మన్ కన్నయ్య నాయుడు, జడ్పిటిసి రమణమ్మ, జనసేన పార్టీ ఇంచార్జ్ రాజన్న సూర్య చంద్ర,వ్యవసాయ శాఖ, రైతుసాధికార సంస్థ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, నాలుగు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ..

7వ తరువాయి ..

సంస్థ (డిఆర్‌డిఓ) డైరక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.వి.హరప్రసాద్, డిఎస్‌టి సభ్యుడు పి.రవికుమార్, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మాజీ సలహదారు డాక్టర్ యోగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. జాతీయ సముద్ర పరిశోధన సంస్థ (ఎన్ఐఓ) శాస్త్రవేత్త డాక్టర్ వి.వి.ఎస్.ఎస్.శర్మ సముద్ర ఆహర పరిశ్రమలో నూతన ఆవిష్కరణల ప్రాధాన్యతను తెలియజేశారు. గీతం విశిష్ట ప్రొఫెసర్ గురజాడ రవికుమార్ చిన్న మధ్యతర పరిశ్రమల కోసం బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు. అలాగే పారిశ్రామిక రంగానికి చెందిన నిపుణులు హజరై వ్యవసాయ రంగంలో ఆటోమేషన్ వల్ల ఎదురవుతున్న సవాళ్ళను, దుస్తుల తయారి పరిశ్రమలో ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను వివరించగా పలువురు పారిశ్రామిక వేత్తలు జీడిపప్పు పరిశ్రమల ఎదుర్కొంటున్న సాంకేతిక అంశాలను తెలియజేశారు. అరవిందో ఫార్మా సీనియర్ జనరల్ మేనేజర్ ఇ. సంపత్‌రెడ్డి పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేయడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. చిన్న మధ్య తరహ పరిశ్రమల అవసరాలను గుర్తించి సహకరించడంపై ప్రత్యేక చర్చగోష్టిని సహితం నిర్వహించారు. కార్యక్రమంలో జి-టెక్ నిపుణులు సోంభట్లు శాస్త్రీ, డాక్టర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి

విశాఖపట్నం ప్రతినిధి, జులై 11, ప్రభాతవార్త

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 1 వ వార్డు బాలాజీనగర్ పాచిపేటలో రూ.57 లక్షలతో నిర్మించనున్న రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014-19 మధ్యలో రూ.4,700 కోట్లతో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని.. ప్రతి గ్రామంలోనూ రోడ్లు, డ్రెయిన్లు, కళ్యాణ మండపాలు, ఆస్పత్రులు నిర్మించామని వివరించారు. అందుకు ధీటుగా అభివృద్ధి చేసి, 93 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలు అభివృద్ధి మాటే మర్చిపోయారని, టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పటికీ కనబడుతున్నాయని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాలతో అవాంతరాలు సృష్టించాలని ప్రయత్నించినా పాచిపేటలో రోడ్డు నిర్మాణం జరిగి తీరుతుందని.. గ్రామస్తులు కోరిన విధంగా రేషన్ డిపో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాల అవకతవకల ఆరోపణలపై దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాచిపేట గ్రామంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేశారని, వైసీపీ ప్రభుత్వాన్ని మించి సంక్షేమాన్ని అందించి ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నామని తెలిపారు. రూ. 2 వేల పెన్షన్ ను రూ. 3 వేలకు పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి అయిదేళ్లు పట్టిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ. 3 వేల పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచి చిత్తశుద్ధి నిరూపించుకుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా.. 67 లక్షల మందికి తల్లికి వందనం అందించామని వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తమ్మిన సూరిబాబు, కొప్పుల రమేష్, గాడు అప్పలనాయుడు, దండు వెంకటేష్, నరవ రామారావు, దొంతల సూర్య, అనురాధ, ఎమ్మార్వో రామారావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రపై అవిశ్వాసం

7వ తరువాయి ..

37 మంది సభ్యులకు గాను, కేవలం 16 మంది సభ్యులే హాజరయ్యారు. కాగా సుభద్రకు జెడ్పీ చైర్మన్ పదవీ ఇచ్చిన సమయంలోనే ఆమె కేవలం రెండున్నరేళ్లు మాత్రమే ఈ పదవీలో ఉంటారని, మిగిలిన పదవీకాలం వెంకటలక్ష్మి చేస్తారని అదిష్టానం ప్రకటించినట్టు స్వయానా పార్టీ జెడ్పీటీసీలు చెబుతున్నారు. మరి రెండున్నర ఏళ్ల పదవీ కాలం పూర్తి అయ్యాక చైర్ పర్సన్ మార్పు ఎందుకు జరగలేదు? తమ చైర్ పర్సన్ తమ పార్టీకి చెందిన వారికి కాకుండా ఇతరులకు మేళ్లు చేస్తుందని వీరంతా ఆగ్రహంతో ఉన్నారు. అధిష్టానం కూడా దీనిపై దృష్టి సారించకపోవడంతో విషయం రోడ్డున పడింది. శుక్రవారం బొత్స కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీలు బాహాటంగానే తమ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు భోగట్టా. విషయం పార్టీ అధినేత జగన్ దృష్టికి తీసుకువెడతానని, అవిశ్వాస తీర్మానం పెట్టడం వలన పార్టీ కి చెడ్డపేరు వస్తుందని బొత్స వారిని సముదాయించినట్లు తెలిసింది. మెజారిటీ జెడ్పీటీసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుంటే తమ దారి తాము చూసుకోవాలని పలువురు జెడ్పీటీసీలు చెబుతుండడం వైసీపీలో మరో ముసలం మొదలైందని చెప్పవచ్చు. ఈ వ్యవహారాన్ని పార్టీ అధినేత ఎలా పరిష్కరిస్తారో అని పార్టీ శ్రేణులు ఉత్కంఠ తో ఎదురు చూస్తున్నారు.

# ఇన్ ఆర్బిట్ మాల్‌లో స్క్రీన్స్ నిర్మాణానికి ..

విశాఖపట్నం ప్రతినిధి, జులై 11, ప్రభాతవార్త

పోర్టు హాస్పటల్ దగ్గర నిర్మిస్తున్న ఇన్ ఆర్బిట్ మాల్ లో ఏర్పాటు చేయనున్న సినిమా స్క్రీన్స్ కి ప్రముఖ నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పూజలు చేశారు. ఏషియన్ అల్లు అర్జున్ (ఎ.ఎ.ఎ.) సినిమా పేరిట మాల్ లోని 8 స్క్రీన్లు అరవింద్ తీసుకున్నారు. ఇన్ ఆర్బిట్ మాల్ స్ట్రక్టర్ నిర్మాణం ఒక కొలిక్కి రావడంతో టాప్ ఫ్లోర్ లో అరవింద్ పూజా కార్యక్రమాలతో తదుపరి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. విశాఖ పరిసరాల్లో టీసీఎస్.. గూగుల్.. కాగ్నిజెంట్.. సత్వా.. ఏఎన్ఎస్ఆర్.. తదితర ఐటీ సంస్థలతో పాటు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు కూడా ఊపందుకోనున్న నేపథ్యంలో మాల్స్ కు డిమాండ్ ఉంటుందని భావిస్తున్నారు. కొత్తగా తిమ్మాపురం రామానాయుడు స్టూడియో దగ్గర యూనిటీ మాల్ పనులు ఇప్పటికే మొదలైన విషయం విదితమే. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, గీతా ఆర్ట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖలో గంజాయి మొక్కలు

## జ్ఞానాపురంలోని ఓ ప్రైవేట్ స్థలంలో గుర్తించిన వైనం

## -కంచరపాలెం పోలీసులు కేసు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

జ్ఞానాపురంలోని ఓ ప్రైవేట్ స్థలంలో గంజాయి మొక్కలు బయటపడడంతో కంచరపాలెం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఈ నెల 8న సాయంత్రం 4:30 గంటలకు జ్ఞానాపురంలోని రాస వీధిలోని ఓ ప్రైవేట్ స్థలంలో గంజాయి మొక్కలు ఉన్నట్టు సమాచారం అందింది. దీంతో స్థానిక ఎస్ఐ షేక్ షమీర్ ఆ ప్రదేశానికి చేరుకుని స్థానికంగా విచారణ చేపట్టారు. తనిఖీ సమయంలో, ప్రైవేట్ వ్యక్తులకు చెందిన బహిరంగ ప్రదేశంలో అడవి మొక్కల మధ్య పెరుగుతున్న రెండు అనుమానిత గంజాయి మొక్కలను గమనించారు. అనుమానిత మొక్కలను ఆయన పెకిలించి, స్వాధీనం చేసుకొని పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కి పంపించారు. ఇదిలా ఉండగా శుక్రవారం గంజాయి మొక్కలు లభించిన స్థలం వద్దకు జీవీఎంసీ, రెవెన్యూ అధికారులతో సిఐ కె రవికుమార్ చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఆ స్థలం సుమారు 13 ఎకరాల ఓ బిషప్ పేరున ఉన్నట్టు గుర్తించారు. అనంతరం ఉన్నతాధికారుల సూచన మేరకు గంజాయి మొక్కలు లభించడంపై కేసు నమోదు చేశారు. సీఐ కె రవికుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# అఖిల భారత క్షత్రియ మహాసభ యువ జాతీయ ప్రతినిధిగా శ్రీనివాస్ వర్మ



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 11, ప్రభాతవార్త

దల్తా శ్రీనివాస వర్మను అఖిల భారతీయ క్షత్రియ మహాసభ యువ జాతీయ ప్రతినిధిగా 2 సంవత్సరాల పాటు నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు కున్వర్ అవనీశ్ సింగ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ నియమాలను మరియు జాతీయ అధ్యక్షుడు కున్వర్ అవనీష్ సింగ్ సూచనలను పాటించడం ద్వారా దక్షిణ భారతదేశంలో సంస్థను విస్తరింపజేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయ స్థాయిలో అతి పెద్ద బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తామని చెప్పారు.

ఇండియన్ బ్యాంక్ | సీతమ్మపేట శాఖ
47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

(Appendix IV) స్వాధీనత ప్రకటన
రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత(లు): 1. శ్రీమతి దక్షిణమూర్తి వెంకటేశ్వరి (దరఖాస్తుదారు), తండ్రి : సి. దక్షిణమూర్తి, చిరునామా: 2-15-42/9, సెక్టార్-9, కైలాసగిరి దగ్గర, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530017. 2. శ్రీ రాజా ప్రభాకర్ కమల్ (సహ-దరఖాస్తుదారు), తండ్రి : రాజమాణిక్యం రాజా ప్రభాకర్, చిరునామా: 2-15-42/9, సెక్టార్-9, కైలాసగిరి దగ్గర, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం - 530017 వారు మా సీతమ్మపేట బ్రాంచ్‌నకు నోటీసు తేది.17.04.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.18,05,078.22/- (అక్షరాల పద్దెనిమిది లక్షల ఐదు వేల డెబ్బై ఎనిమిది రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) + తేది.18.04.2025 నుండి తదుపరి వడ్డీతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.17-04-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము తేది.07-07-2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.07.07.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మోర్టగేజ్ లోన్ (అకౌంట్ నెం. 7643707393) నకు రూ.16,74,414/- + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం, విశాకపట్నం రిజిస్ట్రర్డు ఎస్ఆర్ఓ, పెదవాల్తేరు గ్రామం, ఎమ్‌విపి కాలనీ, ఎస్.నెం.17/9(పి) వద్ద 124 చ॥గు॥ల విస్తీర్ణం గల స్థలం అందు డి.నెం.2-15-42/9తో గల భవనం యావత్తు ఆస్తి శ్రీ రాజమాణిక్యం రాజా ప్రభాకర్ గారి పేరున కలదు. ఆస్తికి హద్దులు: తూర్పు : డి. సత్యనారాయణ గారికి చెందిన స్థలం, పడమర : నాగేశ్వరరావు గారికి అనుకూలంగా గజ్జాయిపల్లి అప్పన్న గారు అమ్మిన స్థలం, ఉత్తరం : 30' వెడల్పు రోడ్డు, దక్షిణం : దారి కొరకు ఫుడా వదిలి పెట్టిన స్థలం మరియు ఆ తరువాత కొమర కొర్లయ్య మరియు ఇతరులకు చెందిన ఇల్లు.

తేది : 07-07-2025 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట బ్రాంచ్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

ఓ.ఎ.నెం.340/2022

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాత గాజువాక బ్రాంచ్, విశాఖపట్నం, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజర్ & అధీకృత సంతకం ...దరఖాస్తుదారు

మరియు

M/s. వరలక్ష్మి టైర్స్ జోన్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొ॥ శ్రీమతి పోలవరపు దేవి వీరికి,

M/s. వరలక్ష్మి టైర్స్ జోన్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొ॥ శ్రీమతి పోలవరపు దేవి, డి.నెం. 18/142, వెలంపేట, పెందుర్తి, విశాఖపట్నం-530047.
మరియొక చిరునామా: డి.నెం. 3-136, పెందుర్తి జంక్షన్, విశాఖపట్నం-530047. ... ప్రతివాది

పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.340/2022, తేది.13-08-2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం రూ.59,91,411.64 పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయడమైనది. చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
3) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
4) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.13-08-2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిష్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 07 జూలై, 2025న ఇవ్వడమైనది)

సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయువారు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9866027578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ వివాన్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు : శ్రీమతి మధు కొచ్చర్, షాపు నెం.4, సెక్టార్-2, షాపింగ్ కాంప్లెక్స్, స్టీల్‌ప్లాంట్, ఉక్కునగరం, విశాఖపట్నం-530032. శ్రీమతి మధు కొచ్చర్, భర్త : విజయ్ కొచ్చర్, డి.నెం.9-8-143, జోగవానిపాలెం, శ్రీకన్య థియేటర్ వెనుక, గాజువాక, విశాఖపట్నం. శ్రీ విజయ కొచ్చర్ (హామీదారు), తండ్రి: హీరాలాల్ కొచ్చర్, డి.నెం.9-8-143, జోగవానిపాలెం, శ్రీకన్య థియేటర్ వెనుక, గాజువాక, విశాఖపట్నం. డిమాండ్ నోటీసు తేది: 24-06-2022

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.24.06.2022 నాటికి రూ.1,69,00,365/- + తేది.25.06.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.30-06-2025 నాటికి రూ.2,93,52,964.53 పై + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

(ఆస్తి ఐడి:SBINVIVAN270923): విశాఖపట్నం, పరవాడ మండలం, కలపాక గ్రామ పంచాయితీ, సర్వే నెం.134/8 లోని 2879.80 చ॥గు॥ల నివాస భూమి మరియు అందు డి.నెం. 7-781తో గల భవనం. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4713/2016, తేది:19-08-2016 ప్రకారం). హద్దులు: తూర్పు: బి.టి.రోడ్డు, దక్షిణం: శ్రీ గుర్రం మూలయ్య గారి భూమి, పడమర: శ్రీ జి.ధర్మయ్య గారి భూమి, ఉత్తరం: బి.టి.రోడ్డు.

రిజర్వు ధర : రూ.67,00,000/- | ధరావత్తు : రూ.6,70,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 29-07-2025 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:14-07-2025 నుండి 28-07-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికేట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తింపును).

తేది: 10-07-2025, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మురళి నగర్ సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న విశాఖ సిపి



మాధవధార, జూలై 11, ప్రభాతవార్త

మురళి నగర్ సీతారామాలయం సముదాయంలో ఉన్న సాయిబాబా ఆలయం లో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేకువ జాము నుంచి ఆలయ అర్చకులు ఐలూరీ రామశాస్త్రి ఆధ్వర్యంలో సాయిబాబాకు విశేష పంచామృ తాభిషేకం నిర్వహించి, పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబాకు విభూది అర్చన, విశేష అర్చన, పూజాది కార్యక్రమాలు చేపట్టారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయమంతా వివిధ రకాల పుష్పాలు,పండ్లు విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం నుంచి మురళి నగర్ పరిసర ప్రాంతాలలో సాయిబాబా ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలు,నాద స్వరాలు,సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం విశాఖ సిపి శంక బ్రత బాగ్చి సాయిబాబా ఆలయంకు విచ్చేసి సాయిబాబాను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ కార్యదర్శి సనపల వరప్రసాద్ ఘనంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేద పండితుల వేద ఆశీర్వచనం అందచేసి స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనతో మెలగాలని,మురళి నగర్ రామాలయ సముదాయంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రతి పండుగకు పూజది కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారని సీపీ కొనియాడారు. ఆలయ ఆవరణలో విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేపట్టారు.కార్యక్రమంలో సాయి సేవకులు సనపల హేమంత్ కుమార్,మెట్ట చైతన్య,సుమంత్,జానకి సాయి తదితరులు ఉన్నారు.

## మెప్మా పర్సనల్‌కు ట్యాబ్లు పంపిణీ

గోపాలపట్నం, జూలై 11, ప్రభాతవార్త



మహా విశాఖ జోన్ 8 పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిలోని వేగంతో పాటు పారదర్శకత కూడా సౌలభ్యం చేసేందుకు ట్యాబ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బి రమణ, బి వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల అప్పగింత



గోపాలపట్నం, జూలై 11, ప్రభాతవార్త

గిరి ప్రదక్షిణ సమయంలో ద్విచక్ర వాహనాలు కోల్పోయిన వాహనదారులకు సకాలంలో గోపాలపట్నం క్రైం పోలీసులు న్యాయం చేశారు. విపరీతమైన రద్దీ కారణం ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేసిన కొన్ని ద్విచక్ర వాహనాలు కనపడకుండా పోవడంతో వాహనదారులు ఆందోళన చెందారు. గోపాలపట్నం క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు సిపి సంకబ్రత బాగ్చి, డిసిపి లలితా మాధురి, ఏసీపీ లక్ష్మణరావులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వెస్ట్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోపాలపట్నం క్రైమ్ ఏఎస్ఐ గోవిందమ్మ శోధనలు చేసి కొన్ని ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని వాహనదారులకు అందజేశారు. సకాలంలో తమకు న్యాయం చేసిన పోలీసులను వాహనదారులు కొనియాడారు.

## శ్రీ శివసాయి జ్ఞాన మందిరంలో మహా అన్నసమారాధన

గాజువాక, జూలై 11 ప్రభాతవార్త



జీవీఎంసీ 62వ వార్డు పరిధి గుడివాడ అప్పన్న కాలనీలో శ్రీ శ్రీ శ్రీ శివసాయి ఆల యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాకి గురు వారం తెల్లవారి జాము 4గం నుంచి పంచా మృత అభిషేకం, పూజలు అన్న అభిషేకం, పాలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనను మల్కాపురం సి ఐ గోలగాని అప్పారావు, వార్డు టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా సేవకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

## మంత్రి డోలాకు “విదసం” వినతి



జగదాంబ, జూలై 11, ప్రభాతవార్త

మంత్రి డోలా కు విస్తృత దళిత సంఘాల ఐక్య వేదిక (విదసం) వినతి, నగరానికి విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి సర్క్యూరిటీ హౌస్ లో విదసం వినతి పత్రం అందజేసారు. తెనాలి యువకులను చితక్కొట్టిన పోలీసుల పై కేసు నమోదు చేయండి.అట్రాసిటీల పై రాష్ట్ర స్థాయిలో సమీక్ష నిర్వహించండి. తెనాలిలో దళిత యువకులను నడి రోడ్డు మీద చితక్కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, మల్ల%శీ% లో దళిత వాడను సాంఘీక బహిష్కరణ చేసిన దోషుల పై కేసు నమోదు చేయాలని దళితుల పై జరుగుతున్న దాడుల పై రాష్ట్ర స్థాయిలో సమీక్ష జరిపి నివారణ చర్యలు తీసుకోవాలని విదసం అధ్యక్షులు బూసి వెంకట రావు విజ్ఞప్తి చేసారు. ఈ రోజు విశాఖ పర్యటన కు వచ్చిన మంత్రి డోలా ను ప్రభుత్వ అదితి గృహంలో విదసం ప్రతినిధులు కలిసి ఆ మేరకు విజ్ఞప్తి చేశారు.తెనాలిలో ఇద్దరు దళిత, ఒక మైనారిటీ యువకులను పోలీసు లు విచక్షణ రహితంగా కొట్టడాన్ని తీవ్రమైన తప్పిదం అన్నారు. కసబ్ లాంటి ఉగవాదిని సైతం ఇలా నడిరోడ్డు మీద పోలీసులు కొట్టలేదని, నిందితులని కొట్టే హక్కు ఏ చట్టము పోలీసులకు ఇవ్వలేదని తెనాలి పోలీసులు కట్టు తప్పారన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎస్సీల భూములు ఎస్సీలకే అమ్మాల%శీ%టె అమ్ముకునే వారు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉందని, తెనాలి పోలీసుల విషయం హోమ్ మంత్రి తో మాట్లాడతాను అని హామీ ఇచ్చారని వెంకట రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో విదసం కో కన్వీనర్ జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్, రవి శేఖర పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్సిపల్ విభాగం సెక్రటరీగా కోడిగుడ్ల పూర్ణిమ

### వాసుపల్లికి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీధర్

విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త



వైఎస్సార్సీపీ రాష్ట్ర మున్సిపల్ విభాగం సెక్రటరీ గా 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నియమతలయ్యారు. వైఎస్ఆర్సిపి హయాంలో 41 వ వార్డు కార్పొరేటర్‌గా కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు చేయగలిగామంటే స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రోత్సాహమే అన్నారు. తనపై నమ్మకంతో జగన్మోహన్ రెడ్డి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ పార్టీ పూర్వవైభం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని పూర్ణిమ తెలిపారు. పెద్దలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, స్థానిక ఎమ్మెల్యే పేదల ఆపద్బాంధవుడు వాసుపల్లి గణేష్ కుమార్, స్థానిక జిల్లా అధ్యక్షులు కేకే రాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తన వెన్నంటే నడిచిన కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని వెల్లడించారు. 41 వ వార్డు ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటామని వెల్లడించారు. అలాగే వార్డు అభివృద్ధికి, తమ నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ నీ ఈసారి కచ్చితంగా ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించుకొని మంత్రిగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా అహర్నిశలో కృషి చేస్తానని కోడిగుడ్ల పూర్ణిమ, 41 వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ సందర్భంగా తెలియజేశారు.

## పాండ్రంగి దివాన్జీసాగునీటి కాలువకి నీటిని విడుదల చేసిన చైర్మన్ రవిరాజు

పద్మనాభం, జూలై 11, ప్రభాతవార్త



మండలంలో పాండ్రంగి దివాన్జీ సాగునీటి కాలువకి శుక్రవారం కాలువ చైర్మన్ రాజాసాగి రవిరాజు మద్దిగ్రామం వద్ద గోస్తనీ నది నుండి సాగునీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐద సంవత్సరాల నుండి గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాలువ చెట్లు,పూడికతో నిండిపోయింది. ఈ విషయంను స్థానిక టీడీపీ నాయకులు రామరాజు, రైతులు తాను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా కాలువ అభివృద్ధికి సుమారు ఏడు లక్షల రూపాయలను విడుదల చేయించారన్నారు. ఈ నిధులతో ఇటీవల కాలువను అభివృద్ధి చేయడంతో సాగునీటిని విడుదల చేసినట్లు ఆయన అన్నారు. పాండ్రంగితో పాటు గొట్టిపల్లి, తాటితూరు, గ్రామాల పంట పొలాలలకి ఈ సాగునీరు అందుతుందని అన్నారు.

## నేడు పాపహోం రజతోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

పోలీస్ బ్యారెక్స్‌లో గల పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్టేట్ చిల్డ్రన్ (పాప హోమ్) ప్రాంగణంలో ఈరోజు సాయంత్రం 5గంటలకు పాపహోం రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాపహోం అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపాహెం వ్యవస్థాపకులు కోడె దుర్గాప్రసాద్, విశాఖ నగర పోలీస్ కమిషనర్ పాపాహం చైర్మన్ శంఖ బ్రత బాగ్జి హాజరవుతున్నట్లు తెలిపారు. సభ్యులు, దాతలు శ్రేయోభిలాషులు పాపాహం రజోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మద్దిగ్రామంలో 15న ముత్యాలమ్మ తల్లి పండుగ

పద్మనాభం, జూలై 11, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామ ప్రారంభంలో కొలువ దీరిన ముత్యాలమ్మ తల్లి పండుగను ఈ నెల 15న నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు చెప్పారు. ఎంపీపీ కె.రాంబాబు, గ్రామ పెద్దలు బుగత మదుసూదనరావు, కె.చిన్నప్పలనాయుడు, కె.తాతి నాయుడు, పూజారి అచ్చెన్న, సత్యనారాయణ, కనకల అప్పలరాజు, మాజీ ఎంపిటీసీ శ్రీను శుక్రవారం రామాలయంలో ఈ సందర్భంగా సమావేశమయ్యారు. ప్రతి ఏడాది గ్రామంలో వరివిత్తనాలు వేసిన తరువాత జూలై రెండవ వారంలలో ఈ పండుగను చేయడం ఆనవాయితీ అని అన్నారు. అయితే ఆదివారం పండుగ చాటింపు వేస్తారని అన్నారు. ప్రతి ఏడాది మాదిరాగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ.. చోరీ సొత్తు రికవరీ



ఆరిలోవ, జూలై 11, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 6వ లైన్ వివేకానంద నగర్ లో ఈ నెల 3వ తేదీన తాళం వేసిన ఇంట్లో ఓ దొంగ దొంగతనానికి పాల్పడి పోలీసులకు చిక్కాడు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ క్రైమ్ విభాగంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైమ్ ఏసిపి లక్ష్మణరావు, క్రైమ్ సీఐ చక్రధర్ రావు, ఎస్సై హరికృష్ణ పాల్గొన్నారు. ఏసీపీ లక్ష్మణరావు మాట్లాడుతూ వివేకానంద నగర్‌లో నివాసముంటున్న దర్శిని ప్రియా అనే మహిళ భర్తతో కలిసి వడ్డంగి పార్వతీపురం మన్యం జిల్లాలో ఉంటున్న తన అత్తింటికి వెళ్లేందుకు ఈ నెల మూడవ తేదీన ఇంటికి తాళం వేసి వెళ్లారు. మరల ఏడవ తేదీన రాత్రి ఊరు నుండి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి వెనుక తలుపు పగలగొట్టినట్లు గుర్తించారు. కంగారుపడి ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఐరన్ అలమరలో ఉన్న మూడు వరసల గల నెక్లెస్, ఉంగరం, బ్రాస్లెట్ దొంగల పాలైనట్లు గుర్తించారు. దీంతో మరుసటి రోజు ఆరిలోవ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలో దిగిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి, లోకల్ విచారణ ద్వారా నిందితుడు విశలకట్ల సాయికుమార్‌గా గుర్తించారు.



ఓల్డ్ డైరీ ఫార్మ్ జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులో తీసుకొని విచారించగా తానే దొంగతనం చేసినట్లు తెలపగా నిందితుడు వద్ద నుండి బంగారు ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు ఆరిలోవ క్రైమ్ పోలీసులు. నిందితుడు సాయికుమార్‌ను అదుపులో తీసుకొని అరెస్ట్ చేసినట్లు ఏసిపి తెలిపారు. ప్రతి ఇంటికి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలని, సీసీ కెమెరాలు ద్వారా దొంగతనాలను అరికట్ట వచ్చునని, ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని సమావేశంలో తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

గాజువాక,జూలై 11,ప్రభాతవార్త



జీవీఎంసీ 62వ వార్డు త్రినాథపురం గ్రామం లో తెదేపా ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు), ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇంచార్జి బాల విరాంజనేయులు పాల్గొని త్రినాథపురం, దుర్గానగర్, మీదుగా వార్డులో ఇంటింటికి తిరిగి గడిచిన గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరిస్తూ పర్యటనలో ప్రజలు వారి చెప్పిన సమస్యలు నివృత్తి చేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ కూటమిప్రభుత్వం నేరవేర్చుతుందని, అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనేసాధ్యంఅనిఅన్నారు. అర్హులందరూ ప్రభుత్వపథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో కూటమిపాలనపై హర్షంవ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో అధికారంఇచ్చిన ప్రజలకు అన్నీవర్గాలకు న్యాయం జరుగుతాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 19న తలసేమియా రన్ నిర్వహణ

విశాఖపట్నం, జూలై 11 ప్రభాతవార్త




ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ట్రస్ట్ సిఇఓ కె.రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలను తెలియ చేసేందుకు దశపల్ల హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తలసేమియా బాధితులకు మద్దతు తెలిపే గొప్ప లక్ష్యంతో ఈ రన్‌ను నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. తలసేమియా వ్యాధి గ్రస్తులకు వారి జన్మతహ వచ్చే జన్యు పరమైన వ్యాధి వల్ల వారిలో రక్తం తయారు కాదన్నారు. వారికి ప్రతి 21 రోజులకు ఒక సారి తప్పనిసరిగా రక్తం ఎక్కించి వారిని బ్రతికించు కోవాలన్నారు. దీనికి బోన్ మారో మార్పిడి చేస్తే బాగవుతుం దన్నారు. అయితే దీనికి 25 లక్షల వరకు ఖర్చు అవుతుం దన్నారు. యువతీ యువకులు పెళ్ళికి ముందు జన్యు పరీక్షలు చేయించు కోవడం ద్వారా దీన్ని వ్యాప్తిని కొంత వరకు నిరోధించ వచ్చున్నారు. ప్రతి తలసేమియా రోగిని రక్షించు కోవడానికి ఆరోగ్యకరమైన 10 నుంచి 12 మంది నిరంతర రక్త దాతలు అవసరమన్నారు. మన దేశంలో సుమారు 2 లక్షల మంది తలసేమియా బాధితులు ఉన్నారని, వీరికి తోడు ప్రతి ఏటా 15 వేల మంది అదనంగా తలసేమియా రోగులు జన్మిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజలందరూ ఈ తలసేమియా రన్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని, తలసేమియా బాధితులకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, విపత్తుల సమయంలో సహాయం, ఉపాధి కల్పన వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన గుర్తు చేశారు. ట్రస్ట్ ఎక్జిక్యూటివ్ అధికారి గోపి అదుసూపల్లి మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గురించి చాలా మందికి సరైన అవగాహన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి గ్రస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఎన్టీఆర్ ట్రస్ట్ ఇప్పటికే 25 పడకల సామర్థ్యంతో ప్రత్యేకంగా ఒక తలసేమియా కేంద్రాన్ని ప్రారంభించిందని ఆయాన వివరించారు. మనం చేసే సేవా కార్యక్రమాల్లో రక్తదానం అత్యంత గొప్పదని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహించే ఈ రన్‌లో పాల్గొని వారికి ధైర్యాన్ని ఇద్దామన్నారు. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగు నింపగలదని ఆయన ఉద్ఘాటించారు. తలసేమియా రన్‌లో పాల్గొనడం ద్వారా బాధితులకు మానసిక స్థైర్యాన్ని అందించాలని ఆయన కోరారు. తలసేమియ బాధితులను ఆదుకోవాలనే గొప్ప ఆశయంతో నిర్వహిస్తున్న ఈ తలసేమియా రన్లో విశాఖ నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి భరోసా ఇద్దామని పిలుపు నిచ్చారు. తమ కార్యక్రమానికి ప్రముఖ క్రీడాకారిణి కరణం మల్లీశ్వరి గ్రాండ్ అంబేసడర్‌గా వ్యవహరిస్తున్నా రన్నారు. ఆ రోజున బీచ్ రోడ్లో సింగర్ సమీర్ భరద్వాజ్ తో గ్రాండ్ మ్యూజికల్ నైట్‌ను నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ..సుభాష్ పొలిశెట్టి, వంశీశేఖర్, రవి కొమ్మినేని షో టైం తదితరులు పాల్గొన్నారు.

## 48వ వార్డు ప్రజలకు మీరు చేసిన సేవలు మరువలేనివి

### బదిలీ పై వెళ్తున్న సచివాలయం సిబ్బందికి వీడ్కోలు -డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్





విశాఖపట్నం, జూలై11, ప్రభాతవార్త

జీవీఎంసీ 46వ వార్డు లో ప్రజలకు ఎన్నో సేవలు అందించి వేరే ప్రాంతాలకు ఉద్యోగ రీత్యా బదిలీ పై వెళ్తున్న 27సచివాలయ సిబ్బందిని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఘనంగా సత్కరించారు.మెమంటో లు బహుకరించి వీడ్కోలు పలికారు. శక్రువారం జీవీఎంసీ 46వ వార్డులో జరిగిన కార్యక్రమంలో బదిలీ పై వెళ్తున్న సచివాలయం సిబ్బందికి కటుమూరిసతీష్ వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా కటుమూరి సతీష్ మాట్లాడుతూ 46వ వార్డు ప్రజలకి అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజల కోసం సేవలందించే సచివాలయం సిబ్బందిబదిలీపై మరో చోటికి వెళ్లడం తో బాదాకరంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 26వ వార్డులో నిత్యం ప్రజలకు సేవలు అందించే సిబ్బంది బదిలీ కావడంతో స్థానికులు తీవ్ర విచారాన్నా వ్యక్తం చేశారు. తమలో ఒకరిగా కలిసిపోయి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న సచివాలయ ఉద్యోగులు మరో ప్రాంతానికి బదిలీ కావడం విచారకరమని అన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా బదిలీలు తప్పు అని ఈసందర్భంగా సతీష్ తెలిపారు. మీరు ఎక్కడున్నా ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ నెంబర్ సేనాపతి అప్పారావు, బి గోవిందరాజు , కె చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో విస్తృత్త స్థాయి సమావేశం

### విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కె కె రాజు

### తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు




విశాఖపట్నం, జూలై 11, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియెఆజకవర్గం వైసీపీ పార్టీ తూర్పు నియెఆజకవర్గం సమన్వయకర్త మెఉల్లి అప్పారావు అధ్యక్షతన శుక్రవారం మద్దిలపాలెం వైసీపీ పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ జిల్లా అధ్యక్షులు ఉత్తర నియెఆజకవర్గం సమన్వయకర్త కెకె రాజు, ఏపీ ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, విశాఖ జిల్లా శాసనమండలి సభ్యురాలు, వైఎస్ఆర్సిపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, విశాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ,వార్డు అధ్యక్షులు , జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు మహిళా ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు మహిళా విభాగం నాయకులు, కార్యకథర్తలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో భూ కబ్జాకు పాల్పడిన ముగ్గురు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన నార్త్ సబ్ డివిజన్ ఏసిపి ఎస్ అప్పలరాజు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పూర్వీకుల స్థలం అంటూ తప్పుడు పత్రాలు సృష్టించి అర్ధరాత్రి సమయంలో రేవల్లపాలెం దగ్గరలో బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్ కాలనీ లేఅవుట్ లో 1500 గజాల స్థలమును చదును చేస్తుండగా అడిగిన అసలు స్థల యజమానులపై దౌర్జన్యానికి పాల్పడిన ముగ్గురు యువకులను పీఎం పాలెం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం పీఎంపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీటి వివరాలను నార్త్ సబ్ డివిజన్ ఏసిపి ఎస్ అప్పలరాజు వెల్లడించారు. అమలాపురం, కోనసీమ జిల్లాకు చెందిన ఆర్ ఎస్ ఎస్ ప్రకాశ్ రావు(72) 1983 సంవత్సరంలో మధురవాడ, రేవల్లపాలెం గ్రామంలో బ్యాంక్ ఆఫీసర్స్ హౌసింగ్ కాలనీ లేఔట్ నందు ప్లాట్ నెంబర్ 4 లో 300 గజాలు స్థలాన్ని కొనుగోలు చేశారు. అప్పటినుండి ఆ స్థలం ఆయన ఆధీనంలోనే ఉంది. అయితే గత నెల 28న అర్ధరాత్రి మధురవాడకు చెందిన బెవరా అనిల్ కుమార్, బెవరా వెంకటేష్, పాగోటి దిలీప్ కుమార్ మరి కొంతమందితో జెసిబిలు, లారీలు తెచ్చి ప్రకాశరావు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి జెసిబితో ప్లాట్లను చదును చేసి చుట్టుపక్కల ఉన్న మరికొన్ని ప్లాట్లను కూడా చదును చేసి చుట్టూ గోడ కట్టడానికి ప్రయత్నించారు. విషయం తెలిసిన ప్రకాశరావు వారిని అడుగగా అతనిని భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో ప్రకాశరావు స్థానిక పోలీసుల కు ఫిర్యాదు చేయగా ఆక్రమణకు పాల్పడిన పై ముగ్గురిపై వివిధ సెక్షన్ల కింద కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించారు. దర్యాప్తులో మధురవాడ రేవల్లపాలెం గ్రామానికి చెందిన బెవరా అనిల్ కుమార్, అతని సోదరుడు బెవర వెంకటేష్ శ్రీకాకుళం జిల్లా, లక్ష్మీపురం గ్రామం సారవకోట మండలంకు చెందిన పాగోటి దిలీప్ కుమార్ కలిసి గత కొన్ని సంవత్సరాల నుండి రేవల్లపాలెం పరిసర ప్రాంతాల్లో ఉంటూ, మధురవాడ పరిశర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ల్యాండ్‌ను ఎంచుకొని వాటికి సంబంధిం చిన పూర్వ డాక్యుమెంట్స్ సంపాదించి, తాత ముత్తాతలు పేర్లు ఉన్నాయని ఆ స్థలాలపై తప్పుడు పత్రాలును తయారు చేసి ఆక్రమణ చేసి అక్రమంగా అమ్మడానికి ప్రయత్నించారు. అదే విధంగా పై కేసులో బెవరా అనిల్ కుమార్, పగోటి దిలీప్ కుమార్ సహాయంతో ముత్తాత పేరున ల్యాండ్ ఉన్నదని వారి కుటుంబ సభ్యులు కొంతమంది చేత ఒక తప్పుడు డాక్యుమెంట్‌ని తయారు చేయించి దాన్ని ఉపయోగించి ప్రకాశరావు ఆస్తిని కాకినాడకు చెందిన రామ పద్మజ అనే వ్యక్తికి అమ్మివేశారు. అంతేకాకుండా అర్ధరాత్రి సమయమలో కొంత మంది వ్యక్తులును తీసుకువెళ్లి జెసిబి, లారీలతో అక్రమంగా చొరబడి ఆ స్థలాన్ని చదును చేసి, ఆక్రమించు కొని చుట్టూ ఫెన్సింగ్ చేయాలని ప్రయత్నం చేస్తుండగా విషయం తెలుసుకొని ప్రకాశరావు వారిని అడుగగా అతనిపై దౌర్జన్యం చేసి భయభ్రంతులుకు గురి చేసారు. ఇది వరకు కూడా అనిల్ కుమార్, దిలీప్ కుమారులు కలిసి తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి 2019 సంవత్సరంలో 2025 సం. జనవరిలో కూడా కొంతమంది బాధితుల భూములను ఆక్రమించుకున్నట్టు పోలీసులు గుర్తించారు. ముద్దాయిలైన బెవరా అనిల్ కుమార్, బెవారా వెంకటేష్, పాగోటి దిలీప్ కుమార్ ను అరెస్టు చేసి వారి నుండి మదురవాడకు సంబందించిన మొత్తం ల్యాండ్ రెవెన్యూ ఆడంగల్, ఎఫ్ఎంబి బుక్‌లు స్వాధీన పరుచుకొని కోర్టులో హాజరు పరిచారు. పై ముద్దాయిల ద్వారా ఎవరైన భాధితులు మోసపోయి ఉంటే తక్షణమే పోలీసు స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని ఏసిపి అప్పలరాజు తెలిపారు. సమావేశంలో సీఐ జి.బాలకృష్ణ, ఎస్.ఐ.రాము పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/11/2025 11:46 PM Page 1






## మాకవరపాలెం పిఎసిఎస్ అధ్యక్షులుగా శ్రీరంరెడ్డి వెంకట చినబాబు

**మాకవరపాలెం, జూలై 11, ప్రభాతవార్త**



మాకవరపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా శీరంరెడ్డి వెంకట చినబాబు నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందినట్లు పిఎసిఎస్ సీఈవో భూషణరావు తెలియజేశారు. చినబాబు తో పాటు మరో ఇద్దరు డైరెక్టర్లుగా రాచపల్లికి చెందిన అడిగర్ల రాంబాబు(బిజెపి) తాడపాలకు చెందిన గనిశెట్టి శంకర్రావు పాలకవర్గ సభ్యులుగా ప్రభుత్వ నియమించింది. పిఎసిఎస్ అధ్యక్షులుగా నియమించబడిన శీరంరెడ్డి వెంకట చినబాబు మండలంలోని గిడుతూరు మాజీ సర్పంచ్ గా నీటి సంఘం అధ్యక్షులుగా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా మంచి గుర్తింపు ఉంది. మాకవరపాలెం పిఎసిఎస్ అధ్యక్షులుగా ముందుగా ఊహించినట్లుగానే చిన్న బాబు పేరు ఖరారు అయిందని టిడిపి శ్రేణులు చెప్తున్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో 15వ వార్డులో సుపరి పాలన తొలిఅడుగు

**ఎలమంచిలి, జూలై 11, ప్రభాతవార్త**



పట్టణంలోని 15వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, నియోజవర్గ పరిశీలికులు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పాటు సుపరిపాలన అందించిందని, ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అభివృద్ధి ఏంటో ఈ ఒక్క సంవత్సరం కాలంలోనే అర్థమైందని, గత ప్రభుత్వంలో విధ్వంసం జరిగిందని, ఈ ప్రభుత్వంలో వికాసం వైపు అడుగులు పడుతున్నాయని, తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందించడం జరిగిందని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఈ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని, నెలరోజుల పాటు సుపరిపాలన కార్యక్రమంపై ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు రమణ, రామకృష్ణ, కరణం రవికుమార్,వార్డ్ అధ్యక్షులు దాడి రమేష్, కర్రేడ్ల మల్లికార్జున, రామకృష్ణ, యూనిట్ ఇన్చార్జులు బీసెట్టి చిన్నారావు, ఎల్లపు గోపి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## జోగంపేట జడ్పీ హైస్కూల్లో బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**గొలుగొండ జులై 11 ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు బదిలీపై వెళుతున్నా బోధనా విధానం విద్యార్థులకు ఎప్పటికీ చిరస్మరణంగా ఉంటాయని ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం అన్నారు. జోగంపేట హై స్కూల్ నుండి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు వి.సరోజినీతో పాటు ఇతర ఉపాధ్యాయులను సన్మానించారు. అదే సమయంలో కొత్తగా బదిలీపై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా స్వాగతించి సత్కరించారు. అనంతరం మాట్లాడిన మాజీ ప్రధానోపాధ్యాయులు వి.సరోజినీ జోగంపేట పాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా పనిచేయడం నా జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకాలుగా గుర్తు చేసుకున్నారు. సహచర ఉపాధ్యాయుల సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ,బాధతో వీడుతున్నప్పటికీ,అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఉద్వేగంగ భరితమయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక పెద్దలు, ఉపాధ్యాయుల సేవలను విద్యార్థులు నెంబర్ వేసుకున్నారు. సంతోషంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 19 మందికి సియం రిలీఫ్ఫండ్ 15 లక్షల చెక్కుల పంపిణీ


**ఎలమంచిలి, జూలై 11, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, రాజాన రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి బూతులోని గడపగడపకు తెలుగుదేశం పార్టీని తీసుకు వెళ్లాలని, ఎలమంచిలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దశగా తీసుకువెళ్లాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా అతి చిన్న వయసు గల రాంబిల్లి మండలం ద్వారపూడి గ్రామానికి చెందిన లెక్కల యశ్వంత్ ను సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నియోజకవర్గంలోని 19 మందికి 15,71,609చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, లాలం భరత్, పీలా తులసీరామ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా కార్యనిర్వ హణ కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, ఎంపీటీసీ నర్సింగరావు, వెంకటరావు, క్లస్టర్ ఇంచార్జిలు కరణం రవికుమార్,దాడి రమేష్,యూనిట్ ఇన్చార్జిలు గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధిపై శిక్షణ

**రాంబిల్లి ప్రభాతవార్త**



ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి కోరారు, స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బందికి పంచాయతీల అభివృద్ధి లక్ష్యాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా పేదరికం లేని సమాజం, క్లీన్ అండ్ గ్రీన్, చిల్డ్రెన్ ఫ్రెండ్షిప్, ఉమెన్ ఫ్రెండ్షిప్, తాగునీరు తదితర 9 అంశాలపై శిక్షణ ఇచ్చారు , పంచాయతీ అభివృద్ధి సూచిక ప్రకారం సంబంధిత అధికారులు ఈ లక్ష్యాలను 2030 నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ శిక్షణలో ఎంపీడీవో ఎన్ జే మాధవి, ఈఓపిఆర్డి బివిఎస్ రాజు పాల్గొన్నారు.

## అనధికారిక మట్టి తవ్వకాలు.. అధికారులు ఉన్నారా

**ఎలమంచిలి, జూలై 11, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో అనధికారిక మట్టి తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి. మట్టి తవ్వకాలు చేపట్టాలంటే ముందుగా రెవెన్యూ అధికారుల నుండి అనుమతి పొందాలి, కానీ మున్సిపాలిటీ పరిధిలో విలీన గ్రామాల్లో మట్టి తవ్వకాలు జోరుగా జరుగుతున్న ఎక్కడ అధికారులు అక్రమ తవ్వకం దారులపై చర్యలు చేపట్టడం లేదు. ఇదే అదనగా కొంతమంది శేషుకొండ పరిసరాల ప్రాంతాలలో రాయిని అక్రమంగా తరలిస్తున్నారు ఎప్పటికైనా అధికారులు అక్రమ తవ్వకం జరిపే వారి పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

**అనకాపల్లి, జూలై 11, ప్రభాతవార్త**



అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో ఇండ్లు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు హెచ్చరించారు. మునగపాకలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్వాసితుల 24 గంటల దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో ఇల్లు భూములు కోల్పోతున్న బాధితులకు నగదు రూపంలో నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు మాట మార్చి టి డి ఆర్ బాండ్లు తెరపైకి తీసుకురావడం నిర్వాసితులను దగా చేయడమే అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో టిడిఆర్ బాండ్లు నిరుపయోగమే తప్ప ఉపయోగం ఉండదన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు అండగా ఉంటామని చెప్పిన కూటమి నాయకులు నేడు మాట మార్చి మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధికి మేము ఏనాడూ ఆటంకం కాదని అదే అభివృద్ధి పేరుతో నిర్వాసితులకు అన్యాయం జరిగితే సిపిఎం చూస్తూ ఊరుకోదని మండిపడ్డారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకరరావు, గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నిర్వాసితులకు నగదు రూపంలో పరిహారం చెల్లించకపోవడం వలన చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తిరుగుబాటు చేస్తే ప్రభుత్వాలు దిగిరావాలన్నారు. నిర్వాసిత సంఘ కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ అనకాపల్లి అచ్చుతాపురంఅచ్చుతాపురం గుంత ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నేడు అధికారంలోకి రాగానే ఈ ప్రాంత సమస్యలను విస్మరించారన్నారు. ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నగదుతో పాటుగా ఇళ్ల స్థలాలు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, నిర్వాసితులు కర్రీ అప్పారావు, ఎస్ బ్రహ్మాజీ, కాండ్రేగుల రామ సదాశివరావు, సెరగడం కన్నుమ నాయుడు, బుద్ధ రంగారావు, కూండ్రపు సోము నాయుడు, బొడ్డేడ రామ్ కుమార్, టెక్కలి జగ్గారావు, కాండ్రేగుల బాబురావు, కడారి అప్పారావు, మారిశెట్టి వెంకట అప్పారావు, ఆడారి రామకృష్ణ, కాండ్రేగుల ఆది బాబు, కే సత్యనారాయణ, ఎన్ వి ఎస్ నారాయణ, దాడి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమక్షంలోనే సుజల స్రవంతి ప్రాజెక్టు భూములు సర్వేస్పెషల్ డిప్యూటీ కలెక్టర్..రమామణి

**కశింకోట, జూలై 11, ప్రభాతవార్త**



సుజల స్రవంతి ప్రాజెక్ట్ భూముల సర్వే రైతుల సమక్షంలోనే జరుగుతుందని సుజల స్రవంతి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి తెలిపారు. ఉగ్గిని పాలెం రెవిన్యూ పరిధిలో రైతులు భూము లు సర్వే జరిగి భూసేకరణలో భాగంగా భూమికి రేటు నిర్ణయించే కార్యక్రమం ఉగ్గిని పాలెం సచివాలయంలో శుక్రవారం నిర్వహించారు. కార్య క్రమంలో సుజల స్రవంతి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమామణి అధికారులు ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు రైతులతో మాట్లాడుతూ ఎకరా మార్కెట్ రేట్ ప్రకారం 45 లక్షల వరకు అంచనా ఉంది. దీనికి రెండున్నర రెట్లు రైతులకు అందేటట్లు కృషి చేస్తాం అని అన్నారు. రైతులు మాత్రం మూడు రెట్లు అందేలా చూడాలని కోరారు. పై అధికారుల దృష్టికి ఈ విషయం తెలియజేస్తామన్నారు. రైతుల సమక్షంలో సర్వే జరిపి బోర్డర్ నిర్ణయించి రైతు దగ్గర సంతకాలు తీసుకుని మరలా అధికారులు రైతు సమక్షంలో మీటింగ్ జరిపిన తర్వాత మాత్రమే భూ సేకరణ జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణ మూర్తి, ఉగ్గిని పాలెం సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు టీడీపీ మండల ఉపాధ్యక్షులు కలగా సోమేశ్వరరావు, కూటమి నాయకులు కలగా గోవింద్, కలగా పార్వతి, కలగా శ్రీను ఎస్ ఆర్ కె, కరణం వెంకట రమణ, కరణం గోవింద్, పరవాడ పాలెం సర్పంచ్ బలిజి ముసిలినాయుడు, మంగ, ఉప సర్పంచ్ గొంతిని ఈశ్వరరావు, సేనాపతి కృష్ణ, కడిమి శ్రీను, బలిజి సాంబ శివ తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్ సీసీలో 3 ఫిర్యాదులు

**కసింకోట, జూలై 11, ప్రభాతవార్త**



కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఎమ్మెల్ సిసి కార్యక్రమంలో మూడు ఫిర్యాదులు వచ్చాయని ఎంపీడీవో వివి రవికుమార్ తెలిపారు. వాటిలో రెండు వాయిదా పడ్డాయని, ఒక ఫిర్యాదు పరిష్కారం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని వివిఎల్ సుభాషిని, డిప్యూటీ తాహసిల్దార్ రామకృష్ణ, కసింకోట ఎస్సై లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు రుణాలు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు ఖరీఫ్లో భాగంగా రుణాలను డిసిసిబి చైర్మన్ కోన తాతారావు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఎస్ .రాయవరం మండలం గోకుల పాడు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు ఆయా సొసైటీల అధ్యక్షులు సమక్షంలో రుణాలు అందజేశారు. అనంతరం మొట్టమొదటిసారిగా వచ్చిన చైర్మన్ తాతారావును నూతనంగా ఎన్నికైన చైర్మన్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం బుజ్జి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్దం, జిల్లా పార్టీ నాయకులు కురం దాసు నూకరాజు, ఆకేటి గోవిందరావు, పాము గణేశ్వరరావు, కోన అప్పలరాజు, ఎలమంచిలి చంద్ర రావు, సొసైటీ అధ్యక్షులు దార్ల కృష్ణ, వెలగా శ్రీనివాసరావు, రెడ్డి నవీన్ తదితరులు ఉన్నారు.

## నీటి తీరువా వసూలు సహకరించండి

**మాకవరపాలెం, జూలై 11, ప్రభాతవార్త**



రైతు నుంచి నీటితీరువా కట్టే విధంగా సాగునీటి సంఘాలు సహకరించాలని తహసీల్దార్ బి. వెంకటరమణ కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ సమావేశంలో మండలంలో 10 సాగునీటి సంఘాలు సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతీ సాగురైతు తప్పని సరిగా నీటి తీరువా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె. నూకరాజు మాట్లాతూ మాకవరపాలెం మండలానికి సంబంధించి 10 సాగినీటి సంఘాలు ఉన్నాయన్నారు. దీనికి సంబంధించి 70 లక్షలు నీటి తీరువ డిమాండ్ ఉందన్నారు. ఎంతవరకు గతంలో 1,50,000 వసూలు అయినట్లు డిటి తెలిపారు. దీనిపై సాగినీటి సంఘాల సభ్యులు స్పందిస్తూ సాగినీటి సంఘాలు ఏర్పడిన తర్వాత సంఘాల ద్వారా ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. ఇటువంటి సమయంలో రైతులను నీటి తీరువ చెల్లించమని చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలుగా లేని నీటి తీరువా ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది అంటూ అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఇంజనీర్ రామన్నపాత్రుడు మాట్లాడుతూ మండలంలో ఇరిగేషన్ శాఖ నుంచి పలు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సాగినీటి సంఘాలు ఏర్పడినాటి నుంచి ఎటువంటి అభివృద్ధి పనులు చేయకపోవడం వలన రైతులకు సమాధానం చెప్పడం కూడా కష్టంగా ఉందన్నారు. దాదాపు ఖరీఫ్ సీజన్ వచ్చేసిందని ఇంతవరకు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని ఇరిగేషన్ అధికారి నిలదీశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ నూతన అధ్యక్షులు శ్రీరంరెడ్డి వెంకట చినబాబు లచ్చన్నపాలెం టిడిపి పోతల రాంబాబు, కోసూరు మండలంలోని పది సాగునీటి సంఘ అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని లారీ డ్రైవర్ మృతి

### - మరో ఇరువురికి తీవ్ర గాయాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని వెదుళ్ళ పాలెం జాతీయ రహదారిపై గురువారం రాత్రి ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చందగా ద్విచక్ర వాహనం నడుపుతున్న ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై సన్నీ బాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామానికి చెందిన మందపాటి ఏసు తూర్పుగోదావరి జిల్లా తుని నుంచి విశాఖపట్నం వైపు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. వెదుళ్ళ పాలెం వద్దకు వచ్చేసరికి ఎదురుగా ఉన్న కనకమాలక్ష్మి హోటల్లో భోజనం చేసేందుకు రోడ్డు దాటుతుండగా అడ్డు రోడ్డు నుంచి పాయకరావుపేట వైపు వెళ్తున్న ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డుకు చెందిన అమరారం, శివరాం లు కలసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా బలంగా ఢీకొట్టారు. ఆ ప్రమాదంలో మందపాటి ఏసుకు తలకు బలం ఆయన గాయం కావడంతో తూర్పుగోదావరి జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు మృతి చెందాడు. ద్విచక్ర వాహనం నడిపిన ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సత్తెమ్మతల్లి జాతర.. తరలి వచ్చిన వేలాది మంది భక్తులు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎనిమిది దశాబ్దాలుగా చింతలపాటి రాజుల ఇలవేల్పుగా నిత్య నీరాజనాలందుకుంటున్న మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు సత్తెమ్మ తల్లి జాతర వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా ముగిసింది. స్వర్గీయ చింతలపాటి వెంకట సూర్యనారాయణరాజు, పద్మనాభరాజు,వేంకటపతిరాజు "రాజవంశీయుల" ఇలవేల్పుగా, ఆరాధ్యదైవంగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా గత ఎనిమిది దశాబ్దాలుగా శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారు నిత్య నీరాజనాలందు కొంటున్నారు. ఆషాడమాసంలో తొలి ఏకాదశి తర్వాత వచ్చే గురువారంనాడు ప్రతి ఏడాదీ అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో కోస్తాంధ్ర నలుమూలల నుండి వేలాది భక్తులు పాల్గొని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. తప్పెటగుళ్ళు, మేళతాళాలతో అమ్మవారి ఊరేగింపు, బుర్రకథలు తదితర సాంస్కృతిక, వినోద కార్యక్రమాలలో జాతర మహోత్సవంలో పాల్గొన్న భక్తులు ఆద్యంతమూ ఆనంద పారవశ్యంతో మంత్రముగ్దులైనారు.ఉత్సవ నిర్వహణలోను, ప్రసాద వితరణ, మంచి నీరు వంటి సదుపాయాలను కల్పించడంలో చిన్న దొడ్డిగల్లు సత్తెమ్మతల్లి ఆలయ కమిటీ యువ సేవాబృందం తమ సేవలనందించిన తీరు అద్భుతం. ఆలయ ప్రధాన నిర్వాహకులు నడింపల్లిసూర్యనారాయణ రాజు(రాజబాబు) నేతృత్వంలో జరిగిన ఈవేడుకల్లో కాకర్లపూడి మురళీ,చింతలపాటి శ్రీనివాసరాజు, రామకృష్ణరాజు,వాకర్స్ ఇంటర్నేష్నేషనల్ చైర్ పర్సన్ సి హెచ్. వంశీ కృష్ణ వర్మ , మిత్ర, శేషవర్మ, తదితరులు పాల్గొన్నారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా నక్కపల్లి సి ఐ కే కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఎస్ ఐ సన్నీ బాబు చర్యలు చేపట్టారు. మండలానికి చెందిన వీసం రామకృష్ణ తోపాటు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## పాఠశాలల్లో పండగ వాతావరణం.. సందడి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో పెదబోదుగల్లం పాఠశాల తో పాటు రెసిడెన్షియల్, పలు ఎలిమెంటరీ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాల తో సహా అన్నిచోట్ల ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు సందడి చేశారు. మండల ప్రత్యేక అధికారి విజయ, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తి, ఉపతాహసిల్దార్ నారాయణరావు, ఎంఈఓ కే. నరేష్ లతోపాటు పలువురు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాతంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో భాగస్వాములై విజయవంతం చేశారు. పలు పాఠశాలలో ఆటపాటలతో తల్లిదండ్రులు సందడి చేయగా ఆటపాటల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కేజీబీవీ పాఠశాల నందు ప్రిన్సిపాల్ సలీమా తోపాటు సహ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు నేరుగా పిల్లలకు భోజనాలు వడ్డించారు. హెచ్.ఎమ్ ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో పెద్ద బోధిగలం ఉన్నత పాఠశాలలో సంబరాలు సంబరాలు అంటాయి. గ్రామస్తులు ఉప తాసిల్దార్ నారాయణరావు, ఎంపీటీసీ సభ్యులు గొర్ల గోవిందు, దుర్గ, పాఠశాల కమిటీ చైర్మన్ మహబూబా నిషా, ఇమామ్, హుస్సేన్, ప్రముఖ న్యాయవాది ఎంఎ రజాక్, బషీర్ లచేతుల మీదుగా గ్రామ పెద్దలు గురు పౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్వి ఎస్ ఆచార్యులు ఎస్ ఫాల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, వి.పద్మావతి, శ్రీదేవి, నాగేశ్వరరావు, రమేష్ బాబు తో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకుపాలెం ఇంటింటి ప్రచారంలో బుద్ధ

**అనకాపల్లి, జూలై 11, ప్రభాతవార్త**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని ఇంటింటి ప్రచారం చేసారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలపై జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ ప్రజలకు అబద్ధ ప్రచారాలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడం లేదని లబ్ధిదారులను మోసం చేస్తున్నారని జగన్ రెడ్డి కుయుక్తులు ప్రజలు నమ్మవద్దని ఇప్పటికే సూపర్ సిక్స్ పథకంలో మెగా డీఎస్సీ ఉచిత గ్యాస్ సిలిండర్ ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం పెన్షన్ పథకాలు వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 15 000 ప్రతి నెల ఇంటి వద్దనే పెన్షన్ ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం 3400 కోట్లు పెన్షన్ పథకానికే ఖర్చు చేస్తున్నారని, తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉన్నా 15000 చొప్పున 67 లక్షల మందికి పదివేల కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబి, శరగడం నాగేశ్వరరావు, పోలమరశెట్టి సూరిబాబు, ఆడారి నారాయణరావు, కొయిలాడ జగదీశ్వర రావు, పివి అప్పలస్వామి నాయుడు, ఆడారి ఆనంద్, గణేష్ మల్ల కన్నం నాయుడు పోలమరశెట్టి గిరినాయుడు, దాడి సత్యనారాయణ, దాడి రాము, బుద్ధ శివనాయుడు మహిళలు పాల్గొన్నారు.

## గంజాయి.. నార్కోటిక్ పై డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**గొలుగొండ జులై 11, ప్రభాతవార్త**



గంజాయి అక్రమ నిలవలు తరలింపు పై జిల్లా ఎస్పీ ఆదేశాలతో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో గొలుగొండ మండలం ఏటి గైరంపేటలో నార్కో టిక్ డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ పి రామారావు తెలిపారు. గ్రామాల్లో ఉన్న షాపులు, దుకాణాలు లోపల బయట డాగ్ తో శోధాలు జరిపారు. అలాగే ఏజెన్సీ నుంచి మైదాని ప్రాంతానికి వచ్చే దారిలో సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశామని అన్నారు. ప్రధానంగా దుకాణ సముదాయాల్లో గార్డెనింగ్ చర్చ్ పై సీ స్వయంగా పరిశీలించారని తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా చేసే వాళ్ళ వివరాలతో పాటు, పాత నేరస్తులపై కూడా ప్రత్యేకంగా ఉంచామని అన్నారు. గంజాయి అక్రమ రవాణా పై ఉన్న అధికారుల ఆదేశాల అనుసారం గట్టిగా ఉంచామని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద సిబ్బంది పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి వివరాల నమోదు చేసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించండి.. ఎండిఓకి వినతి

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



నాలుగు నెలల నుంచి పారిశుధ్య కార్మికులుకు జీతాలు అందక ఇబ్బంది పడుతున్నామని తక్షణమే జీతాలు చెల్లించాలని కోరుతూ జనసేన నాయకులు పిక్కి స్వామి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ఎండిఓ దెందుకూరు సీతారామరాజుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని రాజయ్యపేట గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్నామని కార్యదర్శి జీతాలు చెల్లింపులు విషయంలో కొద్దిగా నిర్లక్ష్యంగా ఉన్నారని తక్షణమే చెల్లింపులకు ఆదేశించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలు నుంచి జీతాలు అందలేదని ఆవేదన వ్యక్తం. ఎండిఓ ని కలిసిన వారిలో పారిశుధ్య కార్మికుడు అప్పారావు, జనసైనికులు దైలపల్లి కాశి, పొన్నాడ భూలోక ఉన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/11/2025 11:46 PM Page 1






# జిల్లాలో రూ.1000 కోట్లతో రోడ్ల నిర్మాణాలు

- గిరిజన కాఫీ అంతర్జాతీయ ఖ్యాతి
- గంజాయి రహితమే అందరి లక్ష్యం
- జిల్లా ఇంచార్జి మంత్రి గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి






**పాడేరు, జూలై 11, ప్రభాతవార్త**

జిల్లాలో రూ.1 వెయ్యి కోట్లతో రహదారులను నిర్మిస్తున్నామని జిల్లా ఇంచార్జి మంత్రి గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభించామని మరి కొన్ని రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో చైతన్యం 2005, గంజాయి సాగు రహితమే లక్ష్యంగా నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 2 కోట్ల ఉద్యానవన మొక్కలను గిరిజన రైతులకు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి నుండి రాష్ట్రాన్ని కాపడడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు యజ్ఞం చేస్తున్నారని అన్నారు. గంజాయి కి ప్రత్యామ్నాయంగా రైతులకు సిల్వర్, సపోటా, మామిడి, జామ, నేరేడు,నిమ్మ, పనస, సీతాఫలం,జాఫ్రా మొక్కలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించ డమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి తల్లికి వందనం అందిస్తున్నామని అన్నారు. జిల్లాలో 9 లక్షల జనాభా ఉంటే లక్ష బంగారు కుటుంబాలు (పేదలు) ఉన్నారని చెప్పారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని వారి ఆర్థికాబివ ృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపు నిచ్చారు. పీ4 విధానంలో అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. గంజాయి రహితంగా జిల్లాను తీర్చి దిద్ది జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. 90 శాతం గంజాయి నిర్మూలన జరిగిందన్నారు. గిరిజన కాఫీ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిం దన్నారు. లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు చర్యలు చేపట్టామన్నారు. రూ.3.73 కోట్ల ఆస్తులు జప్తు చేసాం హోం మంత్రి వంగలపూడి అని తమరొక అతిథి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఆంధ్రా ఊటీ అల్లూరి జిల్లా అన్నారు. ఇంత మంచి వాతావరణంలో జీవించడం అదృష్ట మన్నారు. గిరిజనులంటేనే మంచి పేరుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో అరకు, పాడేరు ప్రాంతానికి మంచి ప్రత్యేత ఉందన్నారు. అమాయిక గిరిజనులతో గంజాయి సాగు చేయిస్తున్నారని అన్నారు. గంజాయి సాగుపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. గంజాయి సాగు, రవాణా చేస్తున్న స్మగ్లర్ల నుండి రూ.3 కోట్ల 73 లక్షల 80 వేల విలువైన ఆస్తులను జప్తు చేసామన్నారు. రెండు గంజాయి మొక్కలను సాగు చేసినా నేరమన్నారు. గంజాయితో పట్టుబడితే ఆరు నెలలు బెయిల్ రాదని అన్నారు. గంజాయి రహిత ఏజెన్సీ ని నిర్మించి జిల్లా కు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. గంజాయి సాగు చేయడం, రవాణా చేస్తూ పట్టు బడితే 10 నుండి 20 ఏళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. ఇటీవల విశాఖపట్నం సెంట్రల్ జైలు సందర్శించినపుడు పరిశీలిస్తే తొమ్మిది వందల గంజాయి నేరస్తులుంటే వారిలో ఏడువందల మంది గిరిజన పిల్లలున్నార న్నారు. దళారులు గిరిజన రైతులను మోసం చేసి గంజాయి సాగు చేయిస్తూ గిరిజనులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాది 13 వేల ఎకరాలకు మొక్కలు పంపిణీ చేసామన్నారు. ఈ ఏడాది 35 వేల ఎకరాల్లో పండ్ల తోటలు పెంపకానికి మొక్కలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో పసుపు విత్త నాలు పంపిణీ చేయడానికి జిల్లా కలెక్టర్ చర్చించడం జరిగింద న్నారు.కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.54 కోట్లతో 35 వేల ఎకరాలలో పండ్లతోటలు పెంపకానికి మొక్కలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఆదేశాల మేరకు రానున్న 3,4 ఏళ్ల లో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంపకాన్ని విస్తరిస్తున్నా మన్నారు. జిల్లాలో పోలీసు, వ్యవసాయం, ఉద్యానవనం, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామని చెప్పారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన పై అందరిని చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఆధునిక సాంకేతక పరిజ్ఞానం డ్రోన్ల సహాయంతో 93 ఎకరాల గంజాయి సాగును గుర్తించి నిర్మూలిండం జరిగిం దన్నారు. గంజాయి సాగు చేస్తున్న 325 కుటుంబాలను గుర్తించి ప్రత్యామ్నాయ పంటలను అందిస్తున్నామని చెప్పారు. ఈగల్ క్లబ్లును ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేస్తున్నామన్నారు. 1631 గ్రామాలలో గంజాయి నిర్మూలనపై అవగాహనా సదస్సులు నిర్వహించామన్నారు.స్వచ్ఛ సంకల్పం గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సమావేశంలో ఈగల్ ఇన్ స్పెక్టర్ జనరల్ రవికృష్ణ, రంపచోడ వరం ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవి,జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, విజయ నగరం రీజియన్ ఆర్టీసి చైర్మన్ దొన్నుదొర, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఈగల్ ఎస్పీ కె.నగేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన పార్టీ పాడేరు ఇంచార్జి వంపూరి గంగులయ్య, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, డ్వామా పిడి డా. విద్యాసాగర్, జిల్లా వ్యసాయాధికారి ఎస్. బి. ఎస్ నంద్, వివిద శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మూసివేత ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి: రాష్ట్ర మాజీ మంత్రి బాలరాజు

**చింతపల్లి జూలై 11 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా చింతపల్లి కేంద్రముగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద నిర్వహించబడుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను యధావిధిగా కొనసాగించేం దుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. శుక్రవారం చింతపల్లిలోని ఆయన నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో, సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను తాను ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో చింతపల్లి కేంద్రం గా 2011 లో నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి స్థలమును కూడా కేటాయించ డం జరిగిందని, రాష్ట్రంలోనే ఏకైక సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల చింతపల్లి లోనే ఏర్పాటు చేయడం జరి గిందన్నారు.అన్ని సౌకర్యాల తో అప్పటినుండి సుమారు 14 సంవత్సరాలపాటు సేంద్రీ య వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విజయవంతంగా కొనసాగుతుందని, గిరిజన ప్రాంత విద్యార్థులతో పాటు దూరప్రాంతాల నుంచి కూడా చింతపల్లి వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలలో చేరి, విద్య ను అభ్యసిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యా లయం ఉన్నతాధికారుల నుంచి చింతపల్లి లో ఉన్న సేంద్రియ వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలను మూసి వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చాలా బాధాకర మన్నారు. ఏజెన్సీ ప్రాంత పరిస్థితులను దృష్టిలో ఉంచు కొని దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవకాశాలు లేక లేకపోవడం వంటి విషయా లను దృష్టిలో ఉంచుకొని, గిరిజన ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఈ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలలను ప్రారంభిం చడంతోపాటు, ఏజెన్సీ ప్రాంత వ్యవసాయ రంగానికి అను కూలంగా ఉండటంతో విద్యా ర్థుల సౌకర్యార్థం చింతపల్లి కేంద్రంగా సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కొత్త విద్యా సంస్థలు ఏజెన్సీ ప్రాంతానికి మంజూరు కాకపోగా, విజయ వంతంగా కొనసా గుతున్న సేంద్రీయ వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాలల వంటి వాటిని, వివిధ కారణాలను చూపి, మూసివేత దిశగా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడం ఈ ప్రాంత వాసిగా, అభివృద్ధిని కోరుకునే వారిలో ఒకనిగా ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కావడం మనసుకు బాధ కలిగించింద న్నారు. ఈ నేపథ్యంలో చింత పల్లి కేంద్రంలో నిర్వహించ బడుతున్న సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలకు యధావిధిగా అడ్మిషన్ల ప్రక్రియ నిర్వ హించడం తోపాటు సకాలంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని, మూసివేత ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో, ఈ ప్రాంత అభివృద్ధి కోరుకునే వారితో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మాజీ మంత్రి బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ కూడా చిన్నబ్బాయి, దేపూరి గిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం

**- జిల్లా మలేరియా అధికారిని ఎం.తులసి**

**ముంచంగి పుట్టు జూలై 11, ప్రభాతవార్త**



గ్రామాల్లో ప్రజలు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని అల్లూరి సీతారామరాజు జిల్లా మలేరియా అధికారిని ఎం తులసి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని అత్యంత మారుమూల రంగబయలు పంచాయతీ లంగబాపొదోర్ గ్రామానికి చెందిన కొర్రా. రంజిత (8) అనే చిన్నారి ఈ నెల 8వ తారీఖున మలేరియా జ్వరంతో మృతి చెందడంతో శుక్రవారం అల్లూరి జిల్లా మలేరియా అధికారిని ఎం . తులసి, మలేరియా సిబ్బంది వైద్యాధికారితోపాటు సిబ్బందితో కలిసి ఆ గ్రామాన్ని సందర్శించారు. మృతి చెందిన చిన్నారి రంజిత తల్లిదండ్రులైన శంకర్రావు, బుధోయ్ లతో మాట్లాడి మృతి చెందక ముందు చిన్నారి ఆరోగ్య స్థితిగతులను వారిని అడిగి తెలుసుకున్నారు. 12 రోజులుగా రంజిత జ్వరంతో బాధపడుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. రంజిత కు అందిన వైద్య సేవలు అందించిన మందుల వివరాలను సేకరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి అక్కడి గిరిజనులతో మాట్లాడి ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. గ్రామంలో కొన్నిచోట్ల మురుగునీరు నిల్వ ఉండడం, గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో వాటి వలన కలిగే నష్టాలను గ్రామస్తులకు వివరిస్తూ గ్రామస్తుల సహకా రంతో పరిసరాలను పరిశుభ్రం చేయించారు. రంగబయిలు పంచాయతీలోని ఆశా కార్యకర్తలతో మాట్లాడి క్షేత్రస్థాయిలో వస్తున్న అనారోగ్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వీధులన్నీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, దోమత రలు వాడాలని, అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యులకు గాని వైద్య సిబ్బందికి గాని, ముఖ్యంగా గ్రామంలో ఉన్న ఆశా కార్యకర్తకు వెంటనే తెలియజేయాలని వెంటనే వైద్య సేవలు పొందితే వ్యాధి ముదరకుండా జాగ్రత్త పడవచ్చని నాటు వైద్యం జోలికి పోకూడదని ఆమె సూచించారు. అనంతరం లబ్బూరు పీహెచ్ సి, ముంచంగి పుట్టు సిహెచ్ సీ లను ఆమె సందర్శించారు. మలేరియా కు సంబంధించి పలు రికార్డులను ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం నమోదవుతున్న జ్వరాలు,మలేరియా కేసులపై వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంచంగిపుట్టు సిహెచ్ సి లో చికిత్స పొందుతున్న లంగ బాపోదోర్ గ్రామానికి చెందిన జ్వర బాధ్యతలతో మాట్లాడి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి,అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్యాం ప్రసాద్, ఎం పి హెచ్ ఓ సుబ్రహ్మణ్యం, సిహెచ్ఓ అరుణ, హెచ్ వి కాసులమ్మ, ఏఎన్ఎం గౌరీ మణి, హెల్త్ అసిస్టెంట్ రాజారావు, 104 డీఈవో కృష్ణవేణి, సమరెడ్డి. గణపతి రాజు, స్ప్రేయింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జి.మాడుగుల మండల బాడీ ఎన్నిక సజావుగా నిర్వహించాలి

**పాడేరు,జూలై11 ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో మండల బాడీ ఎనికలు సజావుగా అబ్జర్వర్లు నిర్వహించడం లేదని, ఇది కేవలం ఇన్చార్జి కనుసైగల్లోనే జరుగుతుందని, సజవుగా ఎన్నికలు నిర్వహించకపోతే పార్టీకి రాజీనామాలు చేస్తామని జి. మాడుగుల మండల తెలుగు తమ్ముళ్లు అన్నారు. అధికారంలో పార్టీ వచ్చి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ కూడా మా పనులు మేము చేయించుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని పాడేరు నియోజకవర్గంలో ఒంటెద్దు పోకడల్లా ఇన్చార్జి వ్యవహరిస్తుందని, కార్యకర్తలను పట్టించుకోకుండా వ్యవహరిస్తూ ఇష్టం వచ్చిన వాళ్లను గ్రామ కమిటీలు మండల బాడీ కమిటీలు నిర్వహిస్తూన్నారు. పార్టీ పెద్దలు పాడేరు నియోజకవర్గంపై దృష్టి సారించి గాడిలో పెట్టకపోతే రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కనుమరుగయిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించకపోతే రాజీనామాలు చేస్తామని వారు అవేధాన వ్యక్తం చేశారు.



## శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న పరబ్రహ్మ శ్రీ మహా విభూ శ్రీ ఆశ్రమ స్వాములు

**పాడేరు,జూలై11, ప్రభాతవార్త**



పాడేరు గిరి కైలాస క్షేత్రం మహాదేవు డుఖి శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్న పరబ్రహ్మ శ్రీ మహా విభూ శ్రీ ఆశ్రమ స్వాములు దర్శనం అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ఆలయ గౌరవ మర్యాదలతో అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామ పంతులుగారు ఆలయ ఆధ్యాత్మిక సేవ బృంద సభ్యులు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్య క్షులు కొమ్మోజి వెంకటరమణ, సత్యవరపు సోమరాజు శిష్య బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో 30 వైద్యాధికారులు నియామకం

**పాడేరు,జూలై11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న 30 వైద్యాధికారులను ప్రభుత్వం నియమించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు తెలియజేసారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా పరిధిలో ఈరోజు 10 మంది వైద్యాధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పోస్టింగ్ ఆర్డర్ తో వచ్చి రిపోర్టు చేయగా మూమెంట్ ఆర్డర్ అందించజేయడం జరిగిందని. వారికి కేటాయించిన పి.హెచ్.సిలలో విధులలో చేరడం జరిగిందని మిగిలిన వారు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి రిపోర్ట్ చేయవలసి ఉందని తెలియజేసారు. నూతన వైద్యాదికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదివాసిలకు వైద్యం చాల ముఖ్యమని, గిరిజన ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు ,జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. సి హెచ్ కమల కుమారి విధులలో చేరిన వైద్యాధికారులు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గున్నారు.

## మూడు రోజులు మహిళా ఎంపిపి జడ్పీటీసీలకు శిక్షణ

**రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త**



ఈనెల 14, 15, 16 తేదీలల్లో మూడు రోజులు మహిళా ఎంపిపి, జడ్పీటీసీ లకు సామర్లకోట విస్తరణ కేంద్రంలో శిక్షణ ఉంటుందని రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. మూడు రోజులు కూడా భోజన, వసతులు కూడా ఏర్పాట్లు అక్కడే ఉన్నాయని ఎంపిడిఓ అన్నారు. శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేస్తున్నారు.

## పి. ఏ.ల నిర్లక్ష్యంతో ఎమ్మెల్యేకు దూరమవుతున్నాం

**- మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు**

**రాజవొమ్మంగి, జూలై 11, ప్రభాతవార్త**



రంపచోడవరం ఎమ్మెల్యే పి. ఏ లు నిర్లక్ష్యపుధోరణి వల్ల కూటమి పార్టీల వారు ఎమ్మెల్యేకు దూరం అవుతున్నారని రాజవొమ్మంగి మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఎమ్మెల్యే విజయానికి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల శ్రేణులు సంయుక్తంగా పనిచేసామని అన్నారు. మండలంలో ఎమ్మెల్యే పర్యటన వివరాలను కేవలం టిడిపి పార్టీ వారికి మాత్రమే పి.ఏలు తెలుపుతున్నారని అన్నారు. కూటమి కార్యకర్తలు ఎమ్మెల్యేకు సమస్యలు తెలుపుదామని చూసినా అవకాశం ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా పి. ఏలు పనితీరుని పరిశీలించి, ఎమ్మెల్యే పర్యటన వివరాలు తెలుసేలా చూడాలని సూరిబాబు అన్నారు.

## హోం మంత్రి అనితకు జిసిసి కిట్ బహుకరణ

**పాడేరు,జూలై11, ప్రభాతవార్త**



హోం మంత్రిగా భాధ్యతలు చేపట్టి తొలిసారిగా పాడేరులో పర్యటించిన హోం మంత్రి వంగనపూడి అనితకు ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి,రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ గిరిజన సహకార సంస్థ(జిసిసి) ఉత్పత్తులను సంబంధించిన కిట్ బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా జిసిసి ఉత్పత్తులపై హోం మంత్రి అనితకు చైర్మన్ శ్రావణ్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ర్రపచోడవరం ఎమ్మెల్యే మిరియాలు శిరీష దేవి, ,ఎస్పీ అమిత్ బర్దర్ తదితరులు పాల్గొన్నారు.

## తూటంగిలో వన మహోత్సవ ర్యాలీ

**డుంబ్రిగుడరూరల్, జూలై10ప్రభాతవార్త**




మండలంలోని తూటంగి పంచాయతీ కేంద్రంలో వన మహోత్సవ ర్యాలీ జరిగింది. సీపీఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీని నిర్వహించి నినాదాలు చేశారు. గిరిజనులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొక్కల నాటడం, వాటి సంరక్షణతో కలిగే ప్రయోజనాలపై ఆ సంస్థ ప్రోగ్రాం అధికారిణి నాగమణి అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి హైమావతి, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదకొండమ్మ అమ్మవారికి హోం మంత్రి అనిత పూజలు

**పాడేరు, జూలై 11, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించు కిడానికి తొలిసారిగా రావడంతో ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో అనితకు ఆలయ కమిటీ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అనిత పేరిట ప్రత్యేక పూజులు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.అంతక ముందు పాడేరు ఘాట్ లో ఉన్న అమ్మవారి పాదాల వద్ద హోంమంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,జనసేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, ఆలయ కమిటీ కార్యదర్శి కోటి తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం పిజిఆర్ఎస్‌కు 128 వినతులు

**పాడేరు,జూలై11, ప్రభాతవార్త**

పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 128 వినతులు అందాయి. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్, ఇంచార్జి డి ఆర్ ఓ ఎం. వి. ఎస్. లోకేశ్వరరావు వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులు 1100 టోల్ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదులు ఎక్కడ ఏస్థాయిలో ఉన్నాయో తెలుస కోవచ్చున్నారు. అధికారులు అర్జీదారుల సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ ఎంపిటిసి మజ్జి హరి జాకరవలస నుండి సాంటరి పాడు గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేసారు. కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పిట్టలపాడు గ్రామంలో 70 కుటుంబాలు జీవిస్తున్నాయని, 40 మంది పిల్లలు ఉన్నారని పాఠశాల ఏర్పాటు చేయాలని మర్రి చంటిబాబు, ఎస్ ముత్యాలమ్మ తదితరులు దరఖాస్తులను అందజేసారు. జి.కె. వీధి మండలం వంచుల పంచాయతీకి చెందిన ఆర్.కె. రాజు, అంగన్వాడీ భవనం నిర్మించానని మూడవ విడత బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి జి.జనార్ధనరావు, జిల్లా ట్రెజరీ అధికారి ఆర్. ప్రసాదరావు, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, ఎస్. ఎం. ఐ డి. ఆర్.నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా మధుసూదన్ రావు

**చింతపల్లి జూలై 11 ప్రభాతవార్త**



చింతపల్లి మండల వ్యవసాయ అధికారిగా తుచ్చ మధుసూదనలో నియమితులయ్యారు. గత రెండు సంవత్సరాలుగా చింతపల్లి వ్యవసాయ అధికారిగా పనిచేసిన శ్రీనివాసరావును శ్రీకాకుళం జిల్లా రేగడి ఆముదాలవలసకు సాధారణ బదిలీల్లో బదిలీ చేశారు. ఈ మేరకు మధుసూదన్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

# క్రూర మృగాలను 'కూటమి' ప్రభుత్వం క్షమించదు : మంత్రి సంధ్యారాణి

**సాలూరు, జూలై 11, ప్రభాతవార్త:** నాడు నిండు సభలో ఒక మహిళను దుర్భాషలాడిన ఫలితమే 151 నుండి 11 సీట్లు వైసీపీకి వచ్చాయని అయినా ఇంకా బుద్ధి రాలేదని మంత్రి సంధ్యారాణి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆమె పదవాణి ద్వారా స్థానిక విలేకరులకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. అందులో వివరాలు ప్రకారం ప్రసన్నకుమార్ రెడ్డి అశ్లీల వ్యాఖ్యలు వైసీపీలో ఉన్న మహిళలకు ఇంకా వారి ఇంటి ఆడవారికి చూపిస్తే, ఏమంటారో విని చెప్పండని ప్రశ్నించారు. అలాగే అతనిపై జగన్ రెడ్డి చర్యలు తీసుకోకపోవడం మహిళలను అవమానపరచడమే అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి క్రూర మృగాలను ఏమాత్రం సహించబోదని మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి మహిళల సమక్షంలో బహిరంగంగా ఇద్దరూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చీపురుపల్లి, జూలై 11, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య చికిత్సలకు అవసరమైన డబ్బులను పేదలైన రోగులకు శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర



కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు సారధ్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రావివలస గ్రామానికి చెందిన గవర ఎల్లమ్మకి 25 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన టీడీపీ యువనాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామమల్లిక్ నాయుడు అందజేశారు. వ్రాయవలస సర్పంచ్ పనస మణికంఠ, నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ

**కొత్తవలస, జూలై 11, ప్రభాతవార్త:** అధిక జనాభా అనర్థాలకు మూలమని వైద్యాధికారి డా గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం పిహెచ్‌సి వియ్యంపేటలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. చిన్న కుటుంబం చింత



లేని కుటుంబమని, అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి సింహాద్రీ నాయుడు, పి.హెచ్.ఎన్.జగదాంబ, హెచ్.వి. పద్మావతి, హెచ్.ఎస్. ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఫార్మసీ ఆఫీసర్ ఆశ జ్యోతి, లాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏ.ఎన్.ఎమ్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## 'అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు'

**చీపురుపల్లి, జూలై 11, ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన ఎరువులను ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు అమ్మితే అటువంటి షాపులపైన చర్యలు తీసుకొనబడతాయని చీపురుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్ఎస్ సూర్యకుమారి సంబంధిత వర్తకులకు



హెచ్చరించారు. శుక్రవారం చీపురుపల్లి పట్టణ పరిధిలోని రెండు ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి ఇటువంటి అవకతవకులు జరగకుండా చూసుకోవాలని వ్యాపారులకు వివరించారు. ఏఈఓ వాసు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో కోమలికి తృతీయ స్థానం


**గరివిడి, జూలై 11, ప్రభాతవార్త:** లింగ సమానత్వం గౌరవం (జెండర్ ఈక్వాలిటీ రెస్పెక్ట్) అనే అంశంపై జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం నగరపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన వ్యాసరచన పోటీల్లో కొండపాలెం ఉన్నత పాఠశాల 9వ



తరగతి విద్యార్థిని ముంతా కోమలికి తృతీయ స్థానం లభించింది. విజేతగా నిలిచిన కోమలికి డైట్ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ బహుమతులు, ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము, విద్యా కమిటీ చైర్మన్ పప్పల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## 'వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రతతో పరిష్కారం'


**సాలూరు, జూలై 11, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సఫాయి అప్నోవో బీమారీ భగావో (ఎస్ఎబిబి) కార్యక్రమంలో భాగంగా ఇంచార్జ్ కమీషనర్ ప్రసాద్ ఇంకా




శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ పరిసర ప్రాంతాల్లో సిబ్బంది అవగాహన కల్పించారు. మెప్మా మహిళలతో డబ్బివీధి చెరువు పరిసరాల్లో మొక్కలు నాటించారు. శానిటేషన్ సెక్రటరీలు, సిబ్బంది నాయుడు, మాధవ పాల్గొన్నారు.

## డ్రాయింగ్ టీచర్ సింహాచలంకు ఘన సత్కారం

**గజపతినగరం, జూలై 11, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పని చేస్తూ గత నెల 31న



పదవీ విరమణ చేసిన నాగ సింహాచలంను ఘనంగా సత్కరించారు. డిప్యూటీ డిఈఓ మోహన్‌రావు, ప్రధానోపాధ్యాయులు మీసాల వెంకటేశ్వరరావు, సిహెచ్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వం... రైతు ప్రభుత్వం

**కురుపాం, జూలై 11, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని ఇది రైతు ప్రభుత్వమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో జరిగింది. మొదటగా ఏఎంసి చైర్మన్ కడ్రక కళావతి, వైస్ చైర్మన్ సభ్యులచే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకరణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా కురుపాం మార్కెట్ కమిటీ అస్తవ్యస్తంగా



మారిందని దీనిని సక్రమ రీతిలో పెట్టే బాధ్యత చైర్మన్ సభ్యులదని ఆమె అన్నారు. సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వైసిపి నాయకులు చూడలేక కల్లబొల్లి మాటలతో వస్తున్నారని వారి మాటలు నమ్మొద్దు అని జగదీశ్వరి అన్నారు. వైసీపీ ప్రభుత్వం కలలు కనడం తప్ప ప్రభుత్వం ఎప్పుడు వచ్చే అవకాశం లేదని ఆమె అన్నారు. నూతన ఎఎంసి చైర్మన్ కడ్రాక కళావతి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో చైర్మన్‌గా ఎమ్మెల్యే చేసారని వారి నమ్మకం వమ్ము చేయనని, అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ , పార్టీ రాష్ట్ర కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, కాపు, వెలమ, ట్రైకర్ బోర్డు డెరెక్టర్స్ శేఖర్ పాత్రుడు, అక్కేన మధుసూదనరావు, గొట్టాపు వెంకట్ నాయుడు, పువ్వల లావణ్య, పాలకొండ ఏఎంసి చైర్మన్ తోయక సంధ్యారాణి, కురుపాం జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు దులికేశ్వర రావు,నాయకులు దొంకాడ రామకృష్ణ, పురుషోత్తం నాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ రంజిత్ కుమార్, పొట్నూరు వెంకట్ నాయుడు, ఎంపీపీ బొంగు సురేష్, నాయకులు పాల్గొన్నారు.

## కారులో తరలిస్తున్న 300 లీటర్ల నాటు సారా పట్టివేత: ఇద్దరు అరెస్ట్

**కురుపాం, జూలై 11, ప్రభాతవార్త :** దాసరి పేట గ్రామ సమీపంలో గల వట్టిగెడ్డ రిజర్వాయర్ కాలువ గట్టు వద్ద కారులో రవాణా చేస్తున్న 300 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కురుపాం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ముందస్తు సమాచారంతో కారులో నాటుసారా రవాణా గుర్చి రూట్ వాచ్ చేస్తుండగా టాటా ఇండుకో కారు తనిఖీ చేయగా అందులో నాటు సారా రవాణా చేస్తున్న పాలకొండ మండలం చిన మంగలాపురంనకు చెందిన కారు డ్రైవర్ వడ్డాది సురేష్, జియ్యమ్మవలస మండలం చిన మెరంగి చెందిన బొత్స అనిల్ కుమార్‌లను అదుపులోకి తీసుకుని వారి



వద్దనుండి 20 ప్లాస్టిక్ క్యాన్‌లలో నిల్వ చేసిన 300 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. వీరికి నాటు సారా సరఫరా చేసిన రాయగడ జిల్లా సందుబడి గ్రామానికి చెందిన రత్నాల మాధవను, వంగర మండలం కోదులగుమడ గ్రామానికి చెందిన బొచ్చ బలరాం, చినమేరంగికి చెందిన మీసాల శ్రీకాంత్, సిరిపురపు అశోక్, సిరిపురపు కళావతిలపై కూడా కేసు నమోదు చేశామని, అలాగే కారు యొక్క యజమాని కొమరాడ మండలం గంగి రేగువలస గ్రామానికి చెందిన సింహాచలంపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరందరినీ త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామలలో తరచుగా నాటుసారా తయారీ, రవాణా,అమ్మకాలు చేస్తు పట్టుబడుతున్న వారిపై, నాటు సారాయి వ్యాపారానికి పరోక్షంగా సహకరిస్తున్న వారిని స్పెషల్ స్క్వాడ్‌ల సహాయంతో ట్రాక్ చేస్తున్నామని అటువంటి వారు మరలా పట్టుబడితే వారిపై పిడి చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జె.రాజశేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**వేపాడ, జూలై 11, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తద్వారా ఆరు లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. వేపాడ మండలం బాణాది గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కోళ్ల సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరితో మమేకమవుతూ ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? అని అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి, మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, ఎంపీటీసీ గొంప తులసి,బల్లంకి మాజీ సర్పంచ్ గొర్లె నాగరాజు టిడిపి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిత్యం గేటుకు తాళాలు.. రోగుల అవస్థలు... చీపురుపల్లి సామాజిక ఆసుపత్రి తీరిది!

**చీపురుపల్లి, జూలై 11, ప్రభాతవార్త :** రోగులకు నిత్యం సేవలు అందజేయవలసిన చీపురుపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ఎక్స్‌రే విభాగానికి నిత్యం తాళాలు వేసి ఉండడంతో అత్యవసర పరిస్థితిలో రోగులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. చీపురుపల్లిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఎక్స్‌రే తదితర సేవలు విభాగానికి తరచూ తాళాలు పడుతున్నాయి, ఇక్కడ రేడియాలజీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వారికి వేరే ఆసుపత్రికి బదిలీ కావడంతో ఇక్కడ ఖాళీ ఏర్పడింది. ఖాళీని ఇంతవరకు భర్తీ చేయకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఎక్స్‌రేలు తీసుకోవలసిన రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను సంప్రదించవలసిన దుస్థితి నెలకొంది. అధికారులు పాలకవర్గం దృష్టి సారించి త్వరితగతన ఎక్స్‌రే విభాగాన్ని తెరిపించాలని కోరుతున్నారు.ఆసుపత్రిలో సంబంధిత రేడియాలజిస్టును ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



## సిసి రోడ్డును ప్రారంభించిన ఎంపీపీ పొట్నూరు ప్రమీల

**గుర్ల, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలో ఎస్ఎస్ఆర్ పేట వద్ద పది గ్రామాలకు రాకపోకలకు అనువుగా ఉన్న రహదారి ఎన్నో ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోక సమస్యగా ఉన్న రహదారి నేటితో సీసీ రోడ్డు నిర్మాణంతో రహదారి కష్టాలు తొలగాయని ఎంపీపీ పొట్నూరు ప్రమీల తెలిపారు. శుక్రవారం ఆమె సిసి రోడ్డును ప్రారంభించారు.రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ కార్యవర్గ సభ్యులు కెవి సూర్యనారాయణరాజు, జడ్పిటిసి సీర అప్పలనాయుడు, మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు కూడా పాల్గొన్నారు. మండల పరిషత్ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేసామని తెలిపారు. ఉప సర్పంచ్ గోవింద్, ఎంపీటీసీ రాజారావు, కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## 'సంక్షేమం, అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం'

**గుర్ల, జూలై 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి నిరుపేదలకు విద్యా వైద్యం అందించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపకులు సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. పాలవలసలో ఫైలేరియా రోగులకు ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేశారు. తెదేపా నాయకులు వి.బంగారునాయుడు, ఎస్.పైడి నాయుడు, గేదెల అప్పలనాయుడు, వల్లూరు భాస్కరరావు, కోట లక్ష్మణ్ నాయుడు వల్లూరు పైడితల్లి నాయుడు, తాడి భాస్కరరావు, సిహెచ్ఓ అనీషా, ఏఎన్ఎం సూర్యం పాల్గొన్నారు.



## భూనిర్వాసితుల హక్కుల కోసం నల్ల జెండాలతో నిరసన



**శృంగవరపుకోట, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలో బొడ్డవర ప్రాంతంలో ఉన్న జిందాల్ బాధితులకు విశాఖ పార్లమెంటు సభ్యులు భరత్, ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అప్పుడు భూములు ఇప్పించిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కలుగజేసుకొని రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆధ్వర్యంలో బొడ్డవర హైవే పక్కన నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు.భూమి వారికి తిరిగి అప్పగించే వరకు ఆందోళన కొనసాగుతుందని జగన్ పేర్కొన్నారు.

## సంతబొమ్మాళి వైకాపా బీసీ సెల్ అధ్యక్షునిగా ప్రసాద్ రెడ్డి



**సంతబొమ్మాళి, జులై 11 ప్రభాతవార్త:** సంతబొమ్మాళి మండలం బీసీ సెల్ అధ్యక్షునిగా గోవిందపురం గ్రామ పంచాయతీ వైసీపీ సీనియర్ నాయకులు రెయ్యి ప్రసాద్‌రెడ్డి నియామకమయ్యారు.వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ నుంచి నియామకపు ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. తనపై నమ్మకంతో అప్ప గించిన బీసీ సెల్ అధ్యక్ష పదవిని మరింత భాధ్యతతో నిర్వహిస్తానని అన్నారు. టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి పేడాడ తిలక్‌కు ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు బుద్ధా మోహన్ రెడ్డి, జడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసి యస్ మాజీ అధ్యక్షులు కెళ్ళి జగన్నాయకులు (గోవింద్) నాయకులు అభినందనలు తెలిపారు.

## విజేతలకు బహుమతులు

**నెల్లిమర్ల, జూలై 11, ప్రభాతవార్త:** ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని విజయనగరం ప్రభుత్వ డైట్ కళాశాల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలు విజేతలకు డైట్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్



కె.రామకృష్ణారావు బహుమతులు పంపిణీ చేశారు. డ్రాయింగ్, పెయింటింగ్ విభాగంలో ఎం.గౌతమ్ (దేవాడ), పి.కార్తిక (భోగాపురం), ఎస్.గీతామాధురి (ఆర్ సి పురం) వరుసగా ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను అందుకున్నారు. అలాగే వ్యాసరచన పోటీలలో వి.చరిష్మా (చీపురుపల్లి), వి.వర్షిత (భోగాపురం), ఎం.కోమలి (కొండపాలెం) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణారావుతో పాటు, స్టాఫ్ సెక్రటరీ చిన్నమ నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమావేశం

**మక్కువ, జూలై 11, ప్రభాతవార్త:** మండలం లో గల పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో డిడి స్వరూపారాణి శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా



నివారించడానికి ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని కార్యదర్శులకు ఆమె ఆదేశించారు. మండలంలోగల అన్ని గ్రామ పంచాయితీలు ఈ నెల 15తేదీ నుండి 31 వరకు పారిశుధ్య పనులు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. పిఓపిఆర్‌డి సూర్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

## 16న వైకాపా ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ'

**దత్తిరాజేరు, జూలై 11, ప్రభాతవార్త :** మండలంలోని కోమటిపల్లి రైల్వే గేటు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఈనెల 16వ తేదీ బుధవారం నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ..ని వైసిపి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని వైసిపి మండల పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున తెలిపారు. ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్‌లో



మండల నాయకులతో శుక్రవారం చర్చించడం జరిగిందన్నారు. మాజీ శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, వేరే నియోజకవర్గ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారని, విజయవంతం చేయాలని సూచించారు. వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పల నాయుడు మిత్తిరెడ్డి రమేష్ నాయుడు, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పల నాయు డు సర్పంచ్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత: తమ్మినేని గీత

**ఆముదాలవలస, జూలై 11,ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపాలిటీలో 15వ వార్డు రామలింగేశ్వర పుష్కరిణి పార్కులో రూ.6 లక్షలతో సామాజిక మరుగుదొడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ఎమ్మెల్యే



రవికుమార్ అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. తమ్మినేని విద్యాసాగర్, కూన ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, జీడి ప్రసాద్, కొండబాబు, పివికె రాజు, పాతిన రమణమూర్తి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు కొనసాగిన బిఎల్ఓల శిక్షణ

**నెల్లిమర్ల, జూలై 11, ప్రభాతవార్త:** బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ)ల శిక్షణ కార్యక్రమం రెండో రోజు శుక్రవారం కొనసాగింది. నెల్లిమర్ల నియోజకవర్గం ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దారు వివిఆర్ జగన్నాధరావు



ఆధ్వర్యంలో కొనసాగింది. రెండో రోజు కార్యక్రమానికి తహసిల్దారు కె.శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాధరావు, సిబ్బంది సత్తిబాబు, భాస్కరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్, రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

**గరుగుబిల్లి, జూలై 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రావివలస గ్రామంలో 44లక్షల 30వేల రూపాయలు వ్యయముతో జల్‌జీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా నిర్మించిన మంచి నీటి కుళాయి పథకమును శుక్రవారం కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రారంభించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు దాదాపు అలాగే 23.94 లక్షలు అంచనా వ్యయముతో నిర్మించిన రైతు సేవా కేంద్రంను ప్రభుత్వ విప్ జగదీశ్వరి ప్రారంభించారు. అనంతరం రైతు సేవ కేంద్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన కంది విత్త నాలను పంపిణీ చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రావివలస ఎంపిటిసి కోట భరత్‌కుమార్, తెలుగుదేశం పార్టీ నాయ కులు అక్కేన మధుసూధనరావు, మర్రావు పురుషోత్తంనాయుడు, అంబటి తవిటి నాయుడు (రాంబాబు), ఎంపీడీవో జి పైడితల్లి, గ్రామీణ నీటి సరఫరా పథకం ఏ ఈ గోపి గౌరీశంకర్రావు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్సీ శంకుస్థాపన



**శృంగవరపుకోట, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలోని మూల బొడ్డవర పంచాయతీ లచ్చిందరపాలెం గ్రామంలో రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ట్యాంక్ నిర్మాణం మూడు నెలల్లో పూర్తవుతుందని గ్రామంలో ఉన్న గిరిజన కుటుంభాలకు మంచినీటి దాహర్తిని తీరుస్తుందని తెలిపారు. టూరిజం డైరెక్టర్ ఐ.సుధారాణి, ఎంపీపీ సోమేశ్వరరావు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఐ.శ్రీనురాజు, డి.దేముడు, వైస్ సర్పంచ్ అప్పారావు, బి.మురళీ రాజు, సూరప్పారావు, సుంకరి బుల్లి, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## కోనాడలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు పర్యటన

**నెల్లిమర్ల, జూలై 11, ప్రభాతవార్త :** సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ మండలం కోనాడ గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు శుక్రవారం రాత్రి పర్యటించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద రావు, క్లస్టర్ ఇంచార్జ్ దంగా భూలోక, యూనిట్ ఇన్‌చార్జ్‌లు చందక ఆనందరావు, జవ్వాది పార్వతీశ్వరరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## 'కూటమి' ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన: టిడిపి నేత రవిశేఖర్

**నెల్లిమర్ల, జూలై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అన్నారు. మండలంలోని దన్నానపేటలో శుక్రవారం రాత్రి ఆ గ్రామ పార్టీ నాయకుడు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సువ్వాడ రవిశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో పర్యటించారు. కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ నాయకులు రేగాన గోవిందరావు, చిన్నమనాయుడు, మహిళలు పాల్గొన్నారు.




## రసాభాసగా సర్వసభ్య సమావేశం

**బలిజిపేట, జూలై 11, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుడివాడ నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంకు వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు హాజరయ్యారు ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, ఎలక్ట్రికల్ సంబంధిత అధికారులు, రెవెన్యూ మండల తాసిల్దార్ బాల మురళి మాట్లాడుతూ రీ సర్వే చర్చించగా మండలములో కొన్ని గ్రామాల జరుగుతున్నాయి. పూర్తిస్థాయిలో త్వరలో చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగింది కానీ దాని సంబంధించిన రుసుం ఎకౌంట్లో జమ కానందున అందరూ ఎమ్మార్వోను నిలదీశారు. వ్యవసాయ శాఖ శివ గణేష్ మాట్లాడుతూ ఇప్పటికే ఎరువులు పంపిణీ చేసామని చెప్పగా ఎంపీటీసీలు సర్పంచులు ఒక్కసారిగా లేచి ఎరువులు పార్టీకి అనుగుణంగా పంచుతున్నారన్నారు. ఏవో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఎరువులు సోమవారం నాటికి అందరికీ రైతు సేవా కేంద్రంలో పంపిణీ చేసే విధంగా హామీ ఇచ్చారు. శ్రావణ్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు వివరించారు. మండల పరిషత్ అధికారి నరేష్ మాట్లాడుతూ మండలంలో సుమారు 144 వితంతు పెన్షన్లు మంజూరు కాగా ఇప్పటికీ నిధులు విడుదల కాలేదని బదులిచ్చారు. దీనికి రవి మాట్లాడుతూ కాగితాల వరకే పరిమితం అవుతున్న అధికారులను తక్షణమే దీనిపైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీటికి నగదు మంజూరు అయిన వెంటనే లబ్ధిదారులకు అందజేస్తామని ఎంపీడీవో నగేష్ తెలిపారు. హౌసింగ్ అధికారి దివాకర్ మాట్లాడుతూ మండలంలో సుమారు 1506 డిపిఆర్‌లు వేశామని చెప్పారు దీనిపై రవి మాట్లాడుతూ ఇప్పటికీ బిల్లులు మంజూరు కాలేదని జడ్పిటిసి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఈ సర్వసభ్య సమావేశానికి గైహాజరైన ఇరిగేషన్ అధికారులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎలక్ట్రికల్ అధికారులు గైర్హాజరుపై కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. జడ్పిటిసి అలజంగి రవికుమార్ వైస్ ఎంపీపీ సాయిరాం, ఎంపీడీవో విజయలక్ష్మి, రెవెన్యూ, వైద్య విద్య ప్రొహిబిషన్ పోలీస్ శాఖ, ఐసిడిఎస్, పశు వైద్య, వివిధ శాఖల అధికారులు మరియు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.





## 5 బృందాలతో కొనసాగుతున్న మైనింగ్ సర్వే

**గరివిడి, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలోని కోదూరు, దువ్వాము, కొండపాలెం, దేవాడ పంచాయితీల పరిధిలో గల (దేవాడ మైనింగ్ బ్లాక్ ) వివాదాస్పదమైన ముడిఖనిజ తవ్వకాలకు సంబంధించిన 151 ఎకరాల మైనింగ్ విస్తీర్ణం ఐదు బృందాలతో సర్వే కొనసాగుతోంది. 67 హెక్టార్లు( 151 ఎకరాలు) మైనింగ్ విస్తీర్ణం గల స్థలాన్ని మహాలక్ష్మి మినరల్స్ సంస్థ 50 ఏళ్ళు కి రెండేళ్ళు క్రితం లీజ్ కు తీసుకుంది. లీజు అంశంమై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలనుండి వ్యతిరేకత వ్యక్తమైనా అప్పట్లో 50 ఏళ్లకు లీజుకు ధారాదత్తం చేశారని ఆరోపణలు బలంగా వినిపించాయి.వ్యతిరేకించే వారిపై దాడులకు ఉపక్రమించే పరిస్థితి కూడా అప్పట్లో ఏర్పడిందన్న విమర్శలు లేకపోలేదు. అయితే మైనింగ్ విషయంలో ప్రజలు వ్యతిరేకతకి తోడు మైనింగ్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ త్రవ్వకాలు చేపడుతుందన్న పిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఏడాదికి 5 లక్షలు క్యూబిక్ మీటర్లు గని నిక్షేపాలు త్రవ్వకాలు చేపట్టాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అదనపు త్రవ్వకాలు సంబంధిత యాజమాన్యం చేపడుతుందన్న ఆరోపణలు నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఫిర్యాదులు అందిన మేరకు ఆయన ఆదేశాలు తో జిల్లా రెవెన్యూ, మైనింగ్ అధికారులు మైనింగ్ స్థలాన్ని పరిశీలించారు. కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళి,గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, మైనింగ్ అధికారులు వివాదాస్పద మైన దేవాడ మైనింగ్ బ్లాక్ ని పరిశీలించారు. ఐదు సర్వే బృందాలు నాలుగు దిక్కులుగా సర్వే చేపట్టారు. సర్వే నివేదికను కలెక్టర్‌కి నివేదించనున్నట్లు తహశీల్దార్ చింత బంగార్రాజు వెల్లడించారు.



## 'వైకాపా పదవుల్లో దళితులకు సముచిత స్థానం'

**కోటబొమ్మాళి, జూలై 11, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ పార్టీ పదవుల్లో మండలానికి చెందిన పలువరు దళితులకు సముచిత స్థానం కల్పించారు. ఈ మేరకు మండలం కన్నేవలస మాజీ సర్పంచ్ కాళ్ల గణపతికి మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడుగా, జీయన్నపేట మాజీ సర్పంచ్ ప్రతినిధి పొన్నాడ మోహనరావుకు సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుగా నియమించారు. పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి గురువారం నియామక ఉత్తర్వులు అందాయి. అయితే మాపై నమ్మకంతో ఈ పదవులు కట్టబెట్టిన పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణదాస్‌కు, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జీ పేరాడ తిలక్‌కు, మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజుకు వీరిరువురు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



12-7P□g7exHMNWJQE.qxd:12-7P□g7exHMNWJQE.qxd 1/1/02 6:41 AM Page 1



# పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం



## 2024-25లో నిర్మాణ రంగం వృద్ధి రేటు 11.97 శాతం

### కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం

### యువ సివిల్ ఇంజినీర్లు వినూత్నంగా ఆలోచించాలి

### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజి నీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండి యాలో నెక్ట్స్ జెన్ హైరైస్ బిల్డింగ్స్ (అడ్వాన్స్ మెంట్స్ ఇన్ కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్) అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం.

ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది.

ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్ (ఆర్‌సిసి) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్‌కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది అని అభిప్రాయపడ్డారు. కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా పునర్వి నియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది అని చెప్పారు. తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాము. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం.

ఇందుకు నగరవాసులకు అందు బాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదా హరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమ తుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందిం చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు.

కాంపోజిట్ స్టీల్ హైరైజ్ డిజైన్‌పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బిఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజినీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జిఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మద, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో 18 దత్తత కేంద్రాలు

### రెండు బాలల సంరక్షణ కేంద్రాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్


### ఫైల్‌పై సంతకం చేసిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:** ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరో 18 ప్రత్యేక దత్తత కేంద్రాలు (ఎస్ఏఏఎస్), 2 బాలల సంరక్షణ కేంద్రాలు (చిల్డ్రన్ హోమ్స్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పూర్తి కాగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆ ఫైల్‌పై శుక్రవారం నాడు సంతకం చేశారు. సీఎం ఆమోదం లభించిన వెంటనే ఈ కేంద్రాల ఏర్పాటుకు అధికారిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణలో శిశు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అనాథలు లేదా తల్లిదండ్రులు వదిలి వేసిన పిల్లలను దత్తత కేంద్రాల్లో సంరక్షిస్తూ, వారికి అన్ని అవసరాలను అందించడంతో పాటు, నిబంధనల ప్రకారం దత్తత ఇచ్చే ప్రక్రియను చేపడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 15 జిల్లాల్లో 17 దత్తత కేంద్రాలు ఉన్నాయి. వీటికి అదనంగా 18 కొత్త కేంద్రాల ఏర్పాటుతో మొత్తం దత్తత కేంద్రాల సంఖ్య 35కి చేరనుంది. పిల్లల అక్రమ విక్రయాలు, అనధికార దత్తతలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. దీనికి కొనసాగింపుగా దత్తత కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటయ్యే కేంద్రాల నిర్వహణ, పిల్లల బాగోగుల కోసం ఏటా రూ. 5.44 కోట్లు ఖర్చు అవుతాని తెలంగాణ ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసింది. అందులో 60 శాతం (రూ. 3.26 కోట్లు) కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం (రూ. 2.17 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ఈ కేంద్రాల్లో సేవలందించేందుకు 228 మంది సిబ్బందిని అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించనున్నారు. ముఖ్యమంత్రి సంతకం అనంతరం ఈ ప్రాజెక్టు అమలు ప్రారంభమవుతుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని నిరాశ్రయ పిల్లల భద్రతకు, దత్తత ప్రక్రియ పారదర్శకతకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

# ప్రజల ఆదరణ పొందిన ఎల్ఐసి అమ్మకం తగదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఖండన

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 11, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బంగారు బాతు వంటి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ (ఎల్ఐసి)ని విక్రయించడాన్ని ఎఐటియుసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ తీవ్రంగా ఖండించారు. 1965లో కేవలం 5 కోట్లతో ప్రారంభించిన ఎల్ఐసి అంచెలంచెలుగా 70 యేళ్ల కాలంలో లక్షల కోట్లు ఆదాయాన్ని, వ్యాపారాన్ని తన సొంతం చేసుకున్నదన్నారు. ఎల్ఐసి సేవలతో భారతదేశ ప్రజల మన్ననలను పొందిందని, ఎల్ఐసి రంగంలో ప్రజలను ఆకర్షించి తన శక్తి మేరకు ప్రజలకు సేవ చేస్తున్నదని ఆయన వివరించారు. ఇలాంటి ఎల్ఐసిని దురాశపరులు, అవినీతి పరులు, అక్రమార్కులు, దోపిడీదారులు అయిన ప్రైవేటు వారికి ఎల్ఐసి వాటాలను అమ్మడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి వాటాల అమ్మకాల విరమించుకుంటే మంచిదని, లేకపోతే దేశవ్యాప్తంగా ఎల ్ఐసి ఉద్యోగులు, వాటాదారులైన పాలసీదారులుగా ఉన్న ప్రజలు తిరగబడతారని వి.ఎస్.బోస్ హెచ్చరించారు.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య కృతజ్ఞతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 11:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం సాయంత్రం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డిని ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంఘాల నాయకులు, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ తదితరులు కలిశారు.



శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు

# సంక్షేమానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

### మంత్రులు దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకరెడ్డి, జూపల్లి కృష్ణారావు

**రంగారెడ్డి అర్బన్, జూలై 11, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని సంక్షేమానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రులు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రోడ్లు భవనాలు, సిని మాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో రూ. 12.70 కోట్లతో నిర్మించనున్న 30 పడకల ఆసుపత్రి భవనానికి, మాడ్గుల వద్ద కోనాపూర్ నుండి మాడ్గుల వరకు మాడ్గుల నుండి దేవరకొండ రోడ్ వరకు రూ.70 కోట్ల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డునకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్, జ్యోతిరావుపూలే, చాకలి ఐలమ్మ విగ్రహాలకు, మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించిన మంత్రులు, స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా మాడ్గుల వద్ద కోనాపూర్ నుండి మాడ్గుల వరకు మాడ్గుల నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్‌లైన్ రోడ్ పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందు తీసుకెళుతున్నామన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ జిల్లాలోని మాడ్గుల కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. అనంతరం మంత్రులు మాడ్గుల మండలంలోని 220 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆవిష్కరణలకు కేంద్రాలు తెలంగాణ, యుపి

### ఉత్తరప్రదేశ్ ఎంఎస్ఎంఇ, ఖాదీ, గ్రామీణ, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పరిశ్రమల మంత్రి రాకేష్‌సచన్

### ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో యుపిఐటిఎస్-2025పై అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 11, ప్రభాతవార్త :** ఉత్తరప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు పరిశ్రమలు, ఐటి, హ్యాండీక్రాఫ్ట్స్, ఫార్మా తదితర రంగాలు, కొత్త ఆవిష్కరణలకు కేంద్రాలని, ఈ రెండు రాష్ట్రాలు కలిస్తే అనేక సామాన్యతలతో ఎన్నో అద్భుతాలు సంభవిస్తాయని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఖాదీ గ్రామీణ పరిశ్రమలు, సిరికల్చర్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖల మంత్రి రాకేష్ సచన్ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, భారత ఎక్స్‌పొజిషన్ మార్ట్ లిమిటెడ్ సంయుక్త నిర్వ హణలో సెప్టెంబరు 25 నుండి 29వరకు జాతీయ అంతర్జా తీయస్థాయిలో 5రోజుల పాటు ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్, గ్రేటర్ నోయిడాలో జరగనున్న ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో-2025 (యుపిఐటిఎస్)పై అవగాహన పెంపొందించడమే, తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆయా పారిశ్రామిక వాణిజ్య సంస్థలను ఆహ్వా నించడమే లక్ష్యంగా హైదరాబాద్‌లో ఈ రోడ్‌షో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐ, సురానా ఆడిటోరియంలో శుక్ర వారం మధ్యాహ్నం జరిగిన



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి రాకేష్ సచన్, రాజ్‌కమల్ యాదవ్, సురేష్‌కుమార్ సింఘాల్, రవికుమార్, సుదీప్‌సర్కార్

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రి రాకేష్ సచన్‌పాటు గౌరవ అతిథులుగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ అదనపు కమిషనర్ రాజ్‌కమల్ యాదవ్ ఐఎఎస్, ఎఫ్‌టిసిసిఐ అధ్యక్షుడు సురేష్‌కుమార్ సింఘాల్, ఎఫ్‌టిసిసిఐ సీనియర్ ప్రెసిడెంట్ ఆర్.రవికుమార్, ఇండియా ఎక్స్‌పొజిషన్ మార్ట్ లిమిటెడ్ సిఈఓ సుదీప్ సర్కార్‌లు పాల్గొన్నారు. మంత్రి రాకేష్ సచన్ మాట్లాడుతూ దేశంలో మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో యుపిఐటిఎస్ అంతర్జాతీయ ట్రేడ్‌షో నిర్వహిస్తున్న తొలిరాష్ట్రం ఉత్తరప్రదేశ్ అన్నారు. జాతీయ అంతర్జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఈ ట్రేడ్‌షోకై రోడ్‌షో కార్యక్రమాల్లో భాగంగా ఢిల్లీ తర్వాత రెండవది హైదరాబాద్‌లో నిర్వహి స్తున్నట్లు, దేశవ్యాప్తంగా పరిచయం చేయడం లక్ష్యంగా సాగుతున్నామని చెప్పారు. యుపిఐటిఎస్ ప్లాట్ ఫామ్ ద్వారా ఓడిఓపి ఉత్పత్తులు, హ్యాండ్లూమ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఈవిలు, రిన్యూవబుల్ ఎనర్జీ వంటి పలురంగాలలో ఉన్న సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఉత్పత్తి, విమాన, రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలు, శాంతి భద్రతల పరిరక్షణ, అన్ని రంగాలకు ప్రభుత్వ ఇతోధిక ప్రోత్సాహం తోడుగా నిలు స్తుందని, ఈ ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌కు చెందిన వాణిజ్య వ్యాపారసంస్థలు భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. చివరిగా దేశ విదేశాల్లో భారతదేశ గొప్పదనం, ప్రాముఖ్యతను చాటుదామని పిలుపునిచ్చారు.



అంబేద్కర విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# రిజర్వేషన్‌లపై ప్రభుత్వ నిర్ణయం బిసి బిడ్డలు, జాగృతి విజయం

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 11, ప్రభాతవార్త:** బిసిల రిజర్వేషన్‌లపై ఆర్డినెన్స్ తీసుకువస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని ఇది బిసి బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. తాము ప్రజా ఉద్యమాల ద్వారా వత్తిడి తీసుకురావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. తాను ఢిల్లీలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్, బిజెపి పార్టీల వైఖరిని ఎండగట్టడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వంలో చలనం వచ్చిందని, తాము రైల్‌రోకో కార్యక్రమాన్ని ప్రకటించగానే ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చిందని ఈ నేపథ్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించ తలపెట్టిన రైల్‌రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని చెప్పారు. అయితే తమకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయన్నారు. శుక్రవారం బంజారా హిల్స్‌లోని కవిత నివాసం నుంచి ఆనేక మంది జాగృతి కార్యకర్తలు ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయస్థానంలో ఏలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి రిజర్వేషన్‌ల చుట్టు రాజకీయాలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్నదని, అనుకుంటే ఒకే నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదన్నారు. బిసి బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని ఆమె కోరారు.

# బిసి రిజర్వేషన్లపై 'ఆర్డినెన్స్' నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:** కేబినెట్ సమావేశంలో బీసీల విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన, ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామని తమ డిమాండ్‌ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రేటర్‌లో ఇళ్ల నిర్మాణదారులకు తీపికబురు

### అందుబాటులోకి నాలుగు ఇసుక రీచ్‌లు

### ఇక కొరత ఉండదంటున్న అధికారులు

**హైదరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో ఇసుక కొరత తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిఎస్ఎం డిసి) కొత్తగా నాలుగు ఇసుక బజార్లను ప్రారంభించింది. సన్న ఇసుక టన్ను రూ. 1800, దొడ్డ ఇసుక రూ. 1600 చొప్పున విక్రయిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలోని వట్టినాగులపల్లి, అబ్దుల్లాపూర్ మెట్, ఆదిభట్ట, మేడ్చల్ జిల్లాలోని భౌరంపేటలో ఇవి అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల రీచ్‌ల నుంచి ఇసుక వస్తుండగా.. వర్షాకాల కొరతను ఈ బజార్లు తీరుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టే వారికి నిజంగా ఇది శుభవార్తే. ఇసుక కొరతను తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిఎస్ఎండిసి) కీలక చర్యలు చేపట్టింది. భారీ నిర్మాణదారులకు, వ్యక్తిగత వినియోగదారులకు ఇసుకను సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు నాలుగు కొత్త ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. ఇది నిర్మాణ రంగంలో ఎదురవుతున్న ఇసుక కొరత సమస్యకు ఒక పరిష్కారంగా మారనుందని అధికారులు తెలిపారు.

ఈ నూతన ఇసుక బజార్లలో సన్న ఇసుకను టన్ను రూ. 1800కు, దొడ్డ ఇసుకను రూ. 1600కు విక్రయిస్తున్నట్లు గిళీలీదీది ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఇసుక బజార్లు రంగారెడ్డి జిల్లాలోని వట్టి నాగులపల్లి, అబ్దుల్లా పూర్‌మెట్, ఆదిభట్ట, మేడ్చల్ జిల్లాలోని భౌరంపేటలో అందుబాటులో ఉన్నాయి. ఈ అన్ని ఇసుక బజార్లలో నాణ్యమైన నదీ ఇసుక సరిపడా నిల్వ ఉందని, వ్యక్తిగత వినియోగదారులు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల అవసరాలను తీర్చగలిగేలా పూర్తి స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో హైదరాబాద్ నగరంలో పరిసర ప్రాంతాల్లో ఇసుక కొరత నిర్మాణ రంగంలో పెద్ద సమస్యగా మారింది. ఇసుక సరఫరాలో జాప్యం, అధిక ధరలు, అక్రమ రవాణా వంటి సమస్యల వల్ల నిర్మాణ ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి. దీనివల్ల నిర్మాణ వ్యయం పెరిగి, వినియోగదారులపై భారం పడుతోంది. నగరానికి ఇసుక ప్రధానంగా కృష్ణా, గోదావరి నదుల రీచ్‌ల నుంచి వస్తుంది. వర్షాకాలంలో నదీ రీచ్‌లలో తవ్వకాలు నిలిచిపోవడం కూడా కొరతకు ఒక కారణం. ఈ నేపథ్యంలో ఇసుక బజార్ల ఏర్పాటు నిర్మాణ రంగానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుం దని అధికారులు భావిస్తున్నారు.

వినియోగ దారులు టిఎస్ఎండిసి సాండ్ సేల్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఇసుకను బుక్ చేసుకోవచ్చు. మరింత సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం విని యోగదారులు టిఎస్ఎండిసి, హెల్ప్‌లైన్ నంబర్ 155242ను సంప్రదించవచ్చు.. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు, నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ విజ్ఞప్తి చేసింది. ఇది ఇసుక లభ్యతను మెరుగుపరచి, నిర్మాణ రంగానికి ఊతమిస్తుందని అధికారులు ఆశిస్తున్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.జి.చిన్నారెడ్డి

# సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 281

**హైదరాబాద్ (బేగంపేట), జూలై 11, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 281 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 67 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 58 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు 24, పౌర సరఫరాల శాఖకు 9, ఇందిరమ్మ ఇళ్ల కోసం 44 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

# ఇది బిసిల పోరాట విజయం

### రిజర్వేషన్‌లకు ఆర్డినెన్స్ తెస్తామని ప్రకటించడం అభినందనీయం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 11, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ తీసుకువస్తామని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించడం ఇది బిసిల పోరాట విజయమని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, పలు బిసి సంఘాల నేతలు అభినం దనలు తెలిపారు. బిసిలు ఎన్నో సంవత్సరాలుగా రిజర్వేషన్‌లు పెంచాలని పోరాటాలు చేస్తున్నారని, గత మార్చి నెలలో ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును జారీ చేసినప్పుడే జివో జారీ చేసి ఎన్నికలు నోటిఫికేషన్ జారీ చేసి ఉంటే ఇప్పటికే ఎన్నికలు జరిగిఉండేవని చెప్పారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఇక ముందు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు జరిగేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేశారు. బిసిలకు వ్యతిరేకంగా కోర్టులకు ఎవరూ వెళ్లరని, రిజర్వే షన్‌లు పెంచు కోవడానికి న్యాయపరమైన, చట్టపరమైన, రాజ్యాంగ పరమైన అవరోధాలు ఏమి లేవని స్పష్టం చేశారు. బిసిలందరూ ఈ 42 శాతం రిజర్వేషన్‌లను కాపాడుకోవడానికి ఐక్యంగా ఉండాలని, వీటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బిసిలకు ప్రజాస్వామ్యంగా, రాజ్యాంగబద్ధమైన వాటా రాకుండా 76 సంవత్సరాలుగా అన్యాయం జరిగిందని, కనీసం స్థానిక సంస్థల్లో బిసిలకు వాటా ఇస్తుంటే కొంత మంది ఓర్వలేకపోతున్నారన్నారు.



సమావేశంలో ఐక్యతను చాటుతున్న బిసి సంఘాల నేతలు

# పురుగులమందు తాగి తల్లీకూతురు ఆత్మహత్య

**వర్గల్, జూలై 11, ప్రభాతవార్త:** పురుగులమందు తాగి తల్లీ, కూతురు ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన వర్గల్ మండలం గౌరారంలో శుక్రవారం చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గౌరారం గ్రామానికి చెందిన వెల్దుర్తి మంజునాథ్ భార్య వెల్దుర్తి కవిత(32) పుట్టుకతోనే దివ్యాంగురాలు కాగా అత్త వెల్దుర్తి భారతమ్మ(60) కొంతకాలంగా నరాలవ్యాధితో బాధపడుతున్నది. వారి బాగోగులను మంజునాథ్ చూసుకుంటున్నాడు. అయితే నెల రోజుల నుండి మంజునాథ్ పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 7న చికిత్స నిమిత్తం మంజునాథ్ హైదరాబాద్‌కు వెళ్లగా మంజునాథ్‌కు ఏమైనా అయితే తమ బాగోగులు చూసుకునేవారు ఉండరని ఆందోళనతో మనస్తాపానికి గురై 10వ తేదీ గురువారం రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న మంజునాథ్ హైదరాబాద్ నుండి వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రాష్ట్రపతి మెచ్చిన రైతు బిడ్డ !



గ్రామీణ నేపథ్యం... వ్యవసాయ కుటుంబం... చిన్నప్పటి నుంచి తల్లిదండ్రుల రెక్క చూసి పెరిగింది. వారిని ఉన్నత స్థాయిలో చూడాల్సి ఉంది. అందుకే ఆత్మవిశ్వాసం చదివి సీఎంఏలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేత మీదుగా పట్టా అందుకుంది. ఆమె కొత్తపేట తేజస్విని. తన విజయాన్ని మనతో పంచుపందిలా.

అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లెలోని కన్నెమడుగు మా స్వస్థలం. అమ్మానాన్నలు నాగవేణి. రఘురామిరెడ్డి, వారికి మేం ముగ్గురం సంతానం అమ్మానాన్నలిద్దరూ వ్యవసాయం చేస్తా సాగులో కంటే లాభాలు రావాలంటే ఎక్కువ చూశారు నాన్న అయినా మా చదువుల్ని ఆపని ప్రాథమిక విద్య స్థానిక పాఠశాలలోనే సాగింది. హైస్కూలు విద్యను మదనపల్లెలోని వలస జవహర్ నవోదయలో చదివాను.

తిరుపతిలో సీఏ పూర్తి చేశాను. జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలన్న లక్ష్యంతో ఎన్ని ఇబ్బందులు వచ్చినా రోజుకు 12-14 కష్టపడి చదివేదాన్ని, 2024 జులైలో ఐసీఏఐ (ఇన్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా) విడుదల చేసిన సీఏ ఫైనల్ ఫలితాల్లో ఆలిండియాలో 14వ స్థానం సాధించాను. 2024 ఆగస్టులో ఐఎంఏ (ఇన్ డిగ్రీ ఆఫ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్) ఆధ్వర్యంలో విడుదలైన సీఎం ఏ (సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్) ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సొంతం చేసుకున్నాను. ఇందుకుగానూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా ఢిల్లీలో పట్టా అందుకున్నారు. అమ్మానాన్నల కష్టానికి దక్కిన ప్రతిఫలమే ఇది. ప్రస్తుతం బెంగళూరు లోని ఓ ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాను. అమ్మానాన్నలను బాగా చూసుకోవడం, చెల్లితమ్ముళ్లను ఉన్నత చదువులకు వెళ్లేలా చూడటంతోపాటు ఊరికి మంచి పేరు తీసుకురావాలి. ఇవే నా ముందున్న ప్రధాన లక్ష్యాలు. □

## వాడేసిన బ్యాగు ధర రూ.85 కోట్లు



బ్రిటన్‌కు చెందిన దివంగత నటి, గాయని జానే బర్కిన్ (జేన్ బిర్కిన్) కోసం ఫ్రాన్స్ లగ్జరీ బ్రాండ్ హార్మీస్ (హెర్మ్స్) గతంలో ఓ అరుదైన బ్యాగ్‌ను తయారు చేసింది. ఆ బ్యాగును ఇప్పుడు వేలం వేయగా అది రికార్డు ధర పలికింది. పారిస్లో సోథిబే ఆక్షన్ హౌస్ నిర్వహించిన వేలంలో జపాన్కు చెందిన ఓ ప్రైవేట్ కలెక్టర్ ఈ ఒరిజినల్ బర్కిన్ బ్యాగ్ను 8.58 మిలియన్ యూరోలకు సొంతం చేసుకున్నారు. అంటే భారత కరెన్సీలో ఆ ధర దాదాపు రూ.8.5 కోట్ల పైమాటే..

నటి పేరే బ్రాండ్‌గా మారి... 1980లో నటి జానే బర్కిన్ ఓసారి పారిష్ నుంచి లండన్ వెళ్తుండగా విమానంలో ఆమె పక్క సీట్లో హార్మీష్ ఇప్పటి యజమాని జీన్ లూయిస్ డ్యూమస్ కూర్చున్నారు. ఆయనతో మాట్లాడిన ఆమె.. ఓ బిడ్డకు తల్లిగా తనకు కావాల్సిన రీతిలో మంచి బ్యాగు దొరకడం లేదని చెప్పారు. అనంతరం 1984లో హార్మీస్ సంస్థ పిల్లలను వెంట తీసుకెళ్లి తల్లుల అవసరాలకు ఉపయోగపడేలా ప్రత్యేకమైన బ్యాగ్‌ను రూపొందించి నటికి అందించింది. ఆ బ్రాండ్‌కు 'బర్కిన్' అని పేరు పెట్టింది. తొలి నాళ్లలో ఆ బ్యాగ్ నటి బర్కిన్ తరచూ వెంట తీసుకెళ్లేవారు దానిపై జె.బి అనే అక్షరాలతో ప్రత్యేకంగా రూపొందించారు. ఇక లోపల లోహంతో చేసిన రంగులు, భుజం నుంచి జారిపోకుండా ఉండేలా స్ట్రాప్, నెయిల్ క్లిప్పర్ వంటివి ఉంచారు. కొన్నేళ్ల పాటు ఆ బ్యాగ్‌ను వినియోగించిన నటి ఈ తర్వాత హార్మీస్ ఇచ్చేశారు. అనంతరం 1994లో దాన్ని వేలం వేసి వచ్చిన డబ్బును ఎయిడ్స్ ఛారిటీకి అంద జేశారు. ఆ తర్వాత కొన్నేళ్లకు పారిస్‌కు చెదిన కేథరీన్ బెనియర్ అనే మహిళ వేలంలో దాన్ని సొంతం చేసుకున్నారు. 25 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు సోథిబే సంస్థ ఈ బ్యాగ్‌కు వేలం నిర్వహించింది. మిలియన్ యూరోలతో వేలం మొదల వగా, జపాన్‌కు చెందిన ఓ వ్యక్తి దీన్ని 8.58 మిలియన్ యూరోలకు దక్కించు కున్నారు. కొన్ని కారణాల రీత్యా ఆ వ్యక్తి వివరాలను సోథిబే బయట పెట్టలేదు. ఓ హ్యాండ్‌బ్యాగ్‌కు ఇంత ఎక్కువ ధర పలకడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అంతకుముందు 2021లో హాంకాంగ్‌లో నిర్వహిన ఓ వేలంలో మొసలి చర్మంతో చేసిన వజ్రాలు పొదిగిప ఓ బ్యాగు 5,13,00 డాలర్లకు అమ్ముడైంది. □

# ఒత్తిడి లేని భారత్ లక్ష్యంగా..



**అన్నీ బాగున్నాయి అనుకున్నప్పుడు వచ్చే కష్టాల్లోనే జీవితం ఉంటుంది. అని ఓ చిత్రంలో చెప్పినట్లుగా.. నిజంగా కష్టాలు వచ్చినప్పుడే జీవితం మలుపు తిరుగుతుంది. కొంతమంది వాటికి దాసోహమైతే..మరికొంతమంది ధైర్యంగా ఎదుర్కొని ఇతరులకు మార్గదర్శకులుగా మారుతుంటారు. మహారాష్ట్రకు చెందిన డాక్టర్ అనూజా లునియా రెండో కోవకు**

చెందుతుంది. సాఫీగా సాగుతోన్న ఆమె జీవితంలో అనుకోకుండా వచ్చిన ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. వాటన్నిటికీ ఒత్తిడి కూడా కారణమని తెలుసుకున్న ఆమె.. దానినుంచి బయటపడేందుకు తీవ్రంగా శ్రమించడమే కాకుండా సానుకూల ఫలితాన్ని రాబట్టింది. అంతేకాదు ఆ ఫలాలను ఇతరులకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుని స్ట్రెస్ స్ట్రాటజిస్ట్‌గా మారింది. ఆ తర్వాత రచయిత్రిగానూ మారిన ఆమె వేలమంది జీవితాలను ప్రభావితం చేస్తోంది.

అవి తాత్కాలికమే.. మహారాష్ట్రలోని థానేకు చెందిన అనూజ తల్లిదండ్రులు ఇద్దరూ డాక్టర్లే. దాంతో తమ కూడా వైద్య రంగంలోనే ప్రవేశించాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే ఫిజియోథెరపీలో డిగ్రీ పట్టా అందుకుని అదే విభాగంలో కెరీర్ ప్రారంభించింది. అయితే అదే సమయంలో ఆమె ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ (ఐబిడి) అనే సమస్యకు లోనైంది. దాదాపు ఐదేళ్ల పాటు మందులు వాడినా తాత్కాలిక ఉపశమనం లభించడమే కానీ, సమస్య నయం కాలేదు. ఈ క్రమంలో ఎలాగైనా సరే దీన్నుంచి బయటపడాలని ఒక ప్రణాళిక రూపొందించుకున్న ఆమె.. ఒకవైపు ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జీవనశైలిలో మార్పులు చేయాలని నిర్ణయించుకుంది. విపరీతంగా బరువు కోల్పోయి.. ఎప్పుడైతే అనూజ తన జీవనశైలిలో మార్పులు చేయడం మొదలు పెట్టిందో.. అప్పట్నుంచీ క్రమంగా ఆమె శరీరంలో సానుకూల మార్పులు మొదలవడం గమనించిందట. క్రమంగా తన ఆరోగ్యం మెరుగుపడడంతో 2008లో ఫిట్‌నెస్ స్టుడియో, పాలీక్లినిక్‌లను ప్రారంభించింది. అలా ఒకవైపు తన ఆరోగ్యాన్ని కాపాడుంటూనే మరోవైపు కెరీర్‌పై పూర్తిగా దృష్టి పెట్టింది. అలా కొన్నేళ్ల పాటు ఆమె ప్రయాణం సంతోషంగా సాగింది. కనీసం ఆహారం కూడా తీసుకోలేని స్థాయికి చేరుకుంది. దానివల్ల విపరీతంగా బరువు కోల్పోయింది. పని చేయడానికి కూడా శక్తి లేకపోవడంతో ఫిట్‌నెస్ స్టుడియోని మూసేసింది.

**ఒత్తిడి లేని భారత్ లక్ష్యంగా..** పరిస్థితులు ఎంత దయనీయంగా మారినా అనూజ మాత్రం కుంగిపోలేదు. సమస్యను పరిష్కరించుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేశించాలనుకుంది ఈ విధంగానే తన సమస్యకు ఒత్తిడి కూడా ఓ ప్రధాన కారణం అని తెలుసుకుంది. అందుకే ఒత్తిడిని తగ్గించేందుకు 1 నెలల పకడ్బందీ ప్రణాళికను రూపొందించుకుంది. అది తిరిగి సాధారణ జీవితాన్ని గడపడానికి ఉపయోగ పడింది. ఈ ఒత్తిడి ఒత్తిడి వల్ల తనలాగా ఇతరులు ఇబ్బందులు ఎదుర్కోకూడదని ఒత్తిడి 'స్ట్రెస్ స్ట్రాటజిస్ట్'గా మారింది. భారతదేశాన్ని ఒత్తిడి లేని దేశంగా తన వంతుగా కృషి చేయడానికి సంకల్పించుకుంది. ఇందులో భాగంగానే రచయిత్రిగా మారిన ఆమె 'రిలాక్స్ ప్లే త్రివే' అనే బుక్‌ని రాసింది. ఇందులో ఒత్తిడి తగ్గించడానికి 111 యాక్టివిటీలను చేర్చింది. అలాగే దీనికి సంబంధించిన సంస్థలలో కూడా వర్క్‌షాప్‌లు కొనసాగుతున్నాయి. అలా ఇప్పటివరకు దాదాపు 18 వేల మందికి పైగా జీవితాలను ప్రభావితం చేసింది. ఇతర ఇతరులకు మార్గదర్శకులుగానూ మారింది. □

## పదార్థాలు పాడవకుండా..



**తీరిక లేని జీవితం లో ఏరోజు కారోజు వెళ్లి..** తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు, మందంగా ఉంటాయి. సీల్ వేసినట్లుగా ఉండి. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచుల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు, డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు. □

## బ్లౌజుకు అందమైన అల్లిక

ఫ్యాషన్ ఫ్యాషన్










చీర ఎంత ఇష్టంగా కొన్నా.. తరవాత మన దృష్టంతా బ్లవుజు మీదే. దాన్ని ఎలా కుట్టించాలనే! అవును మరి చీర అందం మొత్తాన్నీ నిర్ణయించేది అదే కదా. ఆ మాత్రం శ్రద్ధే కాదు. ఖర్చూ పెడతాం. ఎప్పటికప్పుడు నయా ట్రెండ్ ఏంటా అని తెలుసుకోవడమూ ఇందులో భాగమే. ఇందుకు పట్టు, రోజువారీ చీరలన్న తేడా ఉండదు. ఇప్పుడు కాబోయే వధువుల దగ్గర్నుంచి, గృహిణుల వరకూ ఆకర్షిస్తున్నవేంటో తెలుసా? పిన్ టక్ డిజైన్లు, పేరు మాత్రం కొత్తదేం కాదు. ఒకప్పుడు బ్లవుజులపై సన్నని ప్లీట్స్‌ను పక్కపక్కనే నిలువుగా కుట్టేవారు. ఇప్పుడు కాస్త ట్రెండ్ మారింది. ఆ ప్లీట్స్‌నే డైమండ్ ఆకారంలోకి మార్చేస్తున్నారు. పూసలు, అద్దాలు, ఆరీ వర్క్ జతతో భలే ఆకట్టుకుంటున్నాయి కదూ! కాటన్, లినెన్, సిల్క్, షిఫాన్.. అన్ని వస్త్రాలకూ ఈ అల్లిక నప్పుతోంది. పట్టు వాటికైతే నెటెడ్ వస్త్రంపై వీటిని జోడిస్తున్నారు. ఆరీ వర్క్, అందమైన పిన్ టక్ అల్లికలపై ఆసక్తి చూపుతున్నారు. మదువులైతే ఈ కాంబినేషన్‌ని ఏరి కోరి కుట్టించుకుంటున్నారు. పైగా ఆధునిక లుక్ అదనం. మనసు దోచకుండా ఉంటాయా? మరీ మీ సంగతేంటి? మీకూ నచ్చిందా.. ఈ అందమైన అల్లిక? ఇంకేం ప్రయత్నించేయండి మరి.











## ఆకుకూరల ప్రయోజనాలు -2

ఆరోగ్య భాగ్యం




డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఆకుకూరల్లోని పిండి పదార్థాలు, ప్రోటీన్స్ దయాబెటిక్స్, ప్రీడయాబెటిక్స్‌లోని చక్కెర స్థాయిల్ని నియంత్రిస్తాయి. ఆకుకూరల్లోని సోడియం, పొటాషియం, మాంగనీస్‌లు అధిక రక్తపోటుని నియంత్రించి గుండెజబ్బులు, పక్షవాతం, ఆల్జీమర్స్ వంటివి రాకుండా కాపాడుతాయి. ఆకుకూరల్లోని బి కాంప్లెక్స్ విటమిన్ పిండి పదార్థాల్ని గ్లూకోజ్‌గా మార్చి శరీరానికి శక్తినిచ్చే ఇంధనాలుగా పనిచేస్తాయి. విటమిన్ ఇ హార్మోన్ల అసమానతకి, వంధ్యత్వానికి చర్మానికి ఉపయోగపడతాయి. విటమిన్ కె వల్ల రక్తం గడ్డకట్టడానికి ఉపయోగపడేది, గుండె, రక్తనాళాల జబ్బులు, ఎముకలు గుల్లబారడం, కిడ్నీస్టోన్స్‌ని నియంత్రించే శక్తిని కల్గి రక్తనాళాల స్థితి స్థాపకతని కాపాడుతుంది. అంతేకాకుండా బాడీ ఫిట్‌నెస్‌కి శరీరంలో వేడిని తగ్గించి చలువ చేయడానికి శీతాకాలంలో వేడిని కల్గించడానికి ఉపయోగపడి శరీర ఉష్ణోగ్రతని క్రమబద్ధీకరిస్తుంది. **జాగ్రత్తలు :** పచ్చి ఆకుకూరల్ని ఎక్కువగా తీసుకోరాదు. వీటిలోని రసాయనాల స్ప్రే వల్ల ఆక్సలేట్స్, ఫైటిక్ ఆసిడ్స్ వల్ల కాల్షియం, ఐరన్ ఖనిజాల పోషణకి ఆటంకం కల్గి పోషకాహార లోపం కల్గుతుంది. చాలా మందిలో ఆకుకూరలు తినే అలవాటు లేకపోవడం వల్ల అధిక ఫైబర్ వల్ల కడుపులో అనీజీ,గ్యాస్ ట్రబుల్ కాబట్టి అలవాటు అయ్యేంతవరకు మితంగా తీసుకోవాలి. ఆకుకూరల వల్ల ఎటువంటి హాని జరగదు. అంతేకాకుండా చాలా మంది విరేచనాలు కల్గిస్తాయని తినరు. పిల్లలకి పెట్టరు. వీటిని రాత్రిపూట తినకూడదని వీటిని ఎక్కువగా తింటే మలం పరిమాణం ఎక్కువుగా ఉంటుందని మలంలో ఆకులు అరగక తిన్నది తిన్నట్లే వస్తుందని రకరకాల అపోహలతో ఆకుకూరల్ని తినడానికి విముఖత చూపిస్తారు. నేల, నీరు ద్వారా ఆకుకూరలు సూక్ష్మక్రిములు, కీటకాలతో కలుషితం కావడం వల్ల, రసాయనాల స్ప్రే వల్ల వీటిని సరిగా కడగకపోవడం వల్ల విరేచనాలు, ఫుడ్ పాయిజనింగ్ వస్తాయి. అంతేగాకుండా ఆకుకూరల్లోని అధిక ఫైబర్ వల్ల ఒకేసారి అధిక మోతాదులో కాని, తరుచుగా లేదా కంటిన్యూగా ఒకే రకం ఆకుకూరల్ని తిన్నా, ఎక్కువ రోజులు నిల్వ ఉన్న ఆకుకూరల్ని తిన్నా విరేచనాలు వస్తాయి. కొందరిలో రోజుకి 2-3 సార్లు తింటే ఆహారం తిన్న వెంటనే మల విసర్జనకి పోవాల్సి ఉంటుంది. అంతేకాని ఆకుకూరలు తినడం మానివేయడం మంచిది కాదు. ఇవి ఆరోగ్యానికి అన్ని విధాల మేలు చేస్తాయి. ఎలర్జీ ఉన్నవారిలో కొంతమంది సున్నితంగా ఉంటారు. **ఉదా :** పాలకూర, కాలే, తోటకూరవల్ల ఎలర్జీరాష్ వచ్చే అవకాశముంది. ఇలాంటివారు పాలక్‌ని ఇతర ప్రోటీన్స్‌తో కలిపి తినడం మంచిది. ఇరిటబుల్ బవల్ సింన్డ్రోమ్, జీర్ణకోశ సమస్యలున్నప్పుడు దీర్ఘకాలిక రోగాలతో బాధపడేటప్పుడు, ఆపరేషన్స్ జరిగిన తర్వాత, అంటువ్యాధుల నుండి కోలుకుంటున్నాప్పుడు ఆకుకూరల్ని మితంగా తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లలు, పెద్దలు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఆకుకూరల్లోని విటమిన్ కె ఎక్కువగా ఉండి ఫోటో సింథసిస్ వల్ల కొన్ని రకాల మందులు, ఆంటీ కోయాగ్యులెంట్స్ (బ్లడ్ థిన్నర్స్) వాడేవారు మానివేయకుండా మితంగా తీసుకోవాలి. అలాగే ఆకుకూరల్లోని ఆక్సలేట్స్, ఫైటిక్ ఆసిడ్స్ వల్ల కాల్షియం ఐరన్ పోషణకి ఆటంకం ఏర్పడి కిడ్నీలో స్టోన్స్ వచ్చే అవకాశముంది. అలాగే కిడ్నీస్టోన్స్‌తో బాదపడేవారు తక్కువగా తీసుకోవాలి లేదా నీళ్ళతో ఉడికించి లేదా ఉడికిన తర్వాత వచ్చే నీళ్ళని పారబోయడం మంచిది. ముఖ్యంగా పాలకూరని తగ్గించాలి. ఆకుకూరల్లోని గ్లూకోసినోలేట్ వల్ల అయోడిన్ పోషన జరగక గాయిటర్ వచ్చే అవకాశముంది. కొన్ని ప్రాంతాల్లో కొన్ని నేలల్లో పెరిగే

ఆకుకూరలు హైపో థైరాయిడిజమ్‌ని ఎఫెక్ట్ చేస్తాయి. కాని మలబద్ధకం సమస్య ఉన్నవారు మితంగా తీసుకోవడం అన్ని విధాలా మంచిది. ఇది థైరాయిడ్ పని తీరుకి ఆటంకం కల్గిస్తాయి. సంప్రదాయేతర ఆకుకూరల్ని ఎక్కువగా వాడరాదు. మధ్య మధ్యలో సేంద్రియ ఎరువులతో పండించిన ఆకుకూరల్ని వాడడం మంచిది.

వీటికి వాడే క్రిమిసంహారం వల్ల, బాక్టీరియల్ కాలుష్యం (ఈ కోలై, సాల్మోసెల్లా) వల్ల ఫుడ్ పాయిజనింగ్ లేదా కడుపు నొప్పి, విరేచనాలు రాకుండా వీటిని ఉప్పునీటిలో 10-15 నిమిషాలుంచి బాగా శుభ్రపర్చిన తర్వాతనే వాడుకోవాలి. పచ్చి ఆకుకూరలు జీర్ణ కావడానికి టైమ్ పడుతుంది పసరువాసన వల్ల తినలేనప్పుడు ఉడికించి కాని లేదా వివిధ వంటకాల్లో, వివిధ పదార్థాలతో చేర్చి తీసుకోవడం మంచిది. ఎక్కువ ఉడికిస్తే ఎ,బి,సి, విటమిన్లు ఆవిరై పోతాయి. ఆకుకూరల్లో పిండిపదార్థాలు 20 గ్రా దాకా ఉండడం వల్ల ఉడికించి తినడం షుగర్ రోగులకి మంచిది. అలాగే నైట్రేట్ రూపంలో నత్రజని చేరడం వల్ల హోమ్గ్లోబిన్‌ని ఆక్సీకరణం చేసి మిథో మోగ్లోబినేమియాకు దారి తీస్తుంది. □


## వాస్తవం



ఒక రాజ్యంలో మహారాజు బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించే వాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తినన పేదలు చనిపోగా రాజు దిగ్భ్రాంతి చెందాడు. ఈ పాపానికి కారణం యమలోకంలోచర్చనీయాంశమైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్ర గుప్తుడు అడిగితే-ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేదుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుం టున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలివార్తలు, వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయిండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీచేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉన్న ఈకథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి. □

ఆధ్యాత్మికం

## ఉద్యోగం పట్ల ఆసక్తి తగ్గుతోందా?



వృత్తిగత జీవితంలో నిరాశానిస్పృహాలు ఆవరిస్తున్నాయా..? రోజురోజుకీ ఉద్యోగం జీవితంలో ఆసక్తి తగ్గిపోతోందా..? అనుకున్నంత ఉల్లాసంగా, ఉత్సాహంగా పని చేయలేకపోతున్నారా..? తెలియని ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారా..? అయితే ఈ సమస్యల నుంచి బయటపడేందుకు కొన్ని చిట్కాలు మీకోసమే.. ఆఫీసులో చేస్తున్న పని మీద ఆసక్తి తగ్గిపోవడానికి మీరు ఏదో విషయంలో ఒత్తిడికి గురవడమో లేక మీరు పని చేస్తున్న రంగం మీద కాకుండా వేరే రంగం మీద ఆసక్తి ఉండడమో. కారణం కావచ్చు. మీరు ఆలోచించి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం మంచిది. లేదంటే మీ కెరీరే ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది. రోజూ రొటీన్ జాబ్ చేస్తున్నామనే భావన కలుగుతోందా? పనిలో ఆసక్తి తగ్గడానికి అదే కారణమని అనుకుంటున్నారా.. అయితే, అలాంటి సమయంలోనే మీ పనిని మీకు తగ్గేలా మలచుకోండి. రోజూ చేసే పనినే విభిన్నంగా చేయడానికి ప్రయత్నించండి. అంతకు మించి మీరు చేస్తున్న పనిలోనే రోజుకో కొత్త అధ్యయనం నేర్చుకోవడానికి సంకల్పిం చండి. మీ సహచర ఉద్యోగులతో విభేదాలే మీకు ఆఫీసు పనిలో నిరాసక్తతను, నిస్పృహను కలిగిస్తున్నాయని అనుకుంటున్నారా? అయితే, అలాంటి విభేదాలను వీలైనంత వరకు పరిష్కరించుకోవడానికి ప్రయత్నించండి స్నేహపూర్వకమైన వాతావరణంలో అందరినీ గౌరవిస్తూ, నిబద్ధతతో పని చేయండి. □

## మేలు చేసే ద్రాక్ష గింజలు

తియ్యటి ద్రాక్షపండ్లను ఇష్టపడని వాళ్లు సామాన్యంగా ఉండరు.



ఇప్పుడు సీడ్‌లెస్ వస్తోంది. గింజలుంటే కూడా వాటిని తీస్తాం కదూ! నిజానికి అవి కూడా చాలా మంచిదని సర్వేల్లో తేలింది. ద్రాక్ష గింజలను యథాతథంగా కాదు గానీ.. వాటి సారాన్ని అనేక విధాల ఉపయోగిస్తున్నారు. ఇంతకీ దానివల్ల లాభాలేంటో చూద్దాం...

- గ్రేప్ సీడ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్ బీపీని క్రమబద్ధం చేస్తుంది.
- గుండెజబ్బులను దూరంగా ఉంచుతుంది.
- ఎముకలకు దృఢత్వాన్ని తెచ్చిపెడుతుంది.
- పుండ్లను తగ్గించడంలో తోడ్పడుతుంది.
- . టాబ్లెట్లు, క్యాప్సూల్స్ అధిక శాతం ద్రాక్షగింజల సారాన్నే వినియోగిస్తున్నారు. హైకొలెస్ట్రాల్, అథెరోస్క్లెరోసిస్, రక్తసరఫరా సరిగా లేకపోవడం వంటి జబ్బులను ఇది కొంతవరకూ నయం చేస్తుంది. ఇంకా పరిశోధనలు చేయాల్సి ఉంది.
- ద్రాక్ష విత్తనాలు అనేక విధాల మేలు చేసే మాట నిజమే అయినా.. అది సరిపడకపోతాతే కడుపు నొప్పి,వాంతులు, వికారం, విరేచనాలు, బలహీనత లాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందువల్ల గ్రేప్‌సీడ్ ఎక్స్‌ట్రాక్ట్‌ను వైద్యుల సలహాతో మాత్రమే వాడాలి. □

# తెర



## పెళ్లంటే భయమేస్తోంది

పెళ్లి చేసుకోవాలంటేనే భయమేస్తుందని ప్రముఖ నటి శృతి చెప్పుకొచ్చింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె పెళ్లి గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది. నాకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకోవడం కోసం నేనెంతో కష్టపడ్డాను. కానీ, ఆ బాధ్యతలను ఒక చిన్న కాగితం మీద పెట్టాలంటే భయమేస్తుంది. పెళ్లి చేసుకోవాలని లేదు. పెళ్లి చేసుకొని తల్లిఅయ్యాకా.. విడిపోయి ఒక సింగిల్ మదర్ గా ఉండాలనుకోవడం లేదు. ఎందుకంటే సింగిల్ మదర్ కష్టాలు నాకు తెలుసు. నా లైఫ్ లో ఒకసారి పెళ్లి దగ్గరవరకు వెళ్లి వచ్చాను. చేసుకోవాలనుకున్నాను. కానీ, ముడిపడలేదు. పెళ్లి అనేది ఇద్దరు మనుషులకు సంబంధించిన విషయం కాదు. రెండు జీవితాల బాధ్యత. ఇద్దరిలోనూ విధేయత ఉండాలి. నిబద్దత ఉండాలి. ఒకరిలో ఉంటే అది నిలవదు. ఒంటరిగా ఉండడం నాకు కొత్తేమి కాదు. ఎన్నో విషయాలను ఒంటరిగా ఉన్నప్పుడే నేర్చుకున్నాను.. అంటూ చెప్పుకొచ్చింది. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే శృతి ప్రేమ అనే మాయలో పడింది. లండన్ యాక్టర్ మైఖేల్ కోర్సలేతో పీకల్లోతు ప్రేమలో పడింది. ఇక వీరిద్దరూ చెట్టాపట్టాలేసుకొని అన్నిచోట్లా కెమెరా కంటికి కనిపించారు. త్వరలోనే ఈ జంట పెళ్లి చేసుకుంటుంది అనుకొనేలోపు ఇద్దరు బ్రేకప్ చెప్పుకొని విడిపోయారు.

### గేమ్ ఆఫ్ ఛేంజ్ సినిమా

## జీవన విధానాన్ని తీర్చిదిద్దే అస్త్రం

**చిత్ర నిర్మాత, కథానాయకుడు సిద్ధార్థ్ రాజశేఖర్**

గేమ్ ఆఫ్ చేంజ్ సినిమా ఒక శక్తివంతమైన జీవన విధానాన్ని తీర్చిదిద్దే అస్త్రం అని నమ్ముతున్నాను. సాధారణమైన క్షణాలు అసాధారణమైన మార్పులను రేకెత్తించిన పలు వ్యక్తుల ఆకర్షణీయమైన వ్యక్తిగత నిజ జీవిత కథనాలను మిళితం చేసి రూపొందించిన చిత్రమిది అని చిత్ర నిర్మాత కథానాయకుడు సిద్ధార్థ్ రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ మూవీని మీడియాకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కుమార గుప్తుడు శా.శ 427లో నిర్మించిన నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో జరిగిన కొన్ని నిజ జీవితాల కథనాలతో ఈ చిత్రం రూపొందించాము. మా మూవీ ప్రతి ప్రేక్షకుడిలో స్ఫూర్తి నింపుతుంది. ఈ సినిమా చూస్తున్నంతసేపు మనం ఎందుకు జీవితంలో సాధించలేము అనే పట్టుదల మొదలవుతుంది. కష్టాన్ని ఎదుర్కొన్నప్పుడే మనం జీవితంలో ఎదుగుతామని చెప్పే చిత్రమిది. ఈ సినిమాతో ఫిలింమేకింగ్ ఎంత కష్టమో తెలిసింది. ఫస్ట్ కమ్యూనిటీ బేస్డ్ మూవీగా గేమ్ ఆఫ్ ఛేంజ్..ఫిల్మ్ ఇండస్ట్రీలో ఒక రివల్యూషన్ తీసుకొస్తుందని





ఆశిస్తున్నాం అన్నారు. మరో నిర్మాత మీనా చాబ్రియా మాట్లాడుతూ ఇండియాలో ఇప్పటివరకు ఎవరూ చేయని సాహసం చేసాం. నేను మార్కెటింగ్ విభాగంలో 2 వేలకు పైగా సినిమాలకు పనిచేశాను. గేమ్ ఆఫ్ ఛేంజ్‌తో ప్రొడ్యూసర్ గా పనిచేసే అవకాశాన్ని సిద్ధార్థ్ రాజశేఖర్ కల్పించారు. సినిమా అంటే ఎంత హంగామా, ఎంత ఖర్చుతో కూడుకున్నదో మనం చూస్తున్నాం. గేమ్ ఆఫ్ ఛేంజ్ ఫస్ట్ కమ్యూనిటీ బేస్డ్ మూవీ. ఈ రోజుల్లో థియేటర్స్‌కు ప్రేక్షకుల్ని రప్పించడం ఎంత కష్టమో మనకు తెలుసు. కానీ నేటి మీడియా షోకు హౌస్ ఫుల్ అయ్యింది. ఇది మా మూవీకి ప్రేక్షకులు ఇవ్వబోయే సక్సెస్ కు చిన్న శాంపిల్. దేశవ్యాప్తంగా మేము ప్రమోషన్ చేస్తున్నాం. త్వరలోనే మా చిత్రాన్ని థియేట్రికల్, ఓటీటీ ద్వారా రిలీజ్ చేయబోతున్నాం. గేమ్ ఆఫ్ ఛేంజ్ సినిమాకు సీక్వెల్స్ కూడా ఉంటాయి. నెక్ట్స్ మూవీ మరింత గ్రాండ్‌గా రూపొందిస్తాం. గేమ్ ఆఫ్ ఛేంజ్ సినిమాను దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు రీచ్ చేయాలన్నదే మా లక్ష్యం. ఈ ప్రయత్నంలో మీ సహకారం మాకు ఉంటుందని ఆశిస్తున్నాం.. అన్నారు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో వస్తున్న చిత్రం గేమ్ అఫ్ చేంజ్. జాతీయ, అంతర్జాతీయ నటి నటులతో సిద్ధార్థ్ రాజశేఖర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మలయాళ దర్శకుడు సిధిన్ దర్శకత్వంలో సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా నిర్మించిన అంతర్జాతీయ చిత్రం గేమ్ అఫ్ చేంజ్. ఫస్ట్ కమ్యూనిటీ బేస్డ్ మూవీగా తెరకెక్కిన గేమ్ ఆఫ్ ఛేంజ్ సినిమా త్వరలో థియేటర్స్‌తో పాటు ఓటీటీలోనూ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

## లా విద్యార్థి లౌ ఫలించిందా?



ఇషాన్ ఖట్టర్ మరియు అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటీనటులుగా వచ్చిన సైరట్ చిత్రం హిందీలో మంచి విజయం అందుకుంది. తాజాగా ఈ సినిమాకు ధడక్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సిద్ధాంత్ చతుర్వేది, యానిమల్ భామ త్రిప్తి డిమ్రి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు షాజియా ఇక్బాల్ దర్శకత్వం వహించబోతుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ సమర్పణలో జీ స్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్ క్లౌడ్ 9 పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఆగష్టు 01న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ చూస్తుంటే.. ఈ చిత్రం నిలేష్ (సిద్ధాంత్ చతుర్వేది) విధి (త్రిప్తి డిమ్రీ) అనే ఇద్దరు ప్రేమికుల చుట్టూ తిరుగుతుంది. నిలేష్ అనే అణగారిన కులానికి చెందిన యువకుడు లా చదువుదామని న్యాయ కళాశాలలో జాయిన్ అవ్వగా.. అతడికి విధి అనే ఉన్నత కులానికి చెందిన యువతి పరిచయమవుతుంది. వీరి స్నేహం కాస్తా ప్రేమగా మారాగా.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి అనేది ఈ సినిమా కథ.



## భాగ్యనగరంలో ఆంధ్రా కింగ్ షూటింగ్

రామ్ పోతినేని, ఉపేంద్ర, మహేష్ బాబు పి, మైత్రి మూవీ మేకర్స్ ఆంధ్రా కింగ్ తాలూకా నెల రోజులు పాటు జరిగే కీలకమైన షూటింగ్ షెడ్యూల్ హైదరాబాద్‌లో షురూ అయింది. ప్రస్తుతం, రామ్, భాగ్యశ్రీ బోర్సే పై ప్రేమ సన్నివేశాలను నైట్ బ్యాక్ డ్రాప్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ నైట్ షెడ్యూల్ 10 రోజుల పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత క్లైమాక్స్, ఇతర కీలక సన్నివేశాలను చిత్రీకరించడానికి 20 రోజులు డే టైంకి షూటింగ్ షిఫ్ట్ అవుతుంది. ఈ చివరి షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తవుతుంది. ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలని పెంచింది. టాప్ టెక్నిషియన్స్‌తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. వివేక్‌మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. ఆంధ్రా కింగ్ తాలూకా షూటింగ్ పూర్తయిన తర్వాత మేకర్స్ ప్రమోషన్స్ జోరుని మరింతగా పెంచనున్నారు. తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళి శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, జుగిజు గణేష్ .

## 25న సార్ మేడమ్..

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా సార్ మేడమ్.. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ సార్ మేడమ్ టైటిల్ విడుదల చేశారు. ఈ టీజర్ పెళ్లికి ముందు ఓ అమ్మాయికి మెట్టినింటి వాళ్లు చెప్పే మాటలతో మొదలై.. భార్యభర్తల మధ్య జరిగే ఫన్నీ గొడవతో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ మధ్య సాగే సంభాషణలు ప్రేక్షకుల్ని అలరించాయి. టీజర్ ప్రారంభంలో వంట మాస్టర్‌లా కనిపించిన విజయ్ సేతుపతి చివర్లో గన్ పట్టుకొని మాస్ యాక్షన్ లుక్ కనిపించడం చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. టీజర్ విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ పెర్ఫార్మెన్స్ హైలెట్‌గా నిలిచింది. డైరెక్టర్ పాండిరాజ్ ఫ్యామిలీ జానర్ లో ఒక యూనిక్ స్టోరీతో వస్తున్నారని టీజర్ చూస్తే అర్ధమోతోంది. టైటిల్ టీజర్ కి సంతోష్ నారాయణన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సార్ మేడమ్ ఈ నెల 25న థియేటర్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో యోగి బాబు, శిరీ సురేష్, చెంబన్ వినోద్ జోస్, శర్వణన్, దీప ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డిఓపి ఎం సుకుమార్, ఎడిటర్ ప్రదీప్.



## నిర్మాతగా రీఎంట్రీ



ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోగా ఎదిగిన వడ్డే నవీన్ వడ్డే క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థ ప్రారంభించారని తెలుస్తోంది. దీంతో నిర్మాతగా రీఎంట్రీ ఇస్తున్నారని ఆయన ఫ్యాన్స్ భావి స్తున్నారు. నటుడిగా తిరిగి వస్తారంటూ వార్తలు వచ్చినప్పటికీ, వడ్డే నవీన్ నిర్మాతగా ఇప్పుడు పరిచయం కానున్నారు. 1990లలో కోరుకున్న ప్రియుడు సినిమాతో తెలుగు సినిమాలో అడుగు పెట్టిన వడ్డే నవీన్, తర్వాత పెళ్లి చిత్రంతో మంచి పేరు సంపాదించుకున్నారు. ఆ చిత్రం ఆయనకు ఫ్యామిలీ ఆడి యన్స్‌ని దగ్గర చేసింది. వడ్డే నవీన్ దశాబ్దం పాటు అనేక సక్సెస్‌ఫుల్ సినిమాలతో ఫ్యామిలీ హీరోగా తన క్రేజ్‌ను పెంచుకున్నారు. మనసిచ్చి చూడు, చెప్పాలని ఉంది, ప్రేమించే మనసు, స్నేహి తు లు వంటి సినిమాలు మరిం త ఫ్యామిలీ ఆడియన్‌ను ఆక ట్టుకున్నాయి.

## కేంద్రం కోర్టులోకి ఉదయ్ పూర్ ఫైల్స్

మొదటి నుంచి వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఉదయ్ పూర్ ఫైల్స్ సినిమాకు మళ్లీ ఢిల్లీ హైకోర్ట్ బ్రేక్ వేసింది. శుక్రవారం విడుదల కావాల్సిన సినిమా హైకోర్ట్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా ఆగిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ సినిమాను వీక్షించి, ఇది విడుదలకు అర్హమైంది అవునా? కాదా? అనే నిర్ణయం తీసుకోవాలి తెలిపింది. దాంతో ఉదయ్ పూర్ ఫైల్స్ బాల్... కేంద్ర ప్రభుత్వం కోర్టులో పడినట్టు అయ్యింది. టైలర్‌ను ముస్లిం యువకులు హత్య చేయడాన్ని ఖండిస్తూ అప్పట్లో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ కథాంశాన్నే దర్శకుడు భరత్ ఎస్ శ్రీనాథే సినిమాగా తీశాడు. అయితే ఈ సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వడాన్ని తప్పుపట్టడమే కాకుండా పూర్తి దీనిని నిషేధించాలంటూ జమాయత్ ఉలేమా ఇ హింద్ సంస్థ, జర్నలిస్ట్ ప్రశాంత్ టాండన్ కోర్టు కెక్కారు. ఢిల్లీ హైకోర్ట్‌లో దాఖలైన రెండు పిటీషన్లను చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ అనీశ్ దయాల్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేసింది. పిటీషనర్ల తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబాల్ వాదించారు. కేవలం టైలర్ కన్హయా లాల్ హత్య గురించి మాత్రమే కాకుండా ఇతర సున్నితమైన అంశాలను సైతం ఈ చిత్రంలో చర్చించారని, ఈ సినిమా విడుదలైతే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని వాదించారు. అయితే ఒకసారి సెన్సార్ అయిన సినిమాను ఆపడం సమంజసం కాదని మేకర్స్ తరఫున లాయర్ వాదించినా... కోర్టు ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. సి.బి.ఎఫ్.సి. సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత కూడా తమ చిత్రంపై కోర్టుకు వెళ్ళడాన్ని ఆ చిత్ర దర్శకుడు భరత్ ఎస్ శ్రీనాథే తప్పుపట్టాడు. సినిమా విడుదలకు ఒక్కరోజు ముందు ఢిల్లీ హైకోర్టు తలుపుతట్టి తమ చిత్రాన్ని ఆపుతారని ఊహించలేదని అన్నాడు. న్యాయస్థానాలంటే గౌరవం ఉన్న వ్యక్తిగా సుప్రీమ్ కోర్టును తాము ఆశ్రయిస్తామని చెప్పాడు. రిలయన్స్ ఎంటర్ టైన్ మెంట్ ఈ చిత్రాన్ని పంపిణీ చేయడానికి ముందుకొచ్చింది. విజయ్ రాజ్,



## అసభ్యత లేని సెంటిమెంట్‌తో ..

కలర్ ఫొటో ఫేం సుహాస్ ఎంచుకునే పాత్రలు భిన్నంగా ఉంటాయి. మినిమం గ్యారెంటీ అనేలా ఆయన సినిమాలు ఉంటాయి. తాజాగా ఆయన నటించిన చిత్రం ఓ భామ.. అయ్యో రామ మాళవిక మనోజ్ కథానాయిక. రామ్ గోదల దర్శకత్వంలో హర్ష నల్ల నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రామ్ (సుహాస్) చిన్నతనంలోనే తల్లి (అనిత)ను కోల్పోతాడు. తండ్రికి (రవీంద్ర విజయ్) రామ్ అంటే గిట్టదు. అతన్ని దూరం పెడతాడు. తల్లే అతని బాగోగులు చూసుకుంటుంది. అకస్మాత్తుగా తల్లి మరణించడంతో మేనమామ (అలీ) అతని బాధ్యత తీసుకుంటాడు. అక్కడి నుంచి రామ్‌కి ఏ లోటు లేకుండా చూసుకుంటాడు. రామ్ దర్శకుడు కావాలనేది అతని తల్లి కల. కానీ అతను సినిమాలకు దూరంగా ఉంటూ పెద్ద చదువుల కోసం ఫారెన్ వెళ్లానుకుంటాడు. అతని జీవితంలోకి సత్యభామ (మాళవిక మనోజ్) అనే అమ్మాయి రావడంతో తన జీవితం మారిపోతుంది. అమ్మ లేని లోటును సత్యభామ తీరుస్తుంది. ఆమె రాక అతనిలో ఎలాంటి మార్పు తీసుకొచ్చింది. సినిమాలకు దూరంగా ఉండే అతను ఆ దిశగా అడుగులు వేయడానికి కారణమేంటి? సినిమా డైరెక్టర్ కావాలనే తల్లి కోరికకు అతను ఎందుకు దూరంగా ఉన్నాడు? రామ్, సత్యభామల ప్రేమ కథ కంచెకు చేరిందా లేదా? అన్నది కథ. కెరీర్, మదర్ సెంటిమెంట్‌తో కూడిన లవ్‌స్టోరీ ఇది. సింపుల్ కాలేజీ కుర్రాడి కథగా మొదలై ప్రేమ, భావోద్వేగాల వైపు నడుస్తుంది. కథగా చూసినప్పుడు ఫస్టాఫ్‌లో హీరోయిన్ యాక్సిడెంట్, దాని నుంచి కాపాడటం, ఆమె హీరోకి ఫిదా కావడం, అతని వెంట పడటం, అతనికి దగ్గరై సరదాగా బయటకు తిరగడం వంటి సన్నివేశాలు కాస్త విసుగు తెప్పిస్తాయి. అందుకు కారణం అవన్నీ ఎన్నో సినిమాల్లో చూసినవే.

### ఓ భామ.. అయ్యో రామ



హీరోహీరోయిన్, స్నేహితుల మధ్య సాగే ప్రతి సన్నివేశం రొటీన్‌గా సాగుతాయి. ఇంటర్వెల్‌లో ట్విస్ట్ కొంత వరకూ ఫర్వాలేదు. సెకెండాఫ్ నుంచి కథ సీరియస్ ట్రాక్‌లోకి వెళ్తుంది. మేనల్లుడి మీద బాధ్యతగా వ్యవహరించే అలీ పాత్ర ఎమోషన్‌గా సాగుతుంది. హీరో తల్లికి ఎలా దూరమయ్యాడు, తన తండ్రి వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కూడా బావుంది. చివర్లో ట్విస్ట్ సస్పెన్స్‌ని క్రియేట్ చేస్తుంది. క్లైమాక్స్‌లో రూట్ మార్చినట్టి మార్చి అసలు విషయం రివీల్ చేసిన తీరు బాగుంది. ముగింపు రొటీన్‌గా కాకుండా ట్విస్ట్‌తో ముగించారు. అయితే లాజిక్‌లో వెతికే వారికి ఆ సీన్స్ అంతగా ఎక్కవు. యూత్‌ని ఎట్రాక్ట్ చేసే ప్రయత్నం చేశారు. కానీ అది ఇంకాస్త డీప్‌గా చేసుంటే రిజల్ట్ మెరుగుగా ఉండేది. నటీనటుల విషయానికొస్తే.. సుహాస్ ఎంచుకునే పాత్రలన్నీ పక్కింటి కుర్రాడిలాగా ఉంటాయి. ఇందులో రామ్ పాత్రలో ఒదిగిపోయాడు. నటుడిగా ఇప్పటిదాకా అతను ఎక్కడా ఫెయిల్ కాలేదు. ఇందులో కూడా పాత్రకు న్యాయం చేశాడు. ఎమోషన్స్ బాగా క్యారీ చేశాడు. సత్యభామ పాత్రకు మాళవిక మనోజ్ కరెక్ట్‌గా యాప్ట్ అయింది. అందంగా, చక్కని అభినయంతో అలరించింది. నటన పరంగా సుహాస్‌ని డామినేట్ చేసిందని చెప్పొచ్చు. హీరోయిన్ తండ్రి పాత్రలో పృథ్వీ నటన బాగుంది. చాలా కాలం తర్వాత అలీకి నిడివి ఎక్కువున్న పాత్ర దక్కింది. నవ్వులతో పాటు భావోద్వేగాన్ని పంచాడు. సుహాస్ ఫ్రెండ్స్‌గా సాత్విక్ నవ్వించారు.

నయని పావనికి మంచి పాత్రే దక్కింది. అన్నపూర్ణ ఎప్పటిలాగే బాగానే చేశారు. దర్శకుడు హరీష్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరిశారు. మణికందన్ సినిమాటోగ్రఫీ సినిమాకి హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి. బ్రహ్మకడలి ఆర్ట్ వర్క్‌లో తన మార్క్ చూపించాడు. భవిన్ ఎం షా ఎడిటింగ్ కూడా ఒకే. నేపథ్య సంగీతం పరంగా రథన్ మ్యూజిక్ సినిమాకి మరో ప్లస్. పాటలు అంతగా గుర్తు పెట్టుకునేలా లేవు. నిర్మాణ విలువలు బావున్నాయి. ఓవరాల్‌గా చూస్తే కథలో ఉన్న బలానికి తగ్గ ఎమోషన్స్ తెరపై కనిపించలేదు. ముఖ్యంగా చిన్న చిన్న పొరపాట్లను పక్కన పెడితే ఎలాంటి అసభ్యత లేని సెంటిమెంట్ సినిమా ఇది.



## సరదాగా వింటారా

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ నుంచి వచ్చే సినిమాలకు ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంటుంది. ఈ బ్యానర్ నుంచి వచ్చే సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాలను అందుకుంటాయని ప్రేక్షకులు భావిస్తారు. అందుకు తగ్గట్టుగానే ఈ బ్యానర్ వైవిధ్యమైన సినిమాలను అందిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇక తాజాగా ఈ బ్యానర్ ఓ సరికొత్త రొమాంటిక్ చిత్రాన్ని అందించేందుకు సిద్ధమైంది. అశోక్ గల్లా, శ్రీగౌరి ప్రియ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి వింటారా సరదాగా అనే టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను వారు తాజాగా రిలీజ్ చేశారు. రాహుల్ విజయ్, శివాత్మిక ఈ సినిమాలో ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఉద్భవ్ డైరెక్ట్ చేస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను కూడా రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. ఈ చిత్ర టీజర్‌ను జూలై 12న ఉదయం 10.53 గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

12-7pg10.qxd:12-7pg10.qxd 1/1/02 6:23 AM Page 1



# ఫిఫా ర్యాంకింగ్స్‌లో..భారత్ పరిస్థితి దారుణం



## 8 యేళ్లలో అత్యంత చెత్త రికార్డు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో భారత్ ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లలో ఒకటిగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఇదే సమయంలో భారత్ ఫుట్‌బాల్ జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. ఫుట్‌బాల్ ర్యాంకింగ్స్‌లో టీమిండియాకు పెద్ద నష్టం వాటిల్లింది. ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫిఫా) విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత్ 133వ స్థానానికి పడిపోయింది. ఇది భారత ఫుట్‌బాల్ జట్టుకు గత 8 ఏళ్లలో అత్యంత చెత్త ర్యాంకింగ్. అంతకు ముందు భారత జట్టు 2016-2017 సీజన్‌లో 130వ స్థానం కంటే దిగువకు వచ్చింది. ఈ ర్యాంకింగ్స్‌లో నష్టానికి ఒక ప్రధాన కారణం. భారత్ 2025లో ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడకపోవడం. భారత ఫుట్‌బాల్ జట్టు ఇంతకుముందు 127వ స్థానంలో ఉంది. కానీ ఇప్పుడు 2025లో పేలవమైన ప్రదర్శనకు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. టీమిండియా 7 స్థానాలు కిందకు పడిపోయి 133వ స్థానానికి చేరుకుంది. 2025లో భారత్ ఇప్పటివరకు మొత్తం 4 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. వాటిలో మూడు మ్యాచ్‌లలో ఓటమి పాలైంది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది.
దురదృష్టవశాత్తు ఈ నాలుగు మ్యాచ్‌లు కూడా భారత్ కంటే తక్కువ ర్యాంకింగ్‌లో ఉన్న జట్లతోనే ఆడటం గమనార్హం. దీంతో భారత జట్టుపై ఎక్కువగా ప్రశ్నలు తలెత్తాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసినప్పుడు జట్టు ఫామ్‌పై విమర్శలు మొదలయ్యాయి. ఆ మ్యాచ్‌లో భారత్ ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. భారత జట్టు తన అత్యుత్తమ ర్యాంకింగ్‌ను 1996లో సాధించింది. అప్పుడు అది 94వ స్థానానికి చేరుకుంది. మరోపక్క పాకిస్థాన్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత జట్టు 133వ స్థానంలో ఉండగా, పొరుగు దేశమైన పాకిస్థాన్ పరిస్థితి మరింతదిగజారింది. పాకిస్థాన్ టాప్200 ర్యాంకింగ్స్‌లో కూడా లేదు. తాజా ర్యాంకింగ్స్‌లో పాక్ జట్టు మూడు స్థానాలు కిందకు పడిపోయి 201వ స్థానానికి చేరుకుంది. భారత మరో పొరుగు దేశం బంగ్లాదేశ్ ప్రస్తుతం 184వ స్థానంలో ఉంది.

## యూరప్ టూర్‌లో..
## భారత్ హాకీ జట్టు రెండో విజయం
### 6-0 తేడాతో ఐర్లాండ్ ఓటమి



**న్యూఢిల్లీ:** యూరప్ టూర్‌లో భాగంగా జరుగుతున్న రెండో మ్యాచ్‌లో ఇండియా పురుషుల హాకీ జట్టు తన అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించింది. ఐర్లాండ్‌పై 6-0 తేడాతో రెండో ఘన విజయం సాధించింది. ఇండియా తరపున ఉత్తమ్ సింగ్ మరోసారి గోల్స్ నమోదు చేయగా, కెప్టెన్ సంజయ్ ఆ తర్వాత వరుస గోల్స్ చేశాడు. మిడ్‌ఫీల్డర్ మహ్మద్ రహీల్ మోసేన్ వరుసగా అద్భుతమైన గోల్స్ సాధించగా, అమన్‌దీప్ లక్రా, వరుణ్ కుమార్ ఒక్కొక్క గోల్ చేయడంతో ఇండియా తన రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. హాకీ క్లబ్ ఆరంజేరూడ్‌లో ఐర్లాండ్‌పై 6-1 తేడాతో ఆధిపత్య విజయంతో భారత్ తమ యూరప్ పర్యటనను ప్రారంభించింది. ఉత్తమ్ సింగ్ పురుషుల కోసం గోల్ చేయడం ప్రారంభించాడు. తరువాత అమన్‌దీప్ లక్రా తమ ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. దీని తర్వాత ఆదిత్య లాలేజ్ వరుసగా గోల్స్ చేయడంతో అద్భుతమైన బ్రేస్ సాధించాడు. ఫార్వర్డ్ ఆటగాళ్లు సెల్వం కార్తీ మరియు బాబీ సింగ్ ధామి కూడా ఒక్కొక్క గోల్ చేసి స్కోరు షీట్‌లో చోటు సంపాదించారు. భారత్ తమ డిఫెండింగ్‌లో పటిష్టంగా ఉండటంతో ఐర్లాండ్ ఒక ఓదార్పు గోల్ మాత్రమే చేయగలిగింది. భారత్ తదుపరి రెండు వారాల పాటు ఫ్రాన్స్, ఇంగ్లాండ్, బెల్జియం మరియు ఆతిథ్య నెదర్లాండ్స్‌తో ఆడుతుంది.

## ఆర్చరీ ప్రపంచ కప్..
## భారత్ రికర్వ్ జట్ల నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్- 2025 టోర్నమెంట్‌లో భారత రికర్వ్ జట్లు ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిపోయాయి. మాడ్రిడ్‌లో జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ 4వ దశలో భారత జట్టు ప్రచారం నిరాశాజ నకంగా ప్రారంభమైంది, పురుషుల మరియు మహిళల రికర్వ్ జట్లురెండూ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో నిష్క్రమించాయి. కొత్త కోచ్ రాహుల్ బెనర్జీ మార్గదర్శకత్వంలో దీపికాకుమారి, అంకితా భకత్ మరియు 15 ఏళ్ల అరంగేట్రం గాథా ఖడకేలతో కూడిన మహిళల రికర్వ్ జట్టు ఫ్రాన్స్‌పై తొలి విజయం సాధించింది. ఘనమైన అర్హత స్కోర్ల తర్వాత నాల్గవ సీడ్ అయిన ఈ త్రయం మొదటి సెట్‌ను 58-54తో కైవసం చేసుకుంది. తదుపరి రెండవ సెట్‌ను టైగా ముగించిన తర్వాత 3-1 ఆధిక్యాన్ని సాధించింది. అయితే, ఎనిమిది పాయింట్ల తప్పుడు దాడితో భారత్ మూడో సెట్‌ను 54-56తో కోల్పోవడంతో ఆట వేగం మారిపోయింది. మ్యాచ్ స్థాయి 3-3తో ఉండటం, ఒత్తిడి పెరగడంతో, భారత మహిళలు కోలుకోలేకపోయారు. చివరి సెట్‌లో ఖరీదైన ఆరు పాయింట్ల స్కోరుతో వారి మొత్తం స్కోరు 53కి చేరుకుంది, దీనితో ఫ్రాన్స్ సెట్‌ను 54-53తో అధిగమించి అద్భుతమైన విజయాన్ని సాధించింది. కాగా బ్రెజిల్ చేతిలో ఓడిపోయిన పురుషుల జట్టు పురుషుల రికర్వ్ జట్టు ధీరజ్ బొమ్మదేవర, రాహుల్ సింగ్, నీరజ్ చౌహాన్ తమ రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో బ్రెజిల్‌ను ఓడించలేకపోయారు. తొమ్మిదో సీడ్ అయినప్పటికీ, భారతదేశం ప్రారంభంలోనే వెనుకబడి, మొదటి రెండు సెట్‌లను 55-56 మరియు 54-57 తేడాతో కోల్పోయింది.
మూడవ సెట్‌లో 57-56 తేడాతో గెలిచిన కొద్దిపాటి పునరుజ్జీవనం సరిపోలేదు. నాల్గవ మరియు చివరి సెట్‌లో బ్రెజిల్ స్థిరంగాఉండి, 56-54, 6-2 తేడాతో విజయం సాధించి, భారత్‌ను పోటీనుండి తప్పించింది. అంతకు ముందు క్వాలిఫికేషన్ రౌండ్లలో పేలవమైన ప్రదర్శన కారణంగా ఈ తొలినిష్క్రమణలు జరిగాయి. పురుషులలో, ధీరజ్ బొమ్మదేవర భారతదేశం తరపున 13వ స్థానంలో అత్యధికంగా ర్యాంక్ సాధించగా, అరంగేట్రం చేసిన రాహుల్ సింగ్ మరియు చౌహాన్ 34వ మరియు 35వ స్థానాల్లో నిలిచారు, దీనితో భారతదేశానికి తొమ్మిదో సీడ్ జట్టు ర్యాంకింగ్ లభించింది. మహిళలవిభాగంలో, అంకితా భకత్, దీపికా కుమారి మరియు గతా ఖడకే వరుసగా 15, 18 మరియు 25వ స్థానాల్లో నిలిచారు.



## ఆస్ట్రేలియా మల్టీ ఫార్మాట్ టూర్
## టీమిండియా కెప్టెన్‌గా రాధ

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో తలపడే భారత్ క్రికెట్ ఎ జట్టు కెప్టెన్‌గా రాధా యాదవ్ నియమితులైంది. ఆగస్టు 7 నుండి 24 వరకు జరగనున్న ఆస్ట్రేలియాలో జరగనున్న బహుళ ఫార్మాట్ పర్యటన కోసం భారత ఎ మహిళా జట్టుకు స్పిన్నర్ రాధా యాదవ్ నాయకత్వం వహిస్తారు. భారత మహిళలు మూడు టి20లు మరియు 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడనున్నారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా-ఎ తో 4 రోజుల మ్యాచ్ ఆడనున్నారు. ఈ పర్యటన ఆగస్టు 7 నుండి మూడు టి 20 మాకేలో ప్రారంభమవుతుంది. తదుపరి మూడు 50 ఓవర్ల మ్యాచ్‌ల కోసం బ్రిస్బేన్‌లోని నార్త్స్‌కు టీమిండియా వెళుతుంది, భారత మహిళల సీనియర్ జట్టు తరపున ఏడు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడిన మిన్ను మణి ఈ పర్యటనకు డిప్యూటీ కెప్టెన్‌గా ఎంపికయింది. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో టి20 జట్టులోకి తిరిగి వచ్చిన ఓపెనర్ షఫాలి వర్మ అన్ని ఫార్మాట్ స్క్వాడ్‌లలో చోటు దక్కించుకుంది. అలాగే సజన సజీవన్, ఉమా చెత్రీ, టైటాస్ సాధు, షబ్నమ్ షకీల్ టి20 జట్టులో స్థానం లభించగా, శ్రేయాంక పాటిల్ అతి తక్కువ ఫార్మాట్ మ్యాచ్‌లలో పాల్గొనుంది. ప్రియా మిశ్రా ఫిట్‌నెస్‌కు లోబడి వన్డే, మల్టీడే మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటుంది.
టి20 జట్టు: రాధా యాదవ్ (సి), మిన్ను మణి (విసి), షఫాలి వర్మ, డి. వృందా, సజన సజీవన్, ఉమా చెత్రీ (డబ్ల్యుకె), రాఘవి బిస్త్, శ్రేయాంక పాటిల్, ప్రేమ రావత్, నందిని కశ్యప్ (డబ్ల్యుకె), తనూజా కన్వెర్, జోషిత విజె, సహూామ షకీల్, షబ్నా విజె ఉండగా, వన్డే మరియు బహుళ ఫార్మాట్ జట్టులో రాధా యాదవ్ (సి), మిన్ను మణి (విసి), షఫాలీ వర్మ, తేజల్ హసబ్నిస్, రఘ్వీ బిస్త్, తనుశ్రీ సర్కార్, ఉమా చెత్రీ (జూరీ), ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, నందిని కశ్యప్ (డబ్ల్యూకె, షబ్, షబ్‌గుజ్‌కే, సాబ్ గుజ్జార్ ఠాకోర్, టిటాస్ సాధు).

## మహిళల ప్రపంచ కప్ మూడవ రౌండ్‌కు
## దివ్య, హంపి, హారిక, వైశాలి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ చెస్ కప్-2025 టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన నలుగురు క్రీడాకారిణిలు మూడవ రౌండ్‌కు చేరుకున్నారు. అగ్రస్థానంలో ఉన్న గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి తమ మినీ మ్యాచ్‌లోని రెండవ గేమ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అఫ్రుజా ఖమ్‌డమోవాతో డ్రా చేసుకుని 1.5-0.5 తేడాతో విజయం సాధించింది. తెల్ల పావులతో ఆడుతున్న హంపి నియంత్రణలో ప్రత్యర్థల వ్యూహాలను చిత్తు చేసి టైబ్రేక్ అవసరం లేకుండానే దూసుకెళ్లింది.
ఈ ఈవెంట్‌లో రెండుసార్లు కాంస్య పతక విజేత అయిన ద్రోణవల్లి హారిక, తన స్వదేశీయురాలు పివి నందిదాను ఓడించి చివరి 32లోకి ప్రవేశించింది. రెండవ గేమ్‌లో హారిక ఎలాంటి దాడి అవకాశాలను తటస్థీకరించి 2-0 తేడాతో విజయం సాధించింది. ఇతర మ్యాచ్‌లలో, ఆర్ వైశాలి కెనడాకు చెందిన మైలీజాడే ఔలెట్‌ను ఓడించగా, దివ్య దేశ్‌ముఖ్ జార్జియాకు చెందిన కేసరియా మ్గెలాడ్జేను ఓడించి, ఇద్దరూ తమ తమ మినీమ్యాచ్‌లను వరుస గేమ్‌లలో గెలిచారు.
తొలి రౌండ్‌లో నిరాశపరిచిన కె. ప్రియాంక, పోలాండ్‌కు చెందిన క్లాడియా కులోన్‌తో జరిగిన రెండు గేమ్‌లను డ్రా చేసుకుని టైబ్రేక్‌ను సాధించింది. మొదటి గేమ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ అన్నా ఉషెనినాపై అద్భుతమైన విజయం సాధించిన తర్వాత, వంటికా అగర్వాల్ రెండవ గేమ్‌లో ఓడిపోయింది. అలాగూ పద్మిని రౌట్ అలెగ్జాండ్రా కోస్టెనిక్‌ను 1-1తో డ్రాగా ముగించడంతో మ్యాచ్ కూడా టైబ్రేకర్‌కు దారితీసింది.

# ఎన్ఆర్ఐ బిలియనీర్లలో 'జెడ్ స్కేలర్' టాప్

**వాషింగ్టన్, జులై 11:** విదేశాల్లో పుట్టి అమెరికాలో పర కుబేరులుగా ఎదిగిన వాళ్లలో భారతీయులే అగ్రస్థానంలో ఉన్నారు. ఫోర్బ్స్ 2025 ర్యాంకింగ్స్ లో 12మంది భారత సంతతి బిలియనీర్లు చోటు దక్కించుకోవడంతో అత్యధిక మంది విదేశీ అమెరికన్ కుబేరులకు జన్మస్థానంగా భారత్ నిలిచింది. 2022లో కేవలం ఏడుగురు భారత సంతతి బిలియనీర్లు ఉండగా ఇప్పుడు గణనీయంగా పెరిగారు. అమెరికాలో విదేశీ సంతతి సంపన్నుల తాజా జాబితాలో భారత్ ఇజ్రాయెల్, తైవాన్‌లను అధిగమించింది. ఈ రెండు దేశాలకు చెందినవారు చెరో 11 మంది ఈ జాబితాలో ఉన్నారు. స్వయం కృషితో ఎదిగిన ఈ భారత సంతతి కుబేరులు, విదేశాలలో జన్మించిన యుఎస్ బిలియనీర్ల మొత్తం 1.3 లక్షల కోట్ల డాలర్ల సంపదలో గణనీయ వాటాను అందిస్తున్నారు. ఆల్ఫాబెట్ అధినేత సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల వంటి కొత్తవారు ఇటీవల ఈ జాబితాలో చేరినప్పటికీ అంతగా గుర్తింపులేని దిగ్గజాలతో పోలిస్తే వారు ఆశ్చర్యకరంగా తక్కువ ర్యాంకులో ఉన్నారు. సైబర్ సెక్యూరిటీ దిగ్గజం జెడ్ స్కేలర్ వ్యవస్థాపకుడు జె చౌదరి 17.9 బిలియన్ డాలర్ల సంపదతో భారత సంతతి అమెరికన్ బిలియనీర్లలో అగ్రస్థానంలో ఉన్నారు. విద్యుత్తు, నీరు లేని మారుమూల హిమాలయ గ్రామం పనోహ్‌లో జన్మించిన చౌదరి గ్రాడ్యుయేట్ చదువుల కోసం 1980లో తొలిసారి అమెరికా వెళ్లారు.



**భారత సంతతి అపర కుబేరులు వీళ్లే..**

జె చౌదరి 17.9 బిలియన్ డాలర్లు- సైబర్ సెక్యూరిటీ (జెడ్ స్కేలర్), వినోద్ ఖోస్లా 9.2 బిలియన్ డాలర్లు- సన్ మైక్రో సిస్టమ్స్, వెంచర్ కేపిటల్, రాకేష్ గంగ్వాల్ 6.6 బిలియన్ డాలర్లు -ఎయిర్‌లైన్స్ (ఇండిగో సహ వ్యవస్థాపకుడు), రోమేష్ టి.వాధ్వానీ 5.0బిలియన్ డాలర్లు- సాఫ్ట్‌వేర్- సింఫనీ టెక్నాలజీ గ్రూప్, రాజీవ్ జైన్ 4.8 బిలియన్ డాలర్లు -ఫైనాన్స్ (జీక్యూజీ పార్టనర్స్ చైర్మన్), కవితార్క్ రామ్ శ్రీరామ్ 3.0 బిలియన్ డాలర్లు-గూగుల్, వెంచర్ కేపిటల్, రాజ్ సర్దానా 2.0 బిలియన్ డాలర్లు- టెక్నాలజీ సేవలు (ఐటి సంస్థ టిసిజిఐ), డేవిడ్ పాల్ 1.5 బిలియన్ డాలర్లు - వైద్య పరికరాలు, నికేష్ అరోరా 1.4బిలియన్ డాలర్లు- సైబర్ సెక్యూరిటీ (పాలో ఆల్టో నెట్‌వర్క్స్ సిఇఒ).

## టాప్ 10లోకి రాని 'ఇంటెల్': సిఇఒ లిప్-బు టాన్

**వాషింగ్టన్, జులై 11:** టెక్‌దిగ్గజం ఇంటెల్ కృత్రిమ మేధ రేసులో చాలా వెనుకబడిందని ఆ సంస్థ కొత్త సిఇఒ లిప్-బు టాన్ అంగీకరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగులు విడియోలైవ్ టెలికాస్ట్‌లో ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు. ఈ పరిస్థితి నుంచి పుంజుకోవడానికి తీవ్రంగా కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఆయన గత సిఇఒ పాట్ గెల్సింగర్ నుంచి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉద్యోగులతో మాట్లాడారు. '30యేళ్ల క్రితం మనమే నిజమైన లీడర్లం. కానీ ఇప్పుడు ప్రపంచం మొత్తం మారిపోయింది. సెమీ కండక్టర్ కంపెనీల్లో మనం కనీసం టాప్-10లో కూడా లేం' అని స్పష్టం చేశారు. సంప్రదాయ మార్కెట్ నుంచి కీలకమైన కృత్రిమ మేధ రంగంలోకి మళ్లేందుకు కంపెనీ అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని అభిప్రాయపడ్డారు. ఈ రంగంలోని ఎన్విడియా ఎఐ చిప్ డెవలప్‌మెంట్‌లో చాలా బలంగా ఉందని, దానిని నేరుగా సవాలు చేసే స్థితిలో ఇంటెల్ పరిస్థితి లేదన్నారు. ఇక ఇంటెల్ త్వరలో విడుదల చేయనున్న 18ఎ మోడల్ తమ అంతర్గత వినియోగదారుల అవసరాలను బలంగా తీరుస్తుందన్నారు. సంస్థలో సమూల మార్పు తీసుకురావడం ఓ మారథాన్ అని పేర్కొన్నారు. కంపెనీ ఎఎండి, ఎన్విడియాలా మరింత దూకుడుగా ఉండాలని చెప్పారు. కష్టమర్లతో ఉద్యోగులు వినయంగా ఉండి, వారి అవసరాలకు తగినట్లు స్పందించాలన్నారు. వాస్తవానికి ఇంటెల్ ఆర్థికంగా కూడా ఇబ్బందుల్లో ఉంది. సంస్థ ఒరెగాన్ క్యాంపస్ నుంచే 529 మంది ఉద్యోగులను తొలగించింది. ప్రపంచవ్యాప్తంగా మరిన్ని కోతలు ఉంటాయని సంకేతాలు ఇచ్చింది. మార్కెట్ విలువ కూడా బాగా తగ్గి 100 బిలియన్ డాలర్లకు చేరింది. దాదాపు 18 నెలల క్రితం ఇది రెట్టింపుగా ఉంది. మరోవైపు ఎన్విడియా మార్కెట్ విలువ ఇప్పుడు నాలుగు లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ప్రపంచంలో ఈమార్క్‌కు చేరిన తొలి కంపెనీలుగా నిలిచింది. ఇక తాము టాప్-10లో కూడా లేమని ఇంటెల్‌సిఇఒ లిప్-బు టాన్ చేసిన కామెంట్‌పై కంపెనీ ప్రతినిధి వివరణ ఇచ్చారు. అది కేవలం మార్కెట్ విలువలో మాత్రమే అని, టెక్నాలజీ సామర్థ్యాల్లో కాదని స్పష్టం చేశారు.



## యుపిఐ చెల్లింపుల్లో మనమే ఫాస్ట్

**న్యూఢిల్లీ, జులై 11:** యుపిఐ దన్నుతో, మిగతా ప్రపంచ దేశాలన్నింటిలోకెల్లా భారత్ చెల్లింపుల విధానం అత్యంత వేగవంతంగా ఉంటోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) తెలిపింది. 2016లో ప్రవేశపెట్టిన యుపిఐ విధానం చాలా వేగంగా వినియోగంలోకి వచ్చిందని పేర్కొంది. అదే సమయంలో నగదుకు ప్రత్యామ్నాయాలైన డెబిట్, క్రెడిట్ కార్డుల్లాంటి ఇతరత్రా సాధనాల వినియోగం గణనీయంగా తగ్గిందని వివరించింది. ప్రస్తుతం యుపిఐ ప్రతి నెలా 1,800 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ చేస్తోందని ఐఎంఎఫ్ పేర్కొంది. వివిధ పేమెంట్ ప్రొవైడర్స్ సేవలు ఉపయోగించుకునే యూజర్ల మధ్య నిరాటంకంగా చెల్లింపు లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు క్లోజ్డ్ లూప్ సిస్టమ్‌లతో పోలిస్తే యుపిఐ లాంటి ఇంటర్ ఆపరబుల్ పేమెంట్ సిస్టమ్‌లు సమర్థవంతంగా ఉంటాయని తెలిపింది. అయితే ఇది మరింత వినియోగంలోకి వచ్చే కొద్దీ ప్రైవేట్ రంగ సంస్థల గుత్తాధిపత్యానికి కూడా దారి తీయొచ్చని, అలాంటిది జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.



# ఐటి షేర్ల ఒత్తిడితోనే సెన్సెక్స్ డౌన్

## వాణిజ్యం

**ముంబై, జులై 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. ఓ వైపు టారిఫ్‌ల విషయంలో నెలకొన్న అనిశ్చితి, మరోవైపు ఐటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీంతో పాటు టిసిఎస్ ఫలితాలు కూడా ఇన్వెస్టర్లను మెప్పించకపోవడంతో ఐటి షేర్లు డీలాపడ్డాయి. ఆటోమొబైల్ షేర్లూ సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700 పాయింట్లు మేర నష్టపోగా, నిఫ్టీ 25,200 దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 689.81 పాయింట్లు నష్టపోయి 82,500.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 205.40 పాయింట్లు క్షీణించి 25,149.85 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.80గా ఉంది. టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, టైటాన్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంకు, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, ఎటర్నల్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధర 68.78 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,3522.10 డాలర్ల వద్ద నిలిచింది. త్రైమాసిక ఫలితాల్లో అంచనాలను అందుకోవడంలో టిసిఎస్ విఫలమైంది. గతేడాదితో పోలిస్తే 6శాతం వృద్ధితో రూ.12,760 కోట్ల లాభాన్ని నమోదు చేసినప్పటికీ, స్థిర కరెన్సీ వద్ద 3శాతం మేర క్షీణత నమోదైంది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో క్లయింట్లు ఐటిపై ఖర్చు తగ్గింస్తుండడంతో బ్రోకరేజీ సంస్థలు కూడా ఈ యేడాదికి ఐటి కంపెనీల ఆదాయ అంచనాలు తగ్గిస్తున్నాయి. దీంతో ప్రధాన ఐటి కంపెనీల షేర్లు 1-3 శాతం మేర క్షీణించగా, నిఫ్టీ ఐటి ఇండెక్స్ దాదాపు 2శాతం మేర నష్టపోయింది.అమెరికా అధ్యక్షుడుట్రంప్ తాజాగా కెనడాపై 35శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానవ్యాపార భాగస్వాములపై 15-20శాతం టారిఫ్ విధిస్తారని సంకేతాలు ఇచ్చారు.



## 'లూజ్ ఫాస్టాగ్'లపై కేంద్రం కఠిన కార్యాచరణ

**న్యూఢిల్లీ, జులై 11:** టోల్‌గేట్ల వద్ద సులభతర ప్రయాణం కోసం కొత్త టోల్‌పాస్ విధానాలను తీసుకొస్తోన్న కేంద్రం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'లూజ్ ఫాస్టాగ్'ల విషయంలో కఠిన చర్యలకు ఉపక్రమించింది. అలాంటి ఫాస్టాగ్ యూజర్లను ఇకపై బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చనుంది. ఈ మేరకు జాతీయ రహదారుల సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్‌లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాలి. అప్పుడు టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే లూజ్ ఫాస్టాగ్‌గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్‌ఎఐ తెలిపింది. అంతేకాకుండా కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది. అందుకే వీటి కట్టడికి చర్యలు చేపట్టినట్లు జాతీయ రహదారుల సంస్థ తెలిపింది. లూజ్ ఫాస్టాగ్‌లను గుర్తించినప్పుడు సంబంధిత టోల్ కలెక్టింగ్ ఏజెన్సీలు వెంటనే దాన్ని రిపోర్ట్ చేయాలని ఎన్‌హెచ్‌ఎఐ ఆదేశించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఇ-మెయిల్-ఐడిని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. ఆ రిపోర్ట్‌లను పరిశీలించిన తర్వాత సదరు ఫాస్టాగ్ యూజర్లను బ్లాక్‌లిస్ట్ జాబితాలో చేరుస్తామని స్పష్టం చేసింది. ఇటీవల జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌లపై వార్షిక ఫాస్టాగ్ టోల్‌పాస్ విధానాన్ని కేంద్రం ప్రకటించిన విషయం విదితమే.




## టెస్లా తొలి షోరూమ్‌కి తేదీ ఖరారు

**వాషింగ్టన్, జులై 11:** చాలా కాలంగా భారతమార్కెట్లో ఎంట్రీకి చూస్తున్న గ్లోబల్ విద్యుత్ వాహనాల దిగ్గజం టెస్లా ఎట్టకేలకు మొదటి షోరూమ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ యేడాది 15వ తేదీన టెస్లా తమ తొలి 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్'ను ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్‌లో ప్రారంభిస్తుందని, ఇది భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు కీలక అడుగు అని పేర్కొంది.
ఈ స్టోర్ కోసం టెస్లా కంపెనీ 4వేల చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకున్న విషయం విదితమే. గత కొన్ని వారాలుగా యూరప్, చైనా మార్కెట్లలో టెస్లా కార్లకు గిరాకీ తగ్గింది. దీన్ని భర్తీ చేసేందుకు గానూ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వాహన మార్కెట్‌గా ఉన్న మన దేశం మార్కెట్లోకి అడుగు పెట్టడం ముఖ్యమని టెస్లా భావించింది. ఈ నేపథ్యంలోనే ఎలాన్ మస్క్ కంపెనీ భారత్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. అందుకనుగుణంగా గడచిన నెలా, రెండు నెలల వ్యవధిలోనే భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించే ప్రక్రియను వేగవంతంచేసింది. ముంబైలో తొలి షోరూమ్ ఏర్పాటు అయ్యాక రోజుల వ్యవధిలోనే దేశరాజధాని ఢిల్లీ లోనూ స్టోర్ ఏర్పాటుకు టెస్లా ప్రయత్నిస్తున్నట్లు బ్లూమ్‌బర్గ్ అభిప్రాయపడింది. ఇప్పటికే టెస్లా కంపెనీ చైనా, అమెరికా, నెదర్లాండ్స్ నుంచి ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కోసం అవసరమైన సూపర్ ఛార్జర్స్ పరికరాలు, కార్ యాక్సెసరీస్, ఇతర విడిభాగాలను దిగుమతి చేసుకున్నట్లు తెలిసింది. ముంబై షోరూమ్‌తో కలుపుకుని టెస్లా మొత్తం నాలుగు చోట్ల కమర్షియల్ స్థలాలను లీజుకు తీసుకుంది. పుణెలో ఇంజినీరింగ్ హబ్‌తో పాటు బెంగళూరులో రిజిస్టర్డ్ ఆఫీస్,ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ సమీపంలో తాత్కాలిక ఆఫీస్ ఉన్నాయి. కంపెనీకిచెందిన మోడల్ వైరేర్ వీల్ డ్రైవ్ ఎస్‌యువి కార్లు ఇప్పటికే భారత్‌కు చేరుకున్నాయని తెలుస్తోంది. మోడల్ వై ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడవుతున్న విద్యుత్ కారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.